


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 137 పేజీలు : 10+4 వెల : 6.50




కేంద్రమంత్రి ఇంటిపై పెట్రోలు బాంబులతో దాడి 5లో

లైంగిక వేధింపుల కేసు: మాజీ డిజిపికి సంకెళ్లు




## 20 నుంచి 25 దాకా అమెరికా, ఈజిప్ట్‌లో ప్రధాని పర్యటన

**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 20 నుంచి 25 వరకు ఆయన అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటించనున్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. జూన్ 21న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలకు ప్రధాని నేతృత్వం వహించనున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యేటా నిర్వహించుకోవాలని 9యేళ్ల క్రితం ఇదే ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమా వేశంలో ప్రధాని మోడీ ≫2



## 140 కి.మీ వేగంతో పెనుగాలులు

### గుజరాత్ తీరందాటి రాజస్థాన్‌లోకి ప్రవేశించిన బిపర్జాయ్ తుఫాన్

### అంధకారంలో వెయ్యి గ్రామాలు

**న్యూఢిల్లీ, జూన్ 16:** గుజరాత్ కోస్తా తీరంలో భీభత్సం సృష్టించిన బిపోర్జాయ్ తుపానులో ఇప్పటివరకూ ఇద్దరు చనిపోగా 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. గుజరాత్‌తీరాన్ని దాటుతున్న సమయంలోనే ఈ పెనుతుపాను కల్లోలం సృష్టించింది. అనేక మహావృక్షాలు నేల కొరిగాయి. అనేకవాహనాలు, ఇళ్లనుసైతం ధ్వంసంచేసింది. రాజస్థాన్ సరిహద్దుల్లో అల్పపీడనంగా మారి ప్రమాద తీవ్రత తగ్గుతుందని చెపుతున్నారు. కాగా ఈ తుపాను కారణంగా మొత్తం 1000 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పశువులకాపరి ఆతని కుమారుడు ఈ ప్రమాదంలోచనిపోయారు. భావ్ నగర్‌జిల్లాలో తమ మేకలు చిక్కుకుపోయి ఉండటంతో వాటిని రక్షించడానికని వెళ్లి ఇద్దరూ చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. పదిరోజులపాటు అరేబియా సముద్రంలో చుట్టుముట్టిన తుపాను గుజరాత్‌లోని జఖా ఓడరేవు సమీ ≫2



శుక్రవారం బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్ తదితరులు

# హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ముర్ము

### ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్16:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రానికి చేరుకున్నారు. ఢిల్లీ నుంచి ఎయిర్‌ఫోర్స్ విమానంలో శుక్రవారం సాయంత్రం బేగంపేట ఎయిర్‌పోర్టుకు ఆమె చేరుకు న్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖరరావు ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి శాలువా కప్పి పూల బోకే అందించి స్వాగతం పలికారు. ఆయనతో పాటు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సిహెచ్ మల్లారెడ్డి, ఎంపీలు జోగినపల్లి సంతోష్‌కుమార్, వెంకటేష్ నేత, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి,నవీన్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి అంజనీకుమార్, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు కూడా రాష్ట్రపతికి పలికారు. సిఎం కెసిఆర్ రాష్ట్రపతికి మంత్రులు,ప్రజాప్రతినిధులను,అధికారులను పరిచయం చేశారు. బేగంపేట్ నుంచి రాష్ట్రపతి రోడ్డు మార్గం ద్వారా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేయనున్నారు. శనివారం ఉదయం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించే కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రీవ్యూయింగ్ ఆఫీసర్‌గా రాష్ట్రపతి ముర్ము హాజరవుతారు.

## 48 గంటల్లో నివేదిక ఇవ్వండి

### ఐఐటి విద్యార్థుల మరణాలపై బాసర ట్రిపుల్ ఐటి విసికి గవర్నర్ తమిళిసై ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్16:** బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల వరుస ఆత్మహత్య ఘటనలపై గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తీవ్ర చర్యలకు దారితీసిన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు తక్షణమే జోక్యం చేసుకో వాలని విసిని ఆదేశించారు. ఈ విషయంపై 48 గంటల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి దురదృష్టకర ఘటనలు జరగకుండా యూనివ ర్సిటీ అడ్మినిస్ట్రేషన్ తీసుకుంటున్న చర్యలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులు తీవ్ర చర్యలకు పాల్పడవద్దని, ఉన్నత విద్య అభ్య సించి సవాళ్లను ఎదుర్కొనేం దుకు సిద్ధం కావాలని గవర్నర్ తమిళిసై సౌందర ≫2

# వార్డు కార్యాలయాలు మెరుగైన సేవలకే



వార్డు కార్యాలయం ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### జిహెచ్ఎంసిలోని అన్ని వార్డుల్లో కార్యాలయాలు

### అందుబాటులో 1500 మంది అధికారులు..

### అన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** పరిపాలన వికేంద్రీకరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా వార్డు కార్యాలయాలు పనిచేస్తాయని మంత్రి కెటిఆర్ అన్నారు. అందులో భాగంగా జిహెచ్ఎంసిలోని అన్ని వార్డుల్లో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిన్న మున్సిపాలిటీల్లో కూడా వార్డుకొక అధికారి అందుబాటులో ఉంటారన్నారు. శుక్రవారం కాచిగూడలతో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి కెటిఆర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ వార్డు పాలన ద్వారా జరిగే అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కారించాలని అధికారులకు సూచించారు. ఇక్కడ రోడ్లు, డ్రైనేజీల వంటి వాటి నిర్వహణకు ఇంజినీరింగ్ సిబ్బంది, భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై టౌన్ ప్లానింగ్ సిబ్బంది, దోమల సమస్యకు ఎంటమాలజీ విభాగం అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ≫2

# అరాచక పాలన ఇక సాగనివ్వం

### కెసిఆర్ దోపిడికి బలవుతున్న నాలుగుకోట్ల ప్రజలు

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం: రేవంత్

**హైదరాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ కెసిఆర్‌కు నూకలు చెల్లాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కెసిఆర్ దోపిడికి నాలుగుకోట్ల రాష్ట్ర ప్రజలకు బలయ్యారన్నారు. కెసిఆర్ అరాచక పాలను ఇక భరించే ఓపిక ప్రజలకు లేదన్నారు. శుక్రవారం గాంధీభవన్ అచ్చంపేట నియోకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది గంగాపురం రాజేందర్, మాజీ జెడ్‌పిటిసి భీముడు నాయక్, అచ్చంపేట, చారగొండ మండలాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఆహ్వానించి వారిని ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ చేరికలు గాలివాటంతో కూడినవి కావన్నారు. ఈ చేరికలు తెలంగాణలో కెసిఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ కోసమే అన్నారు. ఈ చేరికలు తెలంగాణ ప్రజల చైతన్యానికి ప్రతీకగా అభివర్ణించారు. రాష్ట్రాన్ని కెసిఆర్ నుంచి విముక్తి కలిగిచేందుకు ఈచేరికలు అని చెప్పారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ పదేళ్ల పాలనలో నాశనం చేశారని విమర్శించారు.

కెసిఆర్ పుట్టకపోయుంటే తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కెటిఆర్ విమర్శించారు. పాలమూరుబిడ్డ చిన్నారెడ్డి ఆనాడు ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు. ఎలక్షన్‌లు, కలెక్షన్‌ల కోసమే 2001లో కెసిఆర్ పార్టీ పెట్టారని ఆరోపించారు. 22 సంవత్సరాల జెండా మోసిన గంగాపురం రాజేందర్‌కు న్యాయంజరిగిందా అన్నారు దోపిడి ≫2



## రుతుపవనాలు ఇంకా ఆలస్యం!

### 16 జిల్లాల్లో తీవ్ర వడగాడ్పులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** తెలంగాణకు నైరుతి రుతుపవనాల రాక మరింత జాప్యం కానుంది. మరో వారం రోజులు పట్టే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీంతో తొలకరి కూడా ఆలస్యంగా ప్రారంభమయ్యే వీలుందని వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లో ముందుకు సాగకుండా నిలిచిపోవడంతో ఈ పరిస్థితి నెలకొననుందని వాతావరణ శాఖ పేర్కొంటోంది. ఈ నెల 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దును తాకిన రుతుపవనాలు మందగమనంలోఉండిపోయాయి. ఆరాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా రుతుపవనాలు స్థంభించి ముందుకు కదలడం లేదని తెలిపింది. ఈ క్రమంలో ఈ నెల ≫2

# ఆగని ఐటి సోదాలు


### ఎమ్మెల్యేలతోపాటు లైఫ్‌స్టైల్ మధుసూదన్‌రెడ్డి ఇంట్లోనూ తనిఖీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్16:** తెలంగాణలో ఐటీ సోదాలు మూడో రోజు శుక్రవారం కూడా కొనసాగాయి. తాజాగా లైఫ్ స్టైల్ నిర్మాణ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి ఆస్తులపై కూడా ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఆయన కార్యాలయాలు,నివాసంలో కూడా ఐటీ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. కంప్యూటర్, వ్యక్తిగత ట్యాప్‌ట్యాప్, మొబైల్స్ స్వాధీనం చేసుకుని విచారించారు. మధుసూదన్‌రెడ్డితో పాటు భార్య, కుమారుడిని అధికారులు ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డితో సహా మధుసూదన్ రెడ్డి నివాసాలపై రోజంతా ఐటీ సోదాలు కొనసాగాయి. రియల్ ఎస్టేట్ భాగస్వామ్య వ్యాపార లావాదేవీలపై అధికారులు ఆరా తీశారు. ఈ మధ్య కాలంలో బిఆర్ఎస్ నేతలతో మధుసూదన్‌రెడ్డి జరిపిన ఆర్థిక లావాదేవీలపై, తదనంతర లింకులపై ప్రశ్నల వర్షం కురిపించి వివరాలు రాబట్టారు. హైదరాబాద్ మహానగరం చుట్టూ భారీ నిర్మాణ రంగ ప్రాజెక్టులు చేపట్టిన సంస్థతో జరిగిన ఒప్పందాలపై కూడా దర్యాప్తు చేశారు. బిఆర్ఎస్ నేతల రియల్ ఎస్టేట్ సిండికేట్‌పై ఐటీ శాఖ అధికారుల బృందాలు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నాయి. మూడు రోజులుగా జరుగుతున్న ఐటీ దాడుల్లో ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా 78 బృందాలు నిరంతర విధుల్లో నిమగ్నమయ్యాయి. ఆరు రాష్ట్రాల నుంచి 440మంది ఐటీ అధికారులను నియమించగా వారంతా హైదరాబాద్ లోనే తిష్ట వేశారు.

**ఉదయం 6 గంటల నుంచే దాడులు ప్రారంభం..**

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డితో ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ అధికారుల సోదాలు మూడో రోజూ శుక్రవారం (జూన్ 16న) ఉదయం 6 గంటల నుంచే మొదలయ్యాయి. వారి బంధువులు, కార్యాలయాల్లో మూడో రోజు పొద్దుపోయేంత వరకు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాలు, ఇళ్లపై ఈ ఐటీ రైడ్స్ జరిగాయి. ఇప్పటికే పలు కీలక పత్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, బ్యాంక్ లాకర్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 14న ప్రారంభమైన ఈ సోదాలు నిరాటకంగా, నిర్విరామంగా కొనసాగుతుండటం... ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను కలిసిన జింబాబ్వే, గాంబియా, కాంగో నేతలు

# దక్షిణకొరియా వద్ద కిమ్ రాకెట్ శకలాలు

**ప్యాంగ్యాంగ్, జూన్ 16:** ఉత్తర కొరియా ప్రయోగించిన రాకెట్ శకలాలు దక్షిణ కొరియాకు దొరికాయి. గత నెల ఉత్తరకొరియా ఓ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపేందుకు ప్రయత్నించగా, అది విఫలమైంది. అప్పట్లో ఆ రాకెట్, ఉపగ్రహ శకలాలు దక్షిణ కొరియా వద్ద సముద్రంలో కూలిపోయాయి. వీటిని గురువారం సాయంత్రం వేళ దక్షిణ కొరియా సైన్యం సముద్రం నుంచి వెలికి తీసింది. ఈ విషయాన్ని ఆ దేశ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ శుక్రవారం వెల్లడించారు. కీలకమైన ఉపగ్రహ శకలాల కోసం గాలింపు చేపట్టామని వెల్లడించారు. ఉత్తరకొరియా ప్రయోగం మధ్యలోనే విఫలమై, శకలాలు దక్షిణ కొరియా పశ్చిమ తీరంలో కూలిపోయాయి. దీంతో వెంటనే సియోల్ బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ శకలాలను సేకరించి ఉత్తరకొరియా వాడుతున్న టెక్నాలజీని దక్షిణ కొరియా అంచనా వేయనుంది. ఇప్పటి వరకు చోన్మా (రెక్కల గుర్రం) అని రాసి ఉన్న ఈ భారీ సిలిండర్ వంటి వస్తువును స్వాధీనం చేసుకొన్నారు. ఈ ప్రయోగానికి ఉపయోగించిన రాకెట్ పేరు చొల్లిమా-1గా గుర్తించారు. ఈ విషయాన్ని దక్షిణ కొరియా ఏజెన్సీ ఫర్ డిఫెన్స్ డెవలప్‌మెంట్ పేర్కొంది. ఈ పరికరాలు రాకెట్ రెండో దశకు చెందినవిగా భావిస్తున్నామని ఆ దేశ రక్షణ మంత్రి లీ జోంగ్ సుప్ పేర్కొన్నారు. ఉత్తరకొరియా పెంపొందించుకుంటున్న సాంకేతికతపై గతంలోనే సరిహద్దు దేశాలు దక్షిణ కొరియా, జపాన్ ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రయోగ సమయంలో దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో గందరగోళం ఏర్పడింది. ప్రజలకు అత్యవసర సందేశాలు పంపించారు. మరోవైపు చైనా యుద్ధ నౌక కూడా రాకెట్ కూలిన ప్రదేశానికి సమీపంలో శకలాల కోసం గాలింపు చేపట్టడం విశేషం. చైనా ఇలా పరాయి దేశాల సాంకేతికతను సంపాదించడం కోసం గాలింపులు చేపట్టడం కొత్తకాదు. ఎఫ్-117 అనే అత్యాధునికి అమెరికా స్టెల్త్ విమానం 1999లో సెర్బియాలో కూలిపోయింది. ఆ విమాన శకలాలను చైనా సంపాదించి, తాజాగా జే-20 స్టెల్త్ జెట్‌ను తయారుచేసింది. తాజాగా ఉత్తరకొరియా రాకెట్ శకలాలను విశ్లేషించి దాని సాంకేతికతలను తెలుసుకునే పనిలో దక్షిణ కొరియా ఉంది.

# వీలైనన్ని ఎక్కువ వీసాలిచ్చేందుకే కృషి!

**న్యూఢిల్లీ, జూన్ 16:** అమెరికాలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటన సందర్భంగా అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ కీలక ప్రకటన చేసింది. భారత్‌లో వీలైనన్ని వీసా దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించింది. ఈ మేరకు అమెరికా దౌత్య వర్గాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ ప్రకటించారు. ప్రధాని అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ రాబోయే పర్యటనలో దౌత్యం, ఇమ్మిగ్రేషన్ వీసా సమస్యలను సంబంధించి అమెరికా నుంచి ఇండియా ఏమి ఆశించవచ్చన్న ప్రశ్నకు సమాధానమిచ్చిన మాథ్యూ మిల్లర్ వీసా సమస్యల పరిష్కారానికే తమ తొలి ప్రాధాన్యత అని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని కూడా వ్యాఖ్యానించారు.

# మెరుగైన సేవలకే

≫ అలాగే మహిళా సంఘాలకు ఉపయుక్తంగా ఉండేలా వార్డు కమ్యూనిటీ ఆఫీసర్, పారిశుధ్య సిబ్బంది సమన్వయానికి వార్డు శానిటరీ జవాన్,అర్బన్ బయోడైవర్సిటీ సూపర్‌వైజర్, తాగునీటి సరఫరా మురుగునీటి నిర్వహణకు జలమండలి నుంచి వార్డు అసిస్టెంట్, విద్యుత్ శాఖ తరపున వార్డు లైన్‌మెన్, ఓ కంప్యూటర్ ఆపరేటర్..ఇలా వార్డు అధికారితో పాటు ఒక్కో వార్డులో 10 మంది చొప్పున జిహెచ్‌ఎంసి పరిధిలోని 150 వార్డుల్లో మొత్తం 1500 మంది అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. ప్రజాసమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. ఎంతకాలం సమస్యలు పరిష్కరంచాలనే విషయమై వార్డు కార్యాలయంలో పౌరసరఫరా పత్రాన్ని(సిటిజన్ చార్టర్) కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ల పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్నామని మంత్రి కెటిఆర్ అన్నారు.
రాష్ట్రంలో మొత్తం 4 కోట్ల జనాభా ఉందని, అందులో 1.25కోట్ల మందికి పైగా హైదరాబాద్‌లోనే ఉన్నారని తెలిపారు. నగరంలో చాలా జనసాంద్రతతో కూడుకున్నదని తెలిపారు. కోట్లాది మందికి సేవలు అందించేందుకు క్షేత్రస్థాయికి పాలన సాగించామన్నారు. వార్డు పాలక వర్గం ప్రజలకు మరింత చేరువయ్యేలా అధికారులను తీసుకొచ్చినట్లు వెల్లడించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది, చిన్న మున్సిపాలిటీల్లో వార్డు అధికారి ఉంటారని తెలిపారు. ఇక కోటి జనాభా దాటిన జిహెచ్‌ఎంసిలో కేవలం 35వేల మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపారు. అందుకోసం వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలన్నారు. ఈ వ్యవస్థను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ వార్డు కార్యాలయాలను పర్యవేక్షించాలని మంత్రి కెసిఆర్ అన్నారు. దేశం మొత్తం మన వైపు చూస్తోందని, ఈ కార్యక్రమం విజయవంతమైతే దేశంలోని అన్ని చోట్ల నుంచి హైదరాబాద్‌కు వచ్చి నేర్చుకుని వెళ్లే పరిస్థితి ఉంటుందని చెప్పారు. ఇప్పటికే తెలంగాణ ఎన్నో రంగాల్లో దేశానికి ఆదర్శంగా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా ఫిర్యాదులను స్వీకరించాలని, తరతమ బేధాలు చూపొద్దని జిహెచ్‌ఎంసి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కమిషన్ లోకేష్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్, బిసి కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్, కార్పొరేటర్లు కన్నె ఉమారమేష్‌యాదవ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, ఎక్కాల చైతన్య కన్నా తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి కెటిఆర్ వెళ్లగానే ఘర్షణకు దిగిన బిఆర్‌ఎస్ నేతలు..**

అంబర్‌పేటలో బిఆర్‌ఎస్ నాయకుల మధ్య గొడవలు..మరోసారి రచ్చకెక్కాయి. కాచిగూడలో వార్డు కార్యాలయం ప్రారంభానికి వచ్చిన మంత్రి కెటిఆర్ తిరిగి వెళ్లగానే బిఆర్‌ఎస్ నేతలు పోటాపోటీగా వాగ్వాదం,నినాదాలు చేశారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అవినీతికి పాల్పడుతున్నాడని..సీనియర్ నేతలు కార్యకర్తలను పట్టించుకోవడంలేదని అంబర్‌పేట నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి వర్గీయులు ఆందోళనకు దిగారు. దళిత బంధు తరహా పథకాల్లో అవినీతికి పాల్పడుతున్నాడని, కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా ఇరువర్గీల స్వల్ప వాగ్వాదం, ఘర్షణ చోటు చేసుకుంది. స్పందించిన పోలీసులు ఇరువర్గాలను అక్కడ నుంచి పంపించివేశారు.



బిపర్జాయ్ తుఫాన్‌తో కచ్‌లోని పలు ప్రాంతాలు జలమయమైన దృశ్యం

# 140 కి.మీ వేగంతో పెనుగాలులు

≫ పంలో తీరం దాటింది. గంటకు 125 కిలో మీటర్ల నుంచి 140 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులు భారీ వర్షం ఈప్రాంతానికి మొత్తం అతలాకుతలంచేసాయి. ఉరుములు మెరుపులతో పాటు గంటకు 100 కిలోమీటర్లనుంచి 110 కిలో మీటర్లవేగంతోప్రారంభం అయిన గాలులు చివరకు 140 కిలోమీటర్లవరకూ చేరాయి. రాజస్థాన్‌వద్ద తీరం దాటుతుండటంతో ఈనెల శుక్ర,శనివారాల్లో భారీ వర్షాలు ఉంటాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ డా. మృత్యుంజయ్ మొహాపాత్ర తెలిపారు. తాత్కాలిక నివాసానికి ఏర్పాటుచేసుకున్న ఆవాసాలన్నీ గాలికి ఎగిరిపడ్డాయి. రోడ్లపై అన్నిచోట్లా మహా వృక్షాలు కూలిపోయాయి. వేగవంతమైన గాలుతో పాటు భారీ వర్షంకూడా ఈప్రాంతాన్ని అతలాకుతలంచేస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అంతకుముందు శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో ఫోన్‌లో సంభాషించి ప్రస్తుత పరిస్థితిని ఆరాతీసారు. అలాగే రక్షణ చర్యలు ప్రణాళికలను కూడా ప్రశ్నించారు. వన్యమృగాల సంరక్షణ, సింహాలు వంటి వాటి సంరక్షణ చేపట్టాలని, గిర్ అటవీ అధికారులు తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. గుజరాత్‌లోని తీర ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 94 వేలమందిని సురక్షితప్రాంతాలకు తరలించినట్లు మోడీకి అదికారులు వివరించారు. 99 రైళ్లనుకూడా రద్దుచేసారు. కొన్ని రైళ్లను కొన్ని స్టేషన్లవరకే పరిమితంచేసారు. మరికొన్నింటినీ రూటు బదలాయించారు. ఎన్‌డిఆర్ఎఫ్‌నుంచి 18 బృందాలు, ఎస్‌డిఆర్ఎఫ్‌నుంచి 12 బృందాలతోపాటు 115 వరకూ రోడ్లు భవనాల శాఖ, 397వరకూ రాష్ట్ర విద్యుత్‌శాఖనుంచి ప్రత్యేక బృందాలు సహాయక చర్యలుచేపట్టాయి. శనివారం వరకూ మత్స్యకారులు చేపలవేటకు వెళ్లవద్దన్న ఉత్తర్వులు అమలులో ఉన్నాయి. ద్వారకాధీష్, సోమ్‌నాథ్ దేవాలయాలను మూసివేసారు. గుజరాత్ జామ్‌నగర్ ఎయిర్‌పోర్టులో వాణిజ్య కార్యకలాపాలన్నింటినీ నిలిపివేసారు.

# ఆగని ఐటి సోదాలు

≫ పలు కీలక డాక్యుమెంట్లు, స్వాధీనం చేసుకున్నట్లు-లీక్‌లు రావడంతో ఎప్పుడు ఏం జరుగుతోందనే ఆందోళన నెలకొంది. ఇలా ఐటీ దాడుల నేపథ్యంలో బిఆర్‌ఎస్‌కు చెందిన కొంతమంది నేతల్లో భయాందోళన కనిపిస్తోంది. బెంగుళూరు, హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాల టార్గెట్‌గా ఈ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి రోజు అర్ధరాత్రి వరకు సోదాలు జరుగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే సుమారు 60 ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటీ అధికారులు దాడులు,సోదాల్లో పాల్గొన్నారు. హార్డ్‌డిస్కులు,బ్యాంక్ లాకర్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి సైతం నోటీసులిచ్చి వెళ్లిపోయారు. మరోవైపు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. తీర్థా గ్రూప్‌కు డైరెక్టర్‌గా ఉన్న వనితారెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# నివేదిక ఇవ్వండి

≫ రాజన్ విజ్ఞప్తి చేశారు. నిర్మల్‌లోని బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల వరుస మరణాలు... అందరినీ కలవరం పెడుతున్నాయి. మూడు రోజుల క్రితం దీపిక అనే విద్యార్థిని చున్నీతో బాత్‌రూంలో ఉరివేసుకున్న మరణవార్త మరువక ముందే... జూన్ 14న లిఖిత అనే విద్యార్థిని అనుమానస్పద రీతిలో మృతి చెందింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు... ప్రమాదమా? లేక ఆత్మహత్యనా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. లిఖిత యుట్యూబ్ చూస్తూ ప్రమాదవశాత్తు భవనం సైడ్ వాల్‌పై నుంచి కింద పడిందని, విద్యార్థినిది ఆత్మహత్య కాదని విసి వెంకటరమణ ప్రకటించారు. మరోవైపు కుక్కలు వెంట పడటంతో లిఖిత భయంతో భవనం ఎక్కిందని, అక్కడి నుంచి కింద పడిపోయిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. లఖిత ప్రమాదవశాత్తు కింద పడిందని ఆమె తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వర్సిటీ అధికారుల ఒత్తిడితోనే వారు అలా ఫిర్యాదు చేశారనే విమర్శలున్నాయి. ట్రిపుల్ ఐటీలో వరుస మరణాలతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. బాసరలో కొనసాగుతున్న మరణాల పట్ల కాంగ్రెస్,బిజెపి వంటి రాజకీయ పార్టీలు మాత్రం మరో విధంగా స్పందిస్తున్నారు. ఈ మరణాలు ప్రభుత్వ హత్యలే అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని... విద్యార్థులు పిట్టల్లా రాలిపోతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మరణాలపై వెంటనే జ్యూడీషియల్ విచారణ జరిపించాలని... వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 166999
2nd Prize Rs.7000/- 27933
3rd Prize Rs.3500/-
05839 12841 19589 19622 21177
45286 48313 50661 65437 99363
4th Prize Rs.200/-
1619 1990 2426 2547 5932 6708 7850
8096 9426 9429
5th Prize Rs.100/-
0326 0771 0837 2493 3987 5811 6101
8621 9148 9804
6th Prize Rs.50/-
0075 1458 2783 4228 5654 7270 9220
0101 1665 2857 4329 5785 7699 9371
0123 1752 2933 4367 6158 7805 9397
0382 1778 2943 4420 6167 7841 9406
0421 1790 2966 4613 6180 7866 9537
0449 1817 3012 4669 6236 7893 9560
0606 1988 3141 4749 6320 7905 9798
0667 1998 3170 4823 6556 8118 9895
0680 2071 3184 4884 6608 8192 9908
0697 2086 3244 4940 6615 8252 9924
0947 2184 3339 4975 6794 8387
1011 2274 3895 5273 6861 8629
1026 2549 4040 5375 7040 8652
1230 2759 4159 5391 7065 8696
1437 2780 4179 5549 7115 8769

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 699764
2nd Prize Rs.7000/- 16441
3rd Prize Rs.3500/-
01633 23731 24430 43468 55338
55355 58938 68327 79804 94187
4th Prize Rs.200/-
0198 0854 1117 2320 2739 4859 5182
5366 5686 9585
5th Prize Rs.100/-
0208 1298 2020 3621 4392 4636 7900
8509 8665 8874
6th Prize Rs.50/-
0013 1676 2909 4202 5328 6866 8931
0031 1940 2952 4450 5514 6868 8990
0116 1949 3051 4577 5541 7258 9062
0361 1978 3124 4592 5640 7330 9240
0383 2043 3353 4678 5673 7544 9278
0404 2288 3415 4833 5793 7711 9359
0491 2314 3499 4848 5796 7916 9404
0603 2394 3827 4955 5828 8185 9676
0706 2601 3839 4972 5877 8245 9735
1090 2646 3892 5053 6462 8297 9990
1171 2649 3946 5071 6494 8395
1295 2690 3947 5149 6516 8480
1346 2816 4001 5151 6546 8485
1526 2877 4009 5170 6724 8573
1642 2880 4045 5293 6735 8702

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:16/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 867195
2nd Prize Rs.7000/- 20386
3rd Prize Rs.3500/-
18945 39194 48032 51924 54257
65518 66910 67542 88091 89518
4th Prize Rs.200/-
0376 0822 1123 1371 2592 5699 6017
7026 8837 9306
5th Prize Rs.100/-
2785 3126 3407 5223 6534 6924 7772
8685 9284 9533
6th Prize Rs.50/-
0134 1792 3140 4375 6530 7956 9352
0149 1802 3300 4453 6696 8201 9369
0273 1803 3412 4583 6701 8230 9392
0277 1934 3448 4644 6800 8371 9404
0304 1995 3543 4648 6811 8372 9454
0740 2183 3580 4803 6817 8392 9622
0872 2210 3664 4863 6839 8578 9623
0885 2338 3724 4976 6857 8652 9726
0970 2419 3768 5517 6866 8708 9876
1102 2475 3919 5631 7137 8736 9930
1493 2577 4119 5694 7164 8828
1505 2718 4251 5720 7378 9134
1574 2750 4317 5875 7403 9151
1585 2900 4331 5922 7670 9192
1752 2919 4350 6219 7858 9299

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 954726
2nd Prize Rs.7000/- 12661
3rd Prize Rs.3500/-
02199 05480 10770 34911 36020
66390 74426 74608 78147 82154
4th Prize Rs.200/-
1349 2312 3627 4413 5601 5952 7716
8039 8595 8943
5th Prize Rs.100/-
1117 1379 2693 3471 5769 5928 7409
7416 7630 8107
6th Prize Rs.50/-
0011 1242 2786 4258 5528 7317 9056
0104 1249 2804 4530 5595 7394 9203
0133 1263 2853 4544 5816 7421 9261
0197 1288 2875 4548 5957 7661 9273
0214 1378 2913 4549 6195 7715 9414
0297 1388 3097 4636 6219 7764 9650
0305 1436 3213 4643 6240 7814 9710
0478 1471 3341 4667 6335 8032 9746
0559 1996 3345 4836 6620 8100 9748
0643 2035 3374 4885 6648 8120 9849
0693 2229 3412 5073 6846 8236
0771 2465 3682 5085 6927 8489
0834 2517 3842 5236 7122 8753
1019 2653 3995 5368 7141 8819
1177 2764 4030 5469 7299 8969

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 159149
2nd Prize Rs.7000/- 98306
3rd Prize Rs.3500/-
08980 19097 28773 35797 56789
65496 75443 80967 84715 96659
4th Prize Rs.200/-
0645 2527 2913 5414 5480 6753 7222
8598 8775 9630
5th Prize Rs.100/-
0984 0990 1643 1982 3576 3856 4232
7036 7614 9538
6th Prize Rs.50/-
0060 1442 3574 4945 6412 7894 9010
0164 1682 3614 4989 6417 7934 9062
0269 1776 3766 5046 6438 8062 9167
0328 1934 3881 5062 6674 8074 9372
0404 2084 3945 5092 6715 8085 9440
0415 2139 4030 5106 6973 8153 9550
0455 2257 4055 5107 7273 8330 9591
0939 2318 4121 5240 7391 8380 9629
0943 2380 4312 5317 7558 8433 9698
1001 2607 4376 5529 7579 8450 9813
1043 2841 4428 5859 7611 8650
1065 2862 4484 5985 7618 8695
1210 2935 4650 6157 7676 8726
1333 2976 4812 6262 7731 8752
1396 3076 4904 6292 7807 8984

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 664539
2nd Prize Rs.7000/- 81145
3rd Prize Rs.3500/-
06742 28149 57846 69882 77896
80931 81648 84369 87152 89620
4th Prize Rs.200/-
0991 1675 2056 2816 6179 7226 7820
8254 8520 8590
5th Prize Rs.100/-
0665 0894 1310 1620 1636 1769 2472
3326 4145 8833
6th Prize Rs.50/-
0041 1723 3799 5007 6005 7497 9129
0292 1851 3933 5053 6159 7681 9242
0475 1975 3943 5079 6381 7894 9338
0493 2218 3963 5091 6435 7921 9510
0553 2256 4061 5107 6506 7931 9563
0591 2883 4181 5130 6507 8028 9578
0593 2998 4402 5195 6559 8110 9627
0624 3025 4493 5368 6850 8159 9672
0764 3118 4678 5436 6866 8164 9675
1004 3216 4687 5512 7308 8179 9924
1096 3273 4691 5546 7338 8492
1224 3644 4840 5554 7347 8669
1225 3645 4901 5875 7440 8919
1355 3752 4918 5931 7466 9015
1595 3764 4992 5976 7469 9093

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 194258
2nd Prize Rs.7000/- 23895
3rd Prize Rs.3500/-
06637 23717 44375 48291 49605
58691 59339 64570 72525 79761
4th Prize Rs.200/-
0143 0634 1424 1743 2550 2730 3113
4036 6914 9278
5th Prize Rs.100/-
1138 2628 3829 6023 6098 6716 7173
8955 9078 9152
6th Prize Rs.50/-
0064 1281 2952 4539 5509 7216 8850
0127 1311 2962 4613 5605 7252 8923
0395 1430 3211 4635 5607 7307 9001
0408 1466 3236 4739 5655 7345 9199
0425 1940 3336 4803 5711 7473 9253
0573 1986 3356 4864 5774 7632 9334
0663 2007 3425 5138 5939 7730 9342
0700 2021 3581 5267 5946 7746 9566
0710 2186 3641 5328 5960 7924 9840
0784 2250 3679 5370 6004 8243 9898
0824 2689 3856 5398 6206 8366
0830 2703 3909 5405 6521 8375
0844 2722 4115 5419 6555 8500
1240 2813 4248 5422 6557 8741
1245 2851 4316 5455 6903 8790

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 482220
2nd Prize Rs.7000/- 59127
3rd Prize Rs.3500/-
01447 01648 30557 30774 47575
47944 48489 54513 78683 85540
4th Prize Rs.200/-
0013 2313 4175 5435 7628 7652 7983
8557 9189 9447
5th Prize Rs.100/-
1336 1653 1686 2027 2451 2866 4677
5890 9576 9769
6th Prize Rs.50/-
0084 1078 2377 4002 5764 7357 9544
0145 1397 2500 4027 6100 7571 9666
0164 1409 2686 4054 6177 7610 9729
0292 1456 2693 4111 6254 7612 9772
0362 1488 2775 4357 6277 7645 9779
0418 1532 2822 4423 6454 7749 9814
0428 1549 2938 4612 6727 7800 9827
0492 1599 3099 4738 6729 7956 9845
0551 1836 3184 4850 6792 8101 9932
0594 1837 3252 5235 6825 8666 9959
0596 1847 3362 5330 6904 8708
0623 1968 3479 5343 6936 8977
0651 2184 3538 5365 6986 8979
0969 2197 3682 5468 7064 9037
1063 2354 3857 5636 7098 9271

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 623711
2nd Prize Rs.7000/- 77815
3rd Prize Rs.3500/-
08101 31639 37237 39087 47906
60865 63923 82430 93175 95746
4th Prize Rs.200/-
0949 1492 1850 1942 4480 4710 5045
7846 8761 9190
5th Prize Rs.100/-
1989 2156 2521 3012 4755 5751 6975
9051 9507 9876
6th Prize Rs.50/-
0002 1599 2970 4490 5617 7477 9121
0005 1949 3125 4531 6101 7834 9484
0046 2012 3174 4839 6105 8109 9504
0047 2015 3300 4877 6122 8270 9505
0185 2067 3328 5107 6578 8279 9555
0222 2255 3492 5108 6610 8284 9683
0289 2285 3631 5110 6612 8286 9717
0290 2320 3720 5125 6629 8342 9743
0295 2417 3799 5131 6878 8369 9980
0423 2433 3876 5204 7093 8442 9992
0449 2529 3941 5318 7126 8595
0485 2629 4042 5333 7151 8756
0620 2698 4095 5486 7223 8851
1239 2711 4196 5517 7325 8946
1358 2944 4425 5574 7373 9069

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 247634
2nd Prize Rs.7000/- 35126
3rd Prize Rs.3500/-
20250 26767 30702 34311 37336
37730 53054 73120 91440 93639
4th Prize Rs.200/-
1312 1335 2371 3766 6894 6991 7355
7579 7976 9779
5th Prize Rs.100/-
0364 1690 1919 2385 2464 3500 4414
5499 5837 6999
6th Prize Rs.50/-
0089 1359 3520 4638 6440 7467 9155
0294 1373 3529 4758 6560 7478 9272
0332 1774 3564 4929 6649 7709 9307
0461 1935 3690 5364 6687 7788 9308
0495 2389 3803 5366 6872 7878 9457
0568 2533 3862 5404 6892 7948 9483
0629 2722 4033 5515 6981 8016 9622
0646 2837 4126 5880 7020 8058 9707
0705 3040 4318 5938 7049 8456 9775
0734 3119 4342 5968 7114 8480 9809
0802 3201 4345 5994 7135 8556
0811 3204 4422 6049 7149 8634
1046 3253 4474 6365 7206 8763
1075 3359 4523 6385 7217 8871
1269 3501 4581 6403 7434 9123

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 965739
2nd Prize Rs.7000/- 98736
3rd Prize Rs.3500/-
19545 21344 21620 32843 43322
43476 54151 65251 76301 87449
4th Prize Rs.200/-
0670 1214 1963 2197 3022 4491 5682
6877 8321 9867
5th Prize Rs.100/-
0600 2185 4355 5934 7240 8137 8610
8860 9380 9859
6th Prize Rs.50/-
0106 1402 3760 4828 6001 7306 9017
0175 1419 3803 4841 6143 7417 9370
0192 1496 4051 4881 6170 7647 9498
0242 1758 4099 5026 6285 7771 9500
0359 1761 4141 5190 6318 7802 9507
0408 1871 4213 5278 6566 7823 9560
0494 1980 4324 5415 6589 8048 9603
0519 1984 4337 5453 6696 8165 9693
0534 2135 4359 5580 6706 8369 9863
0659 2462 4386 5717 6730 8662 9876
0788 2772 4405 5738 6742 8712
0970 3361 4632 5775 7109 8722
1289 3385 4743 5881 7171 8726
1332 3615 4748 5951 7202 8765
1337 3722 4788 5955 7294 8864

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 564206
2nd Prize Rs.7000/- 75542
3rd Prize Rs.3500/-
18444 29104 29780 31699 42619
53481 64960 75766 86897 97394
4th Prize Rs.200/-
0416 2335 4237 6099 6720 7303 7651
8070 8320 9041
5th Prize Rs.100/-
1810 3472 3834 3974 5829 6443 6471
6688 7295 8259
6th Prize Rs.50/-
0124 1491 2936 5134 6362 7672 8853
0266 1553 2995 5182 6531 7892 8937
0446 1731 3043 5335 6540 7893 9068
0479 1733 3213 5483 6628 7965 9147
0627 1837 3345 5511 6635 8031 9156
0632 1868 3796 5541 6809 8102 9173
0902 1964 3949 5569 6984 8148 9193
0970 2007 4191 5666 6986 8266 9239
1011 2143 4263 5712 7079 8279 9358
1038 2207 4296 5871 7139 8318 9726
1080 2297 4359 6026 7150 8488
1320 2424 4667 6030 7174 8517
1373 2581 4801 6142 7611 8573
1376 2631 4816 6282 7643 8587
1478 2799 4912 6341 7666 8616

# అరాచక పాలన ఇక సాగనివ్వం

≫ దారులను పొలిమేరలు దాటే వరకు తరమాలని, ఆ బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. నల్లమల్ల అడవుల్లో అచ్చందపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సి ఉందన్నారు.

**హైదరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగిరినప్పడే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

శుక్రవారం గాంధీభవన్‌లో సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడిగా అనిల్‌కుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగిరినప్పుడే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. హైదరాబబాద్‌లో బస్తీలలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరిగిందన్నారు. బస్తీల్లో పేదల పక్షాన నిలిచిన నాయకుడు పిజెఆర్‌మాదిరిగా అనిల్‌కుమార్ పేదల పక్షాన కొట్లాడుతున్నారన్నారు.
వందలాది ఐటి కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకుని వచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే, పదేళ్లలో తెలంగాణాను ఐదు లక్షల కోట్ల అప్పుల పాలు చేశారన్నారు. కెసిఆర్ చార్లెస్ శోభరాజ్‌లా, హరీష్‌రావు, కెటిఆర్‌లు బిల్లా, రంగాల తయారు అయ్యారు. కెసిఆర్ పుట్టకపోయి ఉంటే తెలంగాణ వచ్చేదా అంటూ కెటిఆర్ అంటున్నారు, కెసిఆర్ లాగు తొడగముందే తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు. మర్రిచెన్నారెడ్డి, మదన్‌మోహన్‌లు 1969లోనే తెలంగాణ కోసం కోట్లాడారన్నారు. మలిదశ ఉద్యమాన్ని 1990లోనే బెల్లి లలిత, గద్దరు మొదలు పెట్టారన్నారు. నువ్వు నిజంగా అభివృద్ధి చేసి ఉంటే, నీకు దమ్ముంటే మీ 104 మందిసిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వాలని సవాల్ విసిరారు. ఓటమిని ఎమ్మెల్యేల ఖాతాలో వేసేందుకు కెసిఆర్ డ్రామా ఆడుతున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలారా తెలంగాణ ప్రజల కోసం సమయం కేటాయించండి, కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2023 డిసెంబరు 9కాంగ్రెస్ అధికారంలోకివస్తుంది, డిసెంబరు 9న తెలంగాణ అవతరణ దినోత్సవాలను నిర్వహిస్తామన్నారు.
కొండగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి రేవంత్‌రెడ్డి శుక్రవారం భేటి అయ్యారు. గత కొంతకాలంగా అధికార బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను దూరంగా ఉంటోన్న ఆయన్న కాంగ్రెస్ పార్టీలో చేరాలని రేవంత్‌రెడ్డి కోరారు.
మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండల పర్కాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి కుటుంబాన్ని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం మరణించిన కొత్తకోట దయాకర్‌రెడ్డి కుటుంబాన్ని సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.

# అమెరికా, ఈజిప్ట్‌లో ప్రధాని పర్యటన

≫ తొలిసారి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొనడం ఇదే తొలిసారి. జూన్ 21న ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ఈ యోగా సెషన్ జరగనుంది. ఇందులో ఐక్యరాజ్యసమితి ఉన్నతాధికారులు, పలు దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు పాల్గొననున్నారు.
ఇక అమెరికా పర్యటనలో భాగంగా జూన్ 22న ప్రధాని మోడీ వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో సమావేశం కానున్నారు. అదే రోజు సాయంత్రం అధ్యక్షుడు బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్ మోడీకి అధికారిక విందు ఇవ్వనున్నారు. దీనికంటే ముందు అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించనున్నట్లు విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. జూన్ 23న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కలిసి ప్రధానికి ఆతిథ్యమివ్వనున్నారు. వాషింగ్టన్‌లో ప్రధాని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కంపెనీల సిఇఒలు, పలు రంగాల నిపుణులతో ఆయన చర్చలు జరపనున్నారు. ప్రవాస భారతీయులతో ముచ్చటించనున్నారు. అమెరికా పర్యటన నుంచి ప్రధాని నేరుగా ఈజిప్టు వెళ్లనున్నారు. జూన్ 24, 25 తేదీల్లో ఆయన ఆ దేశంలో పర్యటించనున్నారు. ప్రధాని హోదాలో మోడీ ఆ దేశానికి వెళ్లనుండడం ఇదే తొలిసారి.

# రుతుపవనాలు ఇంకా ఆలస్యం!

≫ 19వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ఎప్పుడు ప్రవేశిస్తాయనేదానిపై ఒక అంచనాకు వస్తుందని అంటోంది. కాగా సాధారణంగా నైరుతి రుతుపవనాలు ఈ నెల 10వ తేదీన తెలంగాణలోకి ప్రవేశించాల్సి ఉంది. అయితే ఈ ఏడాది రుతుపవనాల రాక నెమ్మదించడం, ఫలితంగా తెలంగాణలోకి ప్రవేశించడంలో జాప్యం జరగడంతో 15వ తేదీ లోపుగా వస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అయితే ఈ అంచనా కూడా తప్పింది. అదే సమయంలో రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత కొనసాగుతోంది. జూన్ మూడో వారం వస్తున్నా ఎండలు మండిపోతూ తీవ్ర మైన వేడి గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. కాగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.
రాష్ట్రంలోని 16 జిల్లాల్లో ఈ వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపింది. రాష్ట్రంలోని ఖమ్మం, ములుగు, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం, సూర్యాపేట్, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రభావంఉంటుందని వివరించింది.

## వారం - వర్జ్యం

**17-6-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
చతుర్దశి ఉ.08-19; రోహిణి సా.04-01
వర్జ్యం ఉ.07-46 ల 09-25
తిరిగి వర్జ్యం రా.09-54 ల 11-34
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ప్రతికూల వాతావరణమున్నా పనులు పూర్తి. ప్రశాంతత ఏర్పడుతుంది.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. క్రయ-విక్రయాలు యథాతథంగా వుంటాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**కన్య:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలుంటాయి. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**తుల:** క్రయ-విక్రయాలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** వ్యాపారులు అధిక రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు వాయిదా.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. విలువైన వస్తువులు చేజారిపోయే సూచన.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం పోరాడతారు.

**మీనం:** ధర్మ రక్షణకై కృషి చేస్తారు. బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విషాద వలయంలో బాసర నిలయం

- తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు
- మీడియాను కూడా అనుమతించకపోవడంతో పలు అనుమానాలు
- విద్యార్థులు అస్వస్థతకు గురైనా బయటకు అనుమతించని అధికారులు
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్న ప్రతిపక్ష నాయకులు
- బాసర ట్రిపుల్ ఐటీ వద్ద మళ్లీ ఉద్రిక్తత
- ముట్టడికి యత్నించిన ఎబివిపి కార్యకర్తలు



శుక్రవారం ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద ముట్టడి యత్నిస్తున్న ఎబివిపి కార్యకర్తలు అడ్డుకున్న పోలీసులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ ఐటీలో 15ఏళ్లలో 27 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఆరు నెలల్లో నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం, రెండు రోజుల వ్యవధిలోనే దీపిక, లిఖిత అనే ఇద్దరు పియుసి విద్యార్థినిలు మృతి చెందడంతో పేరెంట్ కమిటీ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం బాగా లేకపోయినా వారిని బయటకు పంపించకపోవడం, బాహ్యప్రపంచంతో ఎలాంటి సంబంధం లేకుండా చేయడం, విద్యార్థులపై ఆధిపత్యాన్ని చలాయించడంతో ఆవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష నాయకులు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. మృతి చెందిన విద్యార్థినులకు న్యాయం జరగాలని కోరుతూ శుక్రవారం ఏబీవీపీ కార్యకర్తలు ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద ముట్టడి యత్నించారు. దీంతో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ట్రిపుల్ ఐటీకి ముట్టడించిన ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ఇన్ని సంఘటనలు జరుగుతున్నా విద్యాశాఖ నిమ్మకు నీరెత్తిన్నట్లుగా వ్యవహారించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖలో ఎం జరుగుతుందో తెలియని విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, జ్ఞానసరస్వతి కొలువై ఉన్న బాసర నిలయంలో విద్యార్థులు మృత్యువాత పడుతున్న పట్టించుకోకుండా దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న తెలంగాణ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. విద్యార్థుల మృతిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్జేయుకేటిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండబా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వివేకానందరెడ్డి హత్య కేసు..

## ఆరుగురు నిందితులకు రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరుగురు నిందితులకు నాంపల్లి సిబిఐ కోర్టు రిమాండు పొడిగించింది. ఈ కేసులో నిందితులుగా వున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి సహా ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉదయ్ కు మార్ రెడ్డిల రిమాండు గడువు శుక్రవారంతో ముగియడంతో వీరిని సిబిఐ కోర్టులో పోలీసులు భద్రత మధ్య హాజరుపరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులందరికి మరో రెండువారాల రిమాండు పొడిగించడంతోపాటు కేసు విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేశారు. దీని తరువాత నిందితులను భద్రత మధ్య నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**సిబిఐ పిపికి సునీతారెడ్డి సహాయం.. కోర్టు అనుమతి**

మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో సిబిఐ తరపున వాదించే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు వివేకా తనయ డాక్టర్ సునీతారెడ్డి తరపు న్యాయవాది సహాయం చేసేందుకు నాంపల్లి సిబిఐ కోర్టు అనుమతించింది. ఈ మేరకు సునీతా రెడ్డి తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను సిబిఐ కోర్టు శుక్రవారం అనుమతించింది. వివేకా హత్య కేసులో సునీతారెడ్డి లేదా ఆమె తరపు న్యాయ వాదులు సిబిఐ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కలిసి పనిచేయనున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సిబిఐ కోర్టు సునీతారెడ్డికి ఆదేశించింది.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

## ఆటో, కారు ఢీకొని ముగ్గురు దుర్మరణం

11 మందికి తీవ్రగాయాలు

**పరిగి, జూన్ 16, ప్రభాతవార్త:** ఆటో, కారు ఢీకొని ముగ్గురు మృతి చెందగా 11 మందికి తీవ్రగాయాలైన సంఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని తుంకలగడ్డ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెన్నచెడ్ గ్రామానికి చెందిన సుద్ద దస్థయ్య ఆటో నెంబర్ టిఎస్34టి 2350లో గుండాల్, దాదాపూర్, మల్లెపల్లి, బ్రాహ్మణపల్లి మధ్యలో ఉన్న గిరిజన తాండాల నుంచి పరిగి సంతకు ప్రయాణికులను తీసుకువస్తుండగా. పరిగి వైపు నుంచి టిఎస్06ఈవై 5217 నెంబర్ గల కారు ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఆటోలో ఉన్న 14 మందికి గాయలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 వాహనం ద్వారా క్షతగాత్రులను పరిగి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు పీర్లగుట్ట హెమ్లిబాయి(55), గుండాలకు చెందిన శశికళ(35), కొత్తపల్లికి చెందిన అంజమ్మ( 65) మృతిచెందారు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

## గాంధీభవన్‌లో బాధ్యతలు స్వీకరించిన నూతన ఎఐసిసి కార్యదర్శులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రానికి కేటాయించిన ఇద్దరు నూతన ఏఐసిసి కార్యదర్శులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా నియమితులైన కార్యదర్శులు పిసి విశ్వనాథ్, మన్సూర్ అలీఖాన్‌లకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏఐసిసి ఇంచార్జ్ కార్యదర్శి రోహిత్ చౌదరి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బంగారుతెలంగాణ అంటున్నారు. ఎక్కడ బంగారు తెలంగాణ అంటూ ప్రశ్నించారు. బంగారు కుటుంబం కెసిఆర్ కుటుంబం అయిందన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ఒక్కటే అన్నారు.

కేరళ శాసనసభ్యులు, ఏఐసిసి ఇంచార్జ్ కార్యదర్శి సిపి విష్ణునాథ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిచార్జ్ తీసుకుంటున్న అనిల్‌కుమాల్ యాదవ్‌కి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి నుంచి బలోపేతంచేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మరో ఇంచార్జ్ కార్యదర్శి మన్సుల్ అలీఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తలు అందరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఇందుకు నిదర్శనం అన్నారు.

## పల్లె వెలుగు బస్సుల్లో కొత్తగా టి-9 టికెట్

ఉదయం 9 నుండి

సాయంత్రం 6 గంటల వరకూ చెల్లుబాటు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** గ్రామీణ, పట్టణ ప్రయాణీకుల కోసం నడుపుతున్న పల్లె వెలుగు బస్సుల్లో కొత్తగా టీ-9 టికెట్‌ను ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా ఈ బస్సుల్లో ప్రయాణించే మహిళలు, వృద్ధుల కోసం దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ టికెట్ ద్వారా 60 కిలోమీటర్ల పరిధిలో ఒకసారి రానూ పోనూ ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. ఈ టికెట్ ధర 100 రూపాయలు కాగా, టోల్ గేట్ చార్జీలపైన మినహాయింపు నిచ్చింది. దీంతో ఈ టికెట్ ద్వారా ఒక్కొరికి 20 నుండి 40 రూపాయల వరకూ ఆదా అవుతుందని. అయితే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లో శుక్రవారం సంస్థ ఎండి సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టి-9 టికెట్ ఈ నెల 18వ తేదీ నుండి కండక్టర్ల వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులు వయస్సు నిర్ధారణ కోసం ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుందని చెప్పారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రతీ రోజు సగటున 15 లక్షల మంది ప్రయాణిస్తుండగా వీరిలో మహిళలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారు.

## ధాన్యం డబ్బు కోసం రోడ్డెక్కుతున్న అన్నదాతలు

**సొమ్ములు వచ్చినా ఇవ్వని బ్యాంకులు**

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** ధాన్యం అమ్మిన సొమ్ముల కోసం అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసినా ధాన్యం అమ్మిన సొమ్ములు మాత్రం ఇంకా అత్యధిక మంది రైతులకు అంద లేదు. ధాన్యం అమ్మిన 48 గంటల్లో సంబంధించిన సొమ్మును రైతుల బ్యాంకు ఖతాల్లో జమ చేస్తామని ప్రకటించినా అది అమలు కావడం లేదు. మరోపక్క కొందరు రైతులకు ధాన్యం సొమ్ములు అందినా వాటిన బ్యాంకులు ఇవ్వకుండా పాత బకాయిలకు జమ చేసుకోవడం వివాదాస్పదమవుతోంది. ధాన్యం అమ్మి దాదాపు నెల రోజులు అవుతున్నా ఇంత వరకూ వాటికి సంబంధించిన సొమ్ములు విడుదల చేయకపోవడంతో గత్యంతరం లేక రైతులు రోడ్డెక్కుతున్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్‌లో రైతులు ఆందోళనకు దిగారు.

రాస్తారోకో నిర్వహించి హైదరాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాకపోకలను స్తంభింప చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలోలన ధాన్యం విక్రయించి రోజులు గడుస్తున్నా ఇప్పటికీ డుబ్బులు రాలేదన్నారు. వెంటనే తమకు ధాన్యం సొమ్ములు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గద్వాల జిల్లా లత్తిపురానికి చెందిన దాదాపు 200 మంది రైతు ధాన్యం విక్రయించి 25 రోజులు అవుతున్నా ఇంత వరకూ సొమ్ములు అంద లేదు. వీరిలో పది మందికి కూడా ధాన్యం సొమ్ము చేతికి అంద లేదు. దీనికి తగినట్లు ధాన్యం అమ్మిన సొమ్ములు కొందరు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినా బ్యాంకులు వాటిని ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయి. యాసంగి ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బులను తీసుకునేందుకు బ్యాంకులకు వెళుతున్న అధికారులు షాక్ ఇస్తున్నారు. రైతు బంధు సొమ్ములు విడుదల కాక, బ్యాంకులు రుణాలు ఇవ్వక పోగా, ధాన్యం అమ్ముకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా బకాయిలకు జమ చేసుకోవడంతో అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నాయి. ఖాతాలు ఫ్రీజ్ చేసి పంట రుణాలు కడితేనే డబ్బులిస్తామని మెలికపెడుతున్నారు. ఈ విధంగా కామారెడ్డి జిల్లా లింగంపేట్‌లోని ఒక బ్యాంకు లో రైతులకు సంబంధించిన ఖాతాల్లో ధాన్యం అమ్మిన సొమ్ములు జమ అయ్యాయి.

డ్రగ్స్‌తో పట్టుబడిన సినీనిర్మాత ఎస్‌కెపి చౌదరిని

## కస్టడీకి కోరిన పోలీసులు

సోమవారం తీర్పు ఇవ్వనున్న రాజేంద్రనగర్ కోర్టు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నైజీరియన్‌తో కలిసి డ్రగ్స్ వ్యాపారం చేస్తూ పట్టుబడ్డ టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి ని మరింత విచారించేందుకుగానూ అతన్ని వారం రోజుల పాటు పోలీసు కస్టడీ ఇవ్వాలని రాజేంద్రనగర్ పోలీసులు శుక్రవారం నాడు స్థానిక రాజేంద్రనగర్ కోర్టులో పిటి షన్ దాఖలు చేశారు. ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి వుందపి, చౌదరి ఎంత మందికి మాదకద్రవ్యాలు సరఫరా చేశారనేది తెలియాల్సి వుందని, ఇదే సమయంలో ఎంతకాలం నుంచి ఇతను డ్రగ్స్ దందా చేస్తున్నాడనేది వెలికి తీయాల్సి వుందని పోలీసులు తమ పిటిషన్‌లో తెలిపారు. స్వల్ప వ్యవధిలో అందిన స మాచారం ఆధారంగా చౌదరిని అరెస్టు చేయడంతో పాటు వెంటనే రిమాండుకు తరలించామని, ఈ కేసులో అతన్ని మరింతగా విచారించి అనేక విషయాలను నిర్ధారణ చేయాల్సి వుందని పోలీసులు తెలిపారు. అయితే పోలీసుల పిటిషన్‌ను దీనిపై చౌదరి తరపు న్యాయవాది వ్యతిరేకించారు. తన క్లయింట్‌ను ఇప్పటికే పోలీసులు సుధీర్ఘం గా విచారించారని, మళ్లీ కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి న అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. పోలీసుల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు ఇదే సమ యంలో డిఫెన్స్ న్యాయవాది వాదనలు కూడా విన్న తరువాత దీనిపై సోమవారం నాడు తీర్పు ఇవ్వనున్నట్లు ప్రకటించింది.

## చిన్న హీరోల సినిమాలకు చిన్న టికెట్ల స్కీమ్

**టికెట్ల రేట్లు తగ్గించాలని నిర్ణయం**
**థియేటర్లు హౌస్‌ఫుల్‌కు ప్లాన్**
**ఎగ్జిబిటర్లకు జీవన పోరాటంలా సినీప్రదర్శన**

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** ప్రేక్షకులను ఆకర్షించి వెలవెల బోతున్న థియోటర్లను హస్ ఫుల్ చేసేందుకు చిత్ర పరిశ్రమ వినూత్న నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా చిన్న హీరోల సినిమాలకు చిన్న టికెట్లు స్కీమును తెరమీదకు తెచ్చింది. చిన్న హీరోల సినిమాల సమయంలో టికెట్ రేట్లు తగ్గించి తద్వారా ప్రేక్షకులను థియోటర్లకు రప్పించే స్కీమ్‌ను అమలు చేయనుంది. నిర్మాతలు, పంపిణీదారుల విజ్ఞప్తి మేరకు చిన్న సినిమాలను తక్కువ టికెట్ ధరలతో ప్రదర్శించాలని ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం సినిమా టికెట్లు 350 రూపాయల నుండి 400 రూపాయల రేంజిలో ఉన్నాయని, ఎక్కువ మంది ప్రేక్షకులకు ఇది గిట్టుబాటు కావడం లేదని చిన్న నిర్మాతలు వాపోతున్నారు. అసలు టికెట్ల ధర 100 రూపాయలు ఉండాలని అంటున్నారు. ప్రేక్షకుల్లో ఎక్కువ మంది నెలకు 25 వేల నుండి 30 వేల రూపాయల వరకూ సంపాదిస్తారని, సినిమా కోసం 4 వేల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడం వారికి సాధ్యం కాదని కొందరు చిన్న నిర్మాతలు వాదిస్తున్నారు. చాలా మంది చిన్న నిర్మాతలు పెద్ద తెర గురించి ఆలోచించడం పూర్తిగా మానేశారు. ఏప్రిల్ నెలలో థియోటర్లలో ఆక్యుపెన్సీ రేటు (ఓఆర్) 16 నుండి 19 శాతం ఉందని, ఈ నెలలో దాదాపు 20 నుండి 25 శాతం మధ్య ఉండొచ్చని తెలుగు చలన చిత్ర పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాగా ప్రస్తుతం సినిమాలకు ప్రేక్షకులు రాక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో థియోటర్లు మూగబోతున్నాయి. ఎగ్జిబిటర్లకు సినిమాల ప్రదర్శన జీవన పోరాటంలా మారింది. ప్రేక్షకులు థియోటర్లకు రావాలంటే మామూలు హీరోల సినిమాలు సరిపోవడం లేదు. ఓ మోస్తరు స్టార్ సినిమాలు కూడా థియోటర్లను ఫుల్ చేయలేక పోతున్నాయి. జనం రాని సినిమాలే ఎక్కువగా ఉంటున్నాయి. దీంతో గరిష్ట కాలం థియోటర్లు బోసిపోయి ఉంటున్నాయి. ఇక థియోటర్ల లోపల పార్కింగ్‌లు, పాన్ షాపులు, తినబండారాల స్టాళ్లు మనుగడ పూర్తిగా అధ్వాన్నంగా తయారయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఈ నెల 16వ తేదీన బిగ్ మూవీ ప్రభాస్ నటించిన పానిండియా ఆది పురుష్ విడుదలతో తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశ వ్యాప్తంగా థియేటర్లకు మళ్లీ పండుగ వాతావరణం వచ్చింది. అయితే ఇలా పెద్ద సినిమాల మీద థియోటర్లు ఎన్నాళ్లు నడుస్తాయనే దానిపై చిత్ర పరిశ్రమలో చర్చ జరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మల్టీ ప్లెక్స్ గ్రూపులు ఒక స్కీమును ప్రవేశపెట్టాయి. చిన్న హీరోల సినిమాలకు చిన్న టికెట్ల స్కీమును తెరముందుకు తీసుకొచ్చాయి. పీవీఆర్-ఐనాక్స్ గ్రూప్ ఇటీవల విడుదలైన జరా హట్కే జరా బచ్కే, స్పైడర్ మ్యాన్, ఎక్రాస్ దిస్పైడర్ వెర్స్‌సినిమాలకు ఈ చిన్న టికెట్ల స్కీమ్‌ను అమలు చేసి మంచి బాక్సాఫీసు ఫలితాలు సాధించింది. దీంతో ఈ చిన్న టికెట్ల స్కీమ్‌ను మొత్తం చిత్ర పరిశ్రమకే వర్తింప చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి.

## ఇది పట్టణ ప్రగతి కాదు.. వాటికి పట్టిన దుర్గతి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పట్టణ ప్రగతి వేదుకలు నిర్వహిస్తుండడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సెటైరికల్ ట్వీట్ చేశారు. వాన వస్తే వరద ఖాయం, రోడ్లపైన మొత్తం ట్రాఫిక్ భయం, హుస్సేన్‌సాగర్ ఇంకా మురికిమయం, మూసినది కాలేదు శుభ్రం. వరంగల్‌కు గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఆగం. స్వచ్ఛత, శుభ్రతకు ఆమడ దూరం, డల్లార్, లండన్ ముచ్చట్లతో అంతా ఆగమాగం. ఇది పట్టణ ప్రగతి కాదు, పట్టణాలకు పట్టిన దుర్గతి అని బండి సంజయ్ ట్వీట్ చేశారు.

## తగ్గనున్న వంట నూనె ధరలు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంట నూనె ధరలు తగ్గుముఖం పట్టాయి. వంట నూనెల విషయంలో ఎక్కువగా దిగుమ తులపైనే ఆధారపడుతున్నందున శుద్ధి చేసిన సోయాబీన్ నూనె, శుద్ధి చేసిన సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాధమిక దిగుమతి సుంకం 5 శాతం మేర తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తద్వారా ఈ రెండు నూనెల ధరలు తగ్గనున్నాయని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటివరకూ 17.5 శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 12.5శాతానికి తగ్గించింది. దిగుమతి సుంకం తగ్గింపు కారణంగా పొద్దు తిరుగుడు నూనె, సోయాబీన్ వంట నూనెల ధరలు తగ్గుతాయని తద్వా రా వినియోగదారులకు తగ్గింపుప్రయోజనం చేకూరుతుందని కేంద్రం వెల్లడించింది.

## ప్లాస్టిక్ టబ్బుల తయారీ కంపెనీలో అగ్నిప్రమాదం

మంటలార్పిన ఫైర్ సిబ్బంది.. రూ.7 లక్షల నష్టం

**ఘట్‌కేసర్, జూన్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలోని ప్లాస్టిక్ కంపెనీలో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. ఎదులాబాద్‌రోడ్డుకు సమీపంలోని పోచమ్మ దేవాలయం ఎదురుగా కూలర్లు, ప్లాస్టిక్ టబ్బులు తయారు చేసే ఎస్‌పీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ప్రమాదం జరిగింది. వేసవి ఎండల వేడిమితో మంటలు కంపెనీ మొత్తానికి వ్యాపించి కూలర్లు, టబ్బులు కాలిపోయాయి. దీంతో స్థానికులు ఫైర్‌కు సమాచారం ఇవ్వగా చర్లపల్లి నుంచి అగ్నిమాపక వాహనం చేరుకొని సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే డైయిలు, ప్లాస్టిక్ సామాగ్రీ అగ్నికి ఆహుతయ్యింది. దీంతో కంపెనీ యాజమాని జిల్లెల జంగారెడ్డి వచ్చి చూసి బోరున విలపించారు. దాదాపు 7 నుంచి 8 లక్షల రుపాయల నష్టం జరిగిందని అధికారులు తనకు న్యాయం చేయాలని బాధిత యాజమాని కోరారు. అగ్నిప్రమాదం విషయం రాత్రి వరకు ఘట్‌కేసర్ పోలీసులకు తెలయకపోవడం గమనార్హం. పోలీస్‌స్టేషన్ ముందు నుంచే ఫైర్ వాహనం ఘటనా స్థలానికి వెళ్లినప్పటికి తమకు ఏలాంటి సమాచారం లేదని పోలీసులు తెలిపారు.

## చైనా అధినేత జిన్‌పింగ్‌తో బిల్‌గేట్స్ భేటీ



**న్యూఢిల్లీ, జూన్16:** ప్రపంచకుబేరుడు బిల్‌గేట్స్‌తో చైనా అధినేత షీజిన్‌పింగ్ భేటీ అయ్యారు. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వ మీడియా సంస్థ సిసిటివి వెల్లడించింది. చాలా కాలం తర్వాత ఓ విదేశీ వ్యాపారవేత్తతో జిన్‌పింగ్ భేటీ కావడం ఇదే తొలిసారి. దాదాపు మూడేళ్ల నుంచి జిన్‌పింగ్ విదేశీ పర్యటనలను నిలిపివేశారు. 2019 తర్వాత బిల్‌గేట్స్ తొలిసారి బీజింగ్‌లో అడుగుపెట్టారు. ఇక బిల్‌గేట్స్, జిన్‌పింగ్ మధ్య సంభాషణ ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా చైనా అధినేత మాట్లాడుతూ ఈ యేడాది నేను బీజింగ్‌లో కలిసిన తొలి అమెరికన్ మిత్రులు మీరే. మేము ఎల్లప్పుడూ అమెరికన్ ప్రజలపై ఆశలు పెట్టుకొంటాం. ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహం కొనసాగుతుందని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. బిల్‌గేట్స్ తన పర్యటనలో భాగంగా గ్లోబల్ హెల్త్ డ్రగ్ డిస్కవరి ఇన్‌స్టిట్యూట్‌లో ప్రపంచ ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాంకేతికత వినియోగంపై ప్రసంగించారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌ను బీజింగ్ స్థానిక ప్రభుత్వ , బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కలిసి సింగ్వా విశ్వవిద్యాలయం సహకారంతో ఏర్పాటు చేశాయి. ఇక్కడ కొత్త ఔషధాలు కనుగొనేందుకు వీలుగా చెరో 50 మిలియన్ డాలర్లు కేటాయించాయి. ఈ నిధులతో మలేరియా, క్షయలతో పోరాడేందుకు చైనాకు సహకరించనున్నారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా పేదలకు సోకే మలేరియా , క్షయ వంటి ప్రాణాంతక వాధ్యులతో పోరాండేందుకు అవసరమైన చికిత్సలను మెరుగుచేస్తారని ఆశిస్తున్నాం అని పేర్కొంది.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ సంక్షిప్త టెండర్ ప్రకటన నం.EE/R&B/MDCL/07/2023-24 తేది: 13.06.2023
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో దిగువ సంతకందారునిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద సిసి రోడ్లు వేయుట, వివిధ ప్రదేశాలలో భవన నిర్మాణాలు, మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు 17 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. (3వ పిలుపు) మరియు 01 పని నిశ్చిత రోడ్ మరమత్తుల ఏర్పాటు (4వ పిలుపు) అదే జిల్లాలో R&B రోడ్ల పై రహదారి భద్రతా ఏర్పాటుల. 01 పని. మొత్తం ECV: రూ. 145.39 లక్షలు. బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 15.06.2023 వరియు ముగింపు తేదీ : 22.06.2023. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా.
DIPR.No.729-DP/CL/Advt/1/2023-24 తేదీ: 16.06.2023


## ఫార్మా కంపెనీకి రూ.87 లక్షల టోకరా

**ముడిసరకు సరఫరా పేరిట మోసం**
**సైబర్ పోలీసులకు చిక్కిన నలుగురు నేరగాళ్లు**



సైబర్ నేరగాళ్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డిసిపి స్నేహామెహ్రా. ఫొటోలో ఎసిపి ప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** అమెరికా ఔషధ కంపెనికి ముడి సరుకు కావాలనే నెపంతో హైదరాబాద్‌కు చెందిన ఓ ఫార్మా కంపెనీ నిర్వాహకుడికి 87.45 లక్షల రూపాయల టోకరా వేసిన నలుగురు కేటుగాళ్లను సైబర్ క్రైం పోలీసులు అ రెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఓ ఫార్మా కంపెనీ నిర్వాహకుడికి గత ఫిబ్రవరి నెలలో మెయిల్ వచ్చింది. ఈ మెయిల్ నైజీరియాకు చెందిన క్రిస్టోఫర్ అనే వ్యక్తి తనను తాను డాక్టర్ ఆర్థర్ విలియమ్స్‌గా చెప్పుకుంటూ తాను అమెరికాలోని లెక్సో ఫార్మా క ంపెనీ ప్రతినిధిగా నమ్మబలికాడు. తమ కంపెనీ తయారు చేసే అనేక రకాల మందులకు ముడి సరుకు భారత్‌లోని కొందరు సరఫరా చేస్తుంటారని, ఇందులో ఓ ముఖ్యమైన సరఫరాదారుడు ఇటీవలే చనిపోయాడని చెప్పాడు. మీ కంపెనీ నుంచి ఈ ముడి సరుకును సరఫరా చేయాలని, ఇందుకు సంబంధించి దండిగా లాభాలు వుంటాయని నమ్మించాడు. తమకు ముడి సరుకు ఇచ్చే వ్యక్తులు ఢిల్లీలో వుంటారని వారిని కలవాలని కోరారు. వారి వద్ద నుంచి మీరు ముడి సరుకు కొంత తక్కువ ధరకు తీ సుకుని వాటి నాణ్యతను పరిశీలించి తమకు అందించాలని అతగాడు కోరాడు. దీంతో హైదరాబాద్‌కు చెందిన ఫార్మా కంపెనీ నిర్వాహకుడు మోసగాడు చెప్పిన మాటలు నమ్మి ఢిల్లీలోని మౌనికా శర్మ అనే మహిళను సంప్రదించగా లక్షా 44 వేల రూపాయలు ఇస్తే తమ కంపెనీ నుంచి కొంత ముడి సరుకు అందజేస్తామని నమ్మించింది. ఈ మాటలను నమ్మిన హైదరాబాద్ ఫార్మా కంపెనీ నిర్వాహకుడు ఆమె కోరినట్లుగానే డబ్బు పంపాడు. దీని తరువాత ఆ మహిళ కొంత ముడిసరుకును పంపింది. ఈ సరుకును ఫార్మా కంపెనీ నిర్వాహకుడు మొదట తనకు మెయిల్ చేసిన మోసగాడికి పంపగా మీరు పంపిన సరుకు మంచిగా వుందని, మరింత పంపాలని కోరాడు. దీ ంతో ఫార్మా కంపెనీ నిర్వాహకుడు మౌనిక శర్మకు ఈసారి ఏకంగా 87 లక్షల 45 వేల రూపాయలు పంపి మరింత సరుకు పంపాలని కోరాడు. దీనికి ముందుగా సరే నన్న మహిళ ఆ తరువాత సెల్‌ఫోన్ స్విచాఫ్ చేసింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన ఫార్మా కంపెనీ నిర్వాహకుడు మే నెల 16వ తేదీన సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు ఈ గోల్‌మాల్ వెనుక నైజీరియన్ ముఠా వుందని తేల్చింది. ఈ ముఠాకు నాయకుడు గా వున్న వాడి పేరు క్రిస్టోఫర్‌గా తేల్చారు. ఇతని ముఠాలో వున్న మరో నైజీరియన్ ముంబాయిలో వుంటున్న విన్సెంట్ ఇబదువెడె (37)తో పాటు ముంబాయికి చెంది న షకీల్ (34), అర్విండ్ మిశ్రా (45), సైఫుల్లాఖాన్ (53)లను అరెస్టు చేశారు. వీరి వద్ద ఒక లాప్‌టాప్‌తో పాటు ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ తరహా మోసాల పట్ల వ్యాపారులతో పాటు అన్నివర్గాల వారు జాగ్రత్తగా వుండాలని డిసిపి కోరారు. ఈ సమావేశంలో సైబర్ క్రైం ఏసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)
- E072300075 - Procurement of Self Contained Self Rescuers- 23.06.2023 - 17:00 Hrs.
- E022300089 - Procurement of Undercarriage sets for RBH Drills against Open tender through tender cum Reverse auction- 27.06.2023 - 17:00 Hrs.
- E212300091 - Procurement of Bentonite Powder (Drilling Grade) on RC basis for two years - 28.06.2023 - 17:00 Hrs.
- E032300088 - Procurement of Laboratory Test kits on RC basis for a period of 2 Years - 30.06.2023 - 17:00 Hrs.
- E052200041 - Procurement of Foundry Items required for Central Workshop, KGM - 01.07.2023 - 17:00 Hrs.
- E022300090 - Procurement of Drill Bits for OC projects under Rate contract for a period of two years against Open Enquiry through tender cum Reverse auction - 03.07.2023 - 17:00Hrs.
- E092300095 - Procurement of Woolen Socks and Nylon socks to SCCL - 03.07.2023-17:00 Hrs.
- E092300096 - Procurement of BLDC Ceiling fans to various areas of SCCL - 03.07.2023 - 17:00 Hrs.
- E082300092 - Procurement of Belzona make products on rate contract for 2 years on specific make basis- 04.07.2023 - 17:00 Hrs.
- E172300047R - Procurement of SEKONIC SR8000 Hybrid Scanner for Scanning of OMR Sheets at Recruitment Cell - 06.07.2023 - 17:00 Hrs.
- E042300094 - Procurement of Tensile Plastic Net 2mm thick for one year against Open enquiry from TS portal through Tender Cum E-Reverse auction-critical mode - 07.07.2023 - 17:00 Hrs.

General Manager (Material Procurement)

NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time
- CW/KGM/e-17/2023-24, Dt: 12.06.2023 - M&R works for Section No.4K/A2 area, i.e., NC Type Quarters at Ganeshpuram area for the year 2023-24, Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State - Rs. 38,23,601.00/- - 20.06.2023- 4.00 P.M.

General Manager (Civil)

PR/2023-24/ADVT/MP/CVL/19
DIPR.No. 3284-PP/CL/Advt/1/2023-24. Dt: 16.06.2023

వార్త

బలవంతుల్ని బలహీనం చేసినా, బలహీనులు బలవంతులు కాలేరు.

-అబ్రహాం లింకన్

# కల్తీని అరికట్టే నాధుడేడి?


ఎటు చూసినా కల్తీ. ఇక్కడా అక్కడా అని కాదు. తాగేనీరులో కల్తీ, పాలలో కల్తీ, తినేపప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలోకల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితినుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. ఇదిఅది అనికాదు. ఎక్కడ చూసినా కల్తీ మయమైపోతున్నది. రానురాను కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా చాపకిందనీరులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కనీసం నియంత్రించేవారు లేకుండాపోవడం అత్యంత దురదృష్టకరం. అసలు కల్తీకి అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి ఒకటి ఉండలేవు, ఉండవుకూడా. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. దీనిని అరికట్టేందుకు పాలకులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. పటిష్టమైన చట్టాలు చేశారు. ఆ చట్టాన్ని అమలు చేసి కల్తీ పెరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి వేల సంఖ్యలో అధికారులమీద అధికారులను నియమించారు. ఆ అధికారులు కానీ, ఈ చట్టాలు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నాయి. ఫలితంగా లక్షలాది మందితీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రుల పాలవుతుండగా అందులో కొందరు శాశ్వత రోగపీడితులు అవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలను కల్తీ బలితీసుకుంటున్నది. ఈ సమస్య ఇంత తీవ్రరూపంలో విలయతాండవం చేస్తున్నాపాలకులుఆవైపు శ్రద్ధ పెట్టడంలేదు. అప్పుడప్పుడు జనం కన్నీళ్లు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి అధికారులుదాడులు చేస్తున్నారే తప్పప్రజల ఆరోగ్యంతో ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించడానికి పటిష్టమైన, నిర్మాణాత్మక చర్యలు చేపట్టి కల్తీ పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా జరగడంలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ సరుకుల అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి మరీ అమ్ముతున్నారు. పోనీ ఎక్కడో మారుమూలప్రాంతాల్లో జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అని తేడాలేకుండా పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు రాజధాని కేంద్రాల్లోనూ ప్రతినిత్యం జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఆర్థికంగా నష్టపోతేపోయారు. కానీ ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. క్షయ, కేన్సర్ లాంటి భయంకరరోగాలకు గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికే అంకితమై కృంగి కృశించి అసువులుబాస్తున్నారు. ఇది రానురాను పెరగడం ఆందోళన కలిగించే అంశం. పసిపిల్లలకు పాలే దివ్యౌషధం. పిల్లలకేకాదు అందరూ ఏదో ఒక రూపంలో పాలను ఉపయోగించుకుంటారు. అలాంటి పాలనుకొందరు వ్యాపారులు పశువుల్లో కృత్రిమంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరమైన ఆక్సీ డోసిన్ ఇంజక్షన్ విచ్చలవిడిగా వాడుతున్నట్లు ఎన్నోసార్లు బయటపడింది. పొరుగు రాష్ట్రాలనుంచి భారీగా తెప్పించి ఒకముఠా పాల ఉత్పత్తి దారులకు సరఫరాచేస్తున్న విషయం ఎన్నోసార్లు పట్టుబ డింది. ఈ ఇంజక్షన్ చేయడంవల్ల పాలు రెట్టింపు అవుతా యని నమ్మబలకడంతో పాల ఉత్పత్తిదారులు కొందరు తమ పశువులకు ఈఇంజక్షన్ ఇస్తున్నారు. కానీ ఆ పాలు తాగితే హార్మోన్ల సమతుల్యం దెబ్బతింటుందని చిన్నవయసులోనే మోకాళ్ల సమస్యలు తదితర శారీరక రుగ్మతలకుగురై అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. హైదరాబాద్‌లో గతవారంలో కల్తీ ఐస్‌క్రీమ్‌లు తయారు చేసేముఠాను పట్టుకున్నారు. నూనె కల్తీగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో. పశుకళేబరాల నుంచి తీసిన నూనె సరఫరా అవుతున్నట్లు అనేకసార్లు బయటపడింది. ఇక మందుల విషయం చెప్పక్కర్లేదు. భారీఎత్తున నాసిరకం, నకిలీ మందులు వినియోగంలో ఉన్నాయి. రోగులకు తెలిసే అవకాశంలేదు. కనుక ఇష్టాను సారంగా చేస్తున్నారు. తాజాగా బుధవారం అధికారులు జరిపిన దాడుల్లో కోటిరూపాయల విలువైన పదివేల కిలోలకుపైగా మందుల తయారీకి ఉపయోగించే కాలపరిమితి చెల్లిన ముడిసరుకును పట్టుబడ్డాయి. గుజరాత్, మహారాష్ట్రల్లోని ఫార్మా పరిశ్రమ నుంచి కాలంచెల్లిన ముడిసరుకును తక్కువ ధరలకు కొనుగోలుచేసి అడ్డదారుల్లో హైదరాబాద్‌కు చేరుస్తున్న వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు. ఇక నిరు పేదల నుంచి కోటీశ్వర్ల వరకు నిత్యం వాడేకాఫీ, టీ పొడుల్లో భారీఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. జీడిమామిడికాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసికలుపుతున్నారు. జీడిమామిడి తోటలువిస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతంలో ఈకల్తీ కార్యక్రమం కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా ఇనుపరజను కూడా కలుపుతున్నారు. అందువల్ల తూకం కూడా బాగాపెరిగే అవకాశంఉంది. ఇవేమీ కొత్తవిషయాలు కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసినదాడుల్లో బయట పడుతూనే ఉన్నాయి. మారుమూల కుగ్రామాల్లో అమ్ముతున్న టీ, కాఫీపొడి గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరంలేదు. ఇలాంటి టీపొడులువాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణసమస్య ప్రారంభమైక్రమంగా అల్సర్‌గామారి తుదిదశలోకేన్సర్‌కు దారితీసే ప్రమాదముందని డాక్టర్లు చెబుతున్నారు. పాలకులతోపాటుస్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కల్తీని నిరోధించేందుకు నడుం కట్టాలి. అయితే అది అంతతేలికైన పనికాదు. అందుకు ఎంతో ఆత్మవిశ్వాసం, చిత్తశుద్ధి, ఒత్తిడిలను తట్టుకునేనేర్పు, బెదిరింపులను లెక్కపెట్టని సాహసం ఉండాలి. అలాంటి వారు ముందుకు వస్తేతప్ప ఈకల్తీని అరికట్టడం సాధ్యంకాదేమో.

పరుల దయ కోరడం అంటే
తన స్వాతంత్ర్యాన్ని
అమ్ముకోవడమే.




గాంధీజీ

సముద్రతీరాన్ని దాటి పోయేవారు
భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని,
తమ అభీష్టాన్ని మాత్రం
మార్చుకోరు.



వాల్టేర్

## ప్రజావాక్కు



### చెట్ల నరికివేత తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యటిస్తున్న ప్రాంతాల్లో అధికార యంత్రాంగం చెట్లను విచక్షణారహితంగా నరికి వేయించడం సరికాదు. గతంలో ఎప్పుడూ ఇలాచెట్లను నరికివేసిన ఉదంతాలు లేవు. అసలు చెట్ల వలన వచ్చే ఇబ్బంది ఏమిటి? అంత భద్రతా సమస్యలు ఉన్నాయనుకుంటే రాష్ట్రసచివాలయం నుంచి బటన్ నొక్కి ప్రజలకు సందేశం ఇవ్వవచ్చు. గత ప్రభుత్వాలు కట్టిన వేదిక, భవనాలే కాకుండా ఆ ప్రభుత్వాలు నాటించిన చెట్లనుకూడా విచక్షణారహితంగా నరికివేసే అధికారం ఎవరిచ్చారు? పాలకులకు కనీసం చెట్లవిలువ కూడా తెలియదనుకోవాలా! రాష్ట్ర గవర్నర్‌గారు ఈ చెట్లనరికివేతపై జోక్యం చేసుకొని నరికివేత లేకుండాచూడాలి. జాతీయ హరిత ట్రిబ్యునల్ సుమోటోగా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

-గద్దిపాటి శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

### మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగికదాడులు, కిడ్‌నాప్‌లు, యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకు చెందిన మహిళలు ఎన్నో అవమానాలకు గురవుతున్నారు. అధికార పార్టీకే చెందిన దళిత, గిరిజన మహిళా సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు వివక్షకు గురవుతుండడం పెత్తందారుల పాలనకు అద్దంపడుతున్నది. మరోవైపు తగినంతమంది పోలీసు సిబ్బంది లేక నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది. ఈవైఫల్యాలపై ఎవరైనా ప్రశ్నిస్తే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ అరాచక, అసమర్థపాలన ప్రజాకంటకంగా మారింది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరకట్న వధ

ప్రజలకు సేవలు అందించడంలో కేరళ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందే ఉంటుంది. నేరాలు తిరస్కరింపబడతాయి. లేదా శిక్షింపబడతాయి. కాని చిత్రం ఏమిటంటే వరకట్నంచట్టపరంగా నేరమే అయినప్పటికి సమాజం దానిని సమర్థిస్తూ ఎంతోగౌరవాన్ని కట్టబెడుతోంది. అయితే కేరళ ప్రభుత్వం నూతనంగా ఒక కొత్త నిబంధన తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా కట్నం తీసుకోలేదని ధృవపరుస్తూ తెలియచేసే నోడౌరీ డిక్లరేషన్‌ను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది. అంతేకాదు ఆ ఉద్యోగి కుటుంబ సభ్యులు కూడా బాధ్యత వహిస్తూ దానిపై సంతకం చేయాలి.

-బి.ఎస్.సత్యనారాయణ, హైదరాబాద్

### అందరూ నష్టపోయారు!

జగన్ పాలనలో సొంత సామాజిక వర్గానికి తప్ప అందరికీ అన్యాయమే జరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అనడం సరికాదు. సొంత సామాజిక వర్గంలో కూడా కొద్దిమంది భజన పరులు ఊడిగం చేసేవారికే లబ్ధి చేకూరింది. రెడ్డి సామాజిక వర్గంలోసింహభాగం రైతులే. ఆ కులం, ఈ కులం అని లేకుండా మొత్తం రైతాంగం ఘోరంగా నష్టపోయింది. కొద్దిమందికి ఎరవేసి సామాజికవర్గం మొత్తాన్ని భ్రమల్లో ఉంచారు. అలాగే అధిక పన్నుల భారం అన్ని సామాజిక వర్గాలపైన పడింది. ఈ అసమర్థ, అరాచక, అవినీతి పాలనలో అందరూ బాధితులే. నేతలు కుల భావజాలం వీడి వాస్తవాలు ప్రజలకు చెప్పాలి. ఏ పార్టీ అయినా సమాజ శ్రేయస్సు ముఖ్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### గోప్యతా వాక్కు?

ప్రజలకు కరోనా టీకా అందించడానికి ఉపయోగించిన కొవిన్ యాప్‌నుండి వ్యక్తుల వివరాలన్నీ లీక్‌అయి టెలిగ్రామ్ యాప్‌లో ప్రత్యక్షమయ్యాయన్నది నడుస్తోన్న వివాదం. అధికారిక ఖాతా నుండే ఇలా వివరాలు బజారులోకి ప్రవహిస్తే సమాచార గోప్యతకు, డాటా రక్షణకు పూచీ ఏమిటన్నది అందరి ఆందోళన. అలా కోవిన్ ద్వారా లీక్ కాలేదు. ఆ వివరాలన్నీ ముందే లీక్ అయి ఉండొచ్చన్నది ప్రభుత్వ వివరణ. ఎలా అయినా సరే ఒకటి మాత్రం నిజం. ప్రస్తుత అంతర్జాతీయ యుగంలో సైబర్ స్పేస్‌లో డాటాకి ఎలాంటి భద్రత లేదు. ఒక ఫ్లాట్‌ఫామ్ కాకపోతే మరొకటి. ప్రభుత్వానిది కాకపోతే ప్రైవేట్‌ది. ఎలాగోలా వ్యక్తిగత సమాచారం అన్నది రక్షణ, భద్రత లేనిది. ఒకసారి సైబర్ స్పేస్‌లోకి వెళ్లిన సమాచారం వీధిలో ఉన్నట్లే. అయితే అలా జరగకుండా ఉండటానికి ప్రభుత్వం చేయవలసినదంతా చేయాలి. అనుమతి లేకుండా, ఒకరి సమాచారం వీధిలో పెడితే బాధ్యుల్ని శిక్షించాలి. నియమాలు కఠినతరం చేయాలి. ఆ దిశగా ప్రయత్నాలు వేగంగా జరగడం లేదన్నదే ఆందోళన.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కుల సంఘాలు వద్దు

ఇటీవల మనదేశంలో కుల సంఘాలు ఎక్కువైపోయినాయి. కొన్ని రాజకీయ పార్టీలువీటికి వంతపాడుతున్నారు. కులం కూడుపెట్టదు, మతం మంచినీళ్లు పోయదు. అనే సామెత మనం గుర్తుంచుకోవాలి. మనదేశంలో అన్నికులాలు, మతాలు సమానమే. ఒకరినొకరు సహకరించుకోవాలి. అంతేకాని ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే కొన్ని రాజకీయ పార్టీలు కొంతమంది వ్యక్తులున్నారు. వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముంచుకొస్తున్న 'మత్తు' ముప్పు!

*ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసు దర్యాప్తులోనే బయటపడింది. ఇక ఈ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. మొన్న ఆ మధ్య తమిళనాడులో మత్తులో తన ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికి చంపిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో రేవ్‌పార్టీల్లో యువతీయువకులు ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులోనే బయటపడుతున్నాయి. యువత భవిష్యత్తును, ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతోకాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన సమయమిది. ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలనలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.*

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తున్నదని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పదేపదే చెప్తున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగా తెలుసు. కానీ ఆ రక్కసిని పారద్రోలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. ఆధునాతనమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలను సాధిస్తున్న మానవుడు ఈ మత్తురక్కసి పోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచమంతా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. తాజాగా హైదరాబాద్‌లో తెలుగు సినిమా నిర్మాత ఒకరు ఈ మత్తు మందులు అమ్ముతూ పోలీసులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆయన వద్ద నుంచి లక్షలాది విలువ చేసే కొకైన్, మరో రెండు లక్షల నగదు, బెంజ్‌కారు, నాలుగు సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సినీ, హోటల్ వ్యాపార రంగాల్లో నష్టం రావడంతో దాన్ని పూడ్చుకునేందుకు మత్తువ్యాపారంలోకి దిగినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఆయనకు ఎవరెవరితో సంబంధాలున్నాయి? ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడు? తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించడంతో సినీవర్గాల్లో సంచలనం రేపుతున్నది. హైదరాబాద్‌లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ మత్తు పదార్థాలు రోజూ ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. గత యేడాది చెన్నైలో 160 కోట్ల విలువైన మత్తుమందులు ఒకేసారి పట్టుబడగా, అంతకుముందు గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో 21వేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడింది. ఈ రోజు, ఆ రోజు అని కాదు ప్రతిరోజూ వేలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. మరోకపక్క నగరాల శివారుల్లో మత్తుపదార్థాల తయారీకి ఏకంగా కర్మాగారాలను ఏర్పర్చుకుంటున్నారు. ఈ మత్తువ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతర్జాతీయంగా ఒక్క హెరాయిన్ వాడకమే పదిహేనువందల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి యాభై లక్షల మందివరకు యువతీయువకులు మత్తుపదార్థాలకు అలవాటుపడినట్లు గత యేడాది కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కోర్టుఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు పదహారు కోట్ల మంది మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో మూడు కోట్లవరకు డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని ఆ నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. మారుతున్న జీవన విధానం, అధికమొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కాకేంద్రాలు, మరికొన్ని వ్యాయామశాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలుకొని విద్యాలయాలు, ప్రయాణప్రాంగణాలు, నగరాల పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. దేశంలో సరఫరా, వినియోగం అవుతున్న మత్తుమందుల్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టుబడిన కేసుల్లో తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టుబడి జైళ్లకు వెళ్లివచ్చినవారు సైతం మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈ మత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులు లేకుండా పోయాయి. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి నిందితులకు శిక్ష వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది. దర్యాప్తులో లోపాల కారణంగా

## ఒక్క మాట

నిందితులకు శిక్షపడడం లేదు. కేసులు నమోదు చేసినప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ, న్యాయస్థానం ముందు రుజువు చేయడంలోనూ అధికారుల్లో ఉండడం లేదనే వాదనను తోసిపుచ్చలేం. 2021లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోఫిక్ సబ్‌స్టాండ్ యాక్ట్ కింద 457 కేసులు నమోదు చేసి 723 మంది అరెస్టు చేస్తే ఒక్క కేసుల్లో కూడా కఠినమైన శిక్షలు పడలేదని చెప్పొచ్చు. డ్రగ్స్‌కు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలంటే చార్జ్‌షీట్ పకడ్బందీగా ఉండాలి. న్యాయస్థానాల ఎదుట నిరూపించగలిగే సాక్ష్యాలు సేకరించాలి. అందులో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. యువతను నిర్వీర్యంచేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీ వ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. వియత్నాం, ఇరాన్, సౌదీ అరేబియా, థాయిలాండ్, ఇండోనేషియా, ఉత్తరకొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పిన్స్‌లో అయితే ఆ పాలకులు మరోఅడుగు ముందుకు వేసి ఈ మత్తు మందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపారు. అమెరికా లాంటి దేశాల్లో మత్తుమందుల వ్యాపారం, వినియోగం నియంత్రించేందుకు యేటావేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. చట్టాల్లో కొంత లోపంఉన్న మాటవాస్తవమే కావొచ్చు. కానీ ఉన్న చట్టాలను కూడా సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు. ఫలితంగా ఈ మత్తువ్యాపారం అంతకంతకు పెరుగుతున్నది. గతంలో కూడా హైదరాబాద్‌లో ఒక పెద్ద రాకెట్ బయటపడింది. అప్పటి పోలీసు కమిషనర్ పత్రికా విలేకరుల సమావేశం పెట్టి కొందరిని అరెస్టు చేశామని, మరికొందరి పేర్లు తమవద్ద ఉన్నాయని దర్యాప్తు చేసి ఆధారాలు లభిస్తే వారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ప్రకటిం చారు. ఆనాడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరి గాయి. కానీ తర్వాత ఆ కేసుఏమైందో ఇప్పటికీ వెలుగుచూడ లేదనే చెప్పొచ్చు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత డ్రగ్స్‌వ్యాపా రంలో పలువురు సినీ ప్రముఖుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. వారిని పిలిపించి విచారణ చేశారు. ఆ విచారణ సమయంలో కూడా పెద్దఎత్తున ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆ కేసును అటకెక్కించారనే చెప్పొచ్చు. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ చిత్తశుద్ధి ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇక గంజాయి సాగు అంతకంతకు విస్తరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని పాడేరు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో గంజాయిసాగు అవుతున్నట్లు సమాచారం. మొత్తంమీద మాదక ద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతా ఇంతా కాదు. దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు చితికిపోతున్నాయి. అనేక ప్రమాదాలకు, నేరాలకు ఇవి కారణమవుతున్నాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసు దర్యాప్తులోనే బయటపడింది. ఇక ఈ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. మొన్న ఆ మధ్య తమిళనాడులో మత్తులో తన ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికి చంపిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో రేవ్‌పార్టీల్లో యువతీయువకులు ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులోనే బయటపడుతున్నాయి. యువత భవిష్యత్తును, ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతోకాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన సమయమిది. ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలనలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు. ●

# అభివృద్ధి రేటులో భారత్ ముందంజ

డా.మధుపాళి

ప్రపంచదేశాలు పలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. కొవిడ్-19 మహావిపత్తు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అధిక ద్రవ్యోల్బణం, పలుదేశాల్లో రాజకీయ అస్థిరత, సరఫరా శృంఖలంలో ఆటంకాలు, వాతావరణ ప్రతికూల విపత్తులు లాంటి కారణాలతో ప్రపంచ ఆర్థిక వృద్ధిరేటు 3.4శాతం (2022) నుంచి 2.8 శాతానికి (2023) పడిపోయింది వస్తు వర్తకం 2.7 శాతం నుంచి 1.7 శాతానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచ దేశాలన్ని ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న సమయంలో ఇండియా మాత్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని వివరాలు వెల్లడిస్తున్నాయి. ఆసియా ఖండంలోనే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. 2021లో ఎఫ్‌డిఐలను ఆకర్షించడంలో ప్రపంచ దేశాల్లో ఇండియా 7వస్థానాన్ని ఆక్రమించింది. అభివృద్ధి చెందుతున్న ఆసియా దేశాల్లో 50 శాతం ఆర్‌అండ్‌డి రంగంలో ఎఫ్‌డఐలు ఇండియాకు చేరుతున్నట్లు వివరాలు తెలుపుతున్నాయి. ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన లాజిస్టిక్స్ పనితీరు సూచిక 2023 ప్రకారం 139 దేశాల జాబితాలో భారత్ స్థానం 44 నుంచి ఆరు స్థానాలు మెరుగుపరుచుకొని 2023లో 38వ స్థానానికి ఎగబాకడం శుభసూచకంగా కనిపిస్తున్నది. భారత ప్రభుత్వం చేపట్టిన జిఎస్టీ, పిఎల్ఐ, అక్టోబర్ 2021లో చేపట్టిన పిఎమ్ గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌ల ద్వారా తగ్గిన లాజిస్టిక్స్ ఖర్చులు లాంటి పలు సంస్కరణలు కారణంగా వృద్ధిరేటులో భారతం వేగంగా ఫలితాలను రాబట్టగలుగుతున్నది. భారత్ ముందుచూపు కారణంగా ఈ-కామర్స్ పట్టణీకరణ, శక్తి ప్రాధాన్యాలు, మందగించిన సరఫరా శృంఖల వ్యవస్థల లాంటి ప్రతికూలతలను కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పిఎమ్ గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌తోపాటు ఎన్



ఎల్‌పిలను ప్రవేశపెట్టడం, సత్ఫలితాలను ఇస్తున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్ఎల్‌పి ద్వారా హరిత ఇంధనాల వినియోగంతో కార్బన్ ఉద్గారకాలను తగ్గించే శక్తి సమర్థవంతమైన రవాణా వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతున్నది. వ్యాపార సంబంధ మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ఓడరేవులను అనుసంధానం చేయగలిగిందని స్పష్టం అవుతున్నది. 2030 నాటికి భారత ఎగుమతుల లక్ష్యం రెండు ట్రిలియన్ డాలర్లు చేయడానికి ఆస్ట్రేలియా, యూకె, కెనడా, యూరోపియన్ యూనియన్, మారిషస్, యూఏఈ లాంటి దేశాలతో పటిష్ట వ్యాపార ఒప్పందాలను చేసుకోవడం హర్షదాయకం. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచ దేశాల ప్రభావంతో ఇండియాలో కూడా యువ భారతానికి ఉద్యోగాల కల్పన, పేదరిక కట్టడి, అసమానతల వలయాలు, మనదేశ ఎదుగుదలకు ప్రతిబంధకాలుగా నిలుస్తున్న విషయం మనకు తెలుసు. ఫారిన్ ట్రేడ్ ప్రొటోకాల్ వివరాల ప్రకారం ఇండియాలో ముఖ్య ఆర్థిక ప్రగతి చూపే 39 మహానగరాల జాబితాలోకి 2023లో మరో 4 మహానగరాలు చేరడం కూడా భారత ఆర్థిక వ్యవస్థకేకాకుండా ఎగుమతులు దిగుమతుల కేంద్రాలుగా నిలుస్తూ ఊతం ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రాల్లో స్థాపించబడిన ఎంఎస్ఎంఈలను ప్రపంచ వ్యాల్యూ చైన్‌లకు అనుసంధానం చేసే మహాయజ్ఞం కూడా కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. భారత దేశంలోని విద్యావేత్తలు, ప్రభుత్వ యంత్రాంగాలు, ప్రైవేట్ సెక్టార్ల సమన్వయంతో వివిధ రంగాల డాటాను సేకరిస్తూ, విశ్లేషిస్తూ, విదేశీ పెట్టుబడిదారులకు నమ్మకం కలిగిస్తూ మన ఎగుమతులను పెంచుకుంటూ విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తూ అప్రతిహతంగా భారత ప్రగతి రథం వెలుగులు జిమ్ముతూ ప్రపంచ అగ్రదేశాలకు దీటుగా అభివృద్ధిని వేగిరపరచాలని కోరుకుందాం. రాబోయే రోజుల్లో మన దేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుకోవాలని, దానికి అనుగుణంగా వడివడిగా అడుగులు పడాలని మనస్ఫూర్తిగా ఆశిద్దాం. ●

# భూ పరిరక్షణ అందరి బాధ్యత!

సంపతి రమేష్ మహారాజ్

భూమి అనేది పరిమిత సహజ వనరు. ఇది మానవుని సామాజిక, ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత ఆధారభూతమైనది. భూ ఉపరితలంపై సహజ పోషక విలువతో కూడిన నేలలు సహజ ఉద్భిజ్జసంపదకు, వ్యవసాయానికి, ఆవరణ వ్యవస్థకు ఎంతగానో తోడ్పడతాయి. భూగోళం 29శాతం భూమిని ఆక్రమించి సకల జీవజాతులకు, ఆవాసాన్ని, ఆహారాన్ని అందించి మానవ నాగరికతకు నాంది పలికింది. ప్రస్తుతం అభివృద్ధి పేరుతో జరుగుతున్న మానవ కార్యకలాపాలు, పర్యావరణ మార్పులు భూమి జీవ సంబంధమైన సామర్థ్యాన్ని నాశనం చేస్తున్నాయి. తద్వారా భూమి ఎడారిగా రూపాంతరం చెంది కరవునకు దారితీయడం జరుగుతుంది. అనగా భూమి క్షీణత రూపమే ఎడారీకరణగా పేర్కొనడం జరుగుతుంది. దీనిని ఎదుర్కోవడానికి అంతర్జాతీయ ప్రయత్నాలపై ప్రజలకు అవగాహన కలిగించి వారి వైఖరిలో మార్పు తీసుకురావడానికి 1995వ సంవత్సరం ఐక్యరాజ్యసమితి ఎడారీకరణ, కరవు పోరు దినోత్సవానికి శ్రీకారం చుట్టింది. ఈ సంవత్సరం 'ఆమె భూమి ఆమె హక్కు' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. మహిళలు భూమి ఆరోగ్యంపై కీలక భూమిక పోషిస్తారు. అయినప్పటికీ వారు దానిపై నియంత్రణ అధికారం కలిగి ఉండరు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో, మహిళలు, భూమి హక్కులను పొందడంలో ప్రధాన అడ్డంకులను ఎదుర్కొంటారు. భూమి, అనుబంధ ఆస్తులలో మహిళలకు సమాన ప్రాప్తిలో పెట్టుబడి పెట్టడం అనేది వారి భవిష్యత్తు, మానవాళి భవిష్యత్తుపై ప్రత్యక్ష పెట్టుబడి అని చెప్పవచ్చు. కావున ప్రపంచ భూ పునరుద్ధరణ, కరవు తట్టుకునే ప్రయత్నాలలో మహిళలు, బాలికలను ముందంజలో ఉంచాల్సిన సమయం ఇది. 2023 ఎడారీకరణ కరవు దినోత్సవం కోసం ప్రపంచ దృష్టి మహిళల భూమి హక్కులపై ఆధారపడి ఉంది. 2030 నాటికి లింగ సమానత్వం, భూమి క్షీణత తటస్థత తీసుకురావాల్సిన అవసరం ఉందని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్పష్టం చేస్తున్నాయి. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కంబాట్ డెసర్టిఫికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం మహిళలు, బాలికలపై ఎడారీకరణ, భూమి క్షీణత, కరవు అసమాన ప్రభావం, భూ సమస్యలపై నిర్ణయం తీసుకోవడంలో వారు ఎదుర్కొంటున్న అడ్డంకుల గురించి అవగాహన కల్పించనుంది. ప్రపంచవ్యాప్తంగా మహిళలు బాలికలకు భూమి హక్కులను కల్పించడానికి కృషి చేయడం జరుగుతుంది. యుఎన్‌సిసిడి అధ్యయనం ప్రకారం ఎడారీకరణ భూమి క్షీణత, స్త్రీలు, పురుషులపై కరవు విభిన్న ప్రభావాలు, లింగసమానత్వం ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో అసంపూర్తి మిగిలిపోయింది. నేడు ప్రపంచ వ్యవసాయ శ్రామికశక్తిలో దాదాపు సగంమంది మహిళలుఉన్నారు. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు భూస్వాముల్లో ఒకరి కంటే తక్కువ మంది మహిళలు ఉన్నారు. ఆచార, మత, లేదా సాంప్రదాయ చట్టాల ప్రకారం 100కిపైగా దేశాల్లో తమ భర్త ఆస్తిని వారసత్వంగా పొందేందుకు మహిళల హక్కులు నిరాకరించబడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఇప్పటికే ప్రతి రోజు సమిష్టిగా 20 లక్షల గంటలపాటు నీటిని సేకరిస్తున్నారు. యుఎన్‌సిసిడి పురోగతికి కీలకమైన ఉత్ప్రేరకమైన లింగ సమానత్వాన్ని స్థిరంగా ఉంచడంలో దీనికి సుదీర్ఘ చరిత్రను ఉంది. 2017లో జెండర్ యాక్షన్ ప్లాన్‌ను ఆమోదించడం ద్వారా కన్వెన్షన్‌లోని ప్రపంచ దేశాలు భూ పునరుద్ధరణ, స్థిరమైన భూ నిర్వహణలో మహిళల నిర్దిష్ట పాత్రను, అలాగే కన్వెన్షన్ లక్ష్యాలను సాధించడానికి మార్గదర్శక సూత్రంగా లింగ సమానత్వం ప్రాముఖ్యతను అంగీకరించాయి. మానవ జనిత కారణాలైన జనాభా విస్ఫోటం, పశువుల జనాభా పెరుగుదల వ్యవసాయ కార్యక్రమాలు, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, గనుల తవ్వకం అటవీ నిర్మూలన వాతావరణ మార్పులు నేలపై ఒత్తిడి పెంచుతున్నాయి. అదే విధంగా ప్రకృతి విపత్తులతోపాటు గాలి, నీటి క్రమక్షయం వలన నేల నిస్సారంగా మారి ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇది అంతిమంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, పర్యావరణ సమస్యలకు దారితీయడం జరుగుతుంది. ఇటీవల మన దేశంలోని కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కరవు, పేదరికం, నిరుద్యోగం లాంటి సామాజిక సమస్యల వలన చోటు చేసుకున్న అంతర్గత వలస కార్మికుల దీనావస్థనే దీనికి నిదర్శనం. వ్యవసాయం, అటవీ ఇతర భూ వినియోగం ద్వారా నాలుగింట ఒకవంతు హరిత గృహవాయులు విడుదలవుతున్నాయని, దానిలో ఎనిమిది శాతం దుస్తులు, పాదరక్షల ఉత్పత్తి కారణమవుతున్నాయని పేర్కొన్నది. ఈ సంఖ్య 2030నాటికి దాదాపు 50 శాతం పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేయడం జరిగింది. గత కొంత కాలంగా భారతదేశంలో కొంతవరకు సరైన నీటి నిర్వహణ చర్యలు చేపట్టినప్పటికీ అశాస్త్రీయమైన భూ వినియోగ రీతి వలన మృత్తికలు నిస్సారంగా మారుతున్నాయి. తద్వారా సారవంతమైన భూమి ఎడారిగా మారి వ్యవసాయ సంక్షోభానికి దారితీయడం జరుగుతుంది. ప్రస్తుతం భారతదేశ గ్రామీణ వ్యవసాయ ఆర్థికవ్యవస్థకు ఎడారీకరణ అతిపెద్ద సవాలుగా నిలుస్తుంది. ఇస్రో ప్రచురించిన ఎడారీకరణ భూమి క్షీణత అట్లాస్ అనే పత్రం ఇటీవలి సంవత్సరాలలో భూమిక్షీణత, ఎడారీకరణకు గురైందని తెలుపుతుంది. ప్రపంచ స్థాయిలో పర్యావరణ మార్పు, ఎడారీకరణ, జీవవైవిధ్య క్షీణతను అధిగమించడానికి ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో జరిగిన1992 బ్రెజిల్‌లో ధరిత్రి సదస్సు వేదికైంది. ఈ సదస్సులో ఎడారీకరణ నియంత్రణకై ప్రత్యేకంగా తీర్మానించిన అంతర్జాతీయ ఒప్పందానికి అనుగుణంగా భారత దేశం అనేక చర్యలు చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా సమీకృత బంజరు భూముల అభివృద్ధి పథకం, ఎడారి అభివృద్ధి కార్యక్రమం, వాటర్ షెడ్ కార్యక్రమాలు అమలు చేయడం జరిగినది. ప్రస్తుతం వాటి స్థానంలో అమలవుతున్న ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాలు భూ వనరుల పునరుద్ధరణకు సంబంధించినవే. భూవనరుల్లో మహిళ లకు సగభాగం భాగస్వామ్యం ఇవ్వాలి. అప్పుడే భూమిని మాతగా కొలుస్తున్న మానవ సమాజానికి అర్థం ఉంటుంది. ●

# కేంద్రమంత్రి ఇంటిపై పెట్రోల్ బాంబులతో దాడి

**ఇంఫాల్, జూన్ 16:** ఈశాన్య రాష్ట్రమైన మణిపుర్‌లో హింసాకాండ ఇంకా కొనసాగుతోంది. రెండువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు నేటికి చల్లారడం లేదు. నెల రోజులు దాటినా రాష్ట్రంలో పరిస్థితులు ఇంకా అదుపులోకి రాలేదు. తాజాగా వెయ్యి మందికిపైగా నిరసనకారులు ఇంఫాల్‌లోని కేంద్ర మంత్రి ఆర్కే రంజన్‌సింగ్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. దాడి సమయంలో గుంపుగా ఎగబడిన జనం మంత్రి ఇంటిపై పెట్రోల్ బాంబులు విసిరినట్లు ఆయన నివాస భద్రతా సిబ్బంది వెల్లడించారు. అయితే ఘటన జరిగిన సమయంలో మంత్రి ఇంఫాల్‌లోని ఇంట్లో లేరని మణిపుర్ అధికారులు తెలిపారు. ఇంఫాల్‌లో కర్ఫ్యూ ఉన్నప్పటికీ, ఆందోళనకారులు కొంగ్బాలోని మంత్రి ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో మంత్రి నివాసంలో తొమ్మిది మంది ఎస్కార్ట్ సిబ్బంది, ఐదుగురు సెక్యూరిటీ గార్డ్స్, ఎనిమిది మంది అడిషనల్ గార్డ్స్ విధుల్లో ఉన్నారని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. కాగా భారీగా నిరసనకారులు దూసుకు రావడంతో వారిని అడ్డుకోలేకపోయామని ఎస్కార్ట్ కమాండర్ ఎల్ దినేశ్వర్ సింగ్ వెల్లడించారు. మంత్రి ఇంటి ముందు, వెనక అన్ని వైపుల నుంచి బాంబులు విసరడంతో పరిస్థితిని నియంత్రించలేక పోయామని పేర్కొన్నారు. ముకదాడి చేసిన వారిలో దాదాపు 1,200 మంది ఉన్నారని తెలిపారు. కాగా రంజన్ సింగ్ ఇంటిపై దాడి జరగడం ఇది రెండోసారి. మే నెలలో కూడా ఇంటిపై దాడికి యత్నం జరగ్గా, భద్రతా సిబ్బంది గాల్లోకి కాల్పులు జరిపి నిరసనకారులను చెదరగొట్టారు. ఇక ఆర్కే రంజన్ సింగ్‌ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో విదేశీ వ్యవహారాలు, విద్యాశాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. అయితే ఇంటిపై దాడి జరిగిన సమయంలో ఆయన అధికారిక పనిపై కేరళలో ఉన్నట్లు మంత్రి రంజన్ సింగ్ చెప్పారు. తన ఇల్లు పెట్రోల్ బాంబుల దాడిలో దెబ్బతిందని తెలిపారు. మణిపుర్‌లో శాంతి స్థాపనకు అందరూ కలిసి రావాలని కేంద్రమంత్రి కోరారు. కాగా రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు ఆయన మెయిటీ, కుకీ వర్గానికి చెందిన ప్రముఖులతో చర్చలు జరిపారు. అలాగే హింసకు ప్రేరేపిస్తోన్న స్థానిక నేతలను గుర్తించి, చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీకి కూడా లేఖ రాశారు.



# మహాఘట్‌బంధన్‌పై మాజీ సీఎం గూఢచర్యం

## బీహార్ సీఎం నితీష్‌కుమార్ ధ్వజం



**పాట్నా, జూన్ 16:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి జితన్‌రామ్ మాంఝి మహాఘటబంధన్ మిత్రపక్షాలపై గూఢచర్యం చేస్తున్నారని బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆరోపించారు. బిజెపికి లబ్ధిచేసేందుకుగాను ఇలా దొంగచాటు నిఘా వ్యవహారాలకు పాల్పడుతున్నట్లు నితీష్‌కమార్ ధ్వజమెత్తారు. ఆతని కుమారుడు తమనుంచి వెళ్లిపోవడం కూడా తమకు లాభదాయకం అవుతున్నదని అన్నారు. ఈనెల 23వ తేదీ నిర్వహించే విపక్ష పార్టీలకూటమి సమావేశానికి వస్తామని ముందుగానే మాజీ సిఎం మాంఝి తెలిపారు. అయితే సమావేశం రహస్యాలను బిజెపికి లీక్‌చేసేందుకే మాంజి వస్తున్నారన్నారు. బిజెపి నాయకులతో ఆయన నిరంతరం టచ్‌లోనే ఉన్నారని ఈనెల 23వ తేదీ విపక్ష పార్టీల సమావేశంలో పాల్గొనడానికి ఆయన చూపిస్తున్న అత్యుత్సాహం అందుకోసమేనని ఆయన అన్నారు. అందువల్లనే జెడియుతో హిందూస్థాన్ ఆవామీమోర్చాను జెడియులో విలీనంచేయాలని కోరామని, అలాకాని పక్షంలో మహా కూటమి నుంచి వెళ్లిపోవాలని కూడా సూచించినట్లు నితీష్‌కుమార్ తెలిపారు. ఇపుడు ఆయన తమను వీడివెళ్లిపోవడం కూడా తమకు ఎంతోమేలుచేసిందన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో జెడియు ఎమ్మెల్యేగా సోన్‌బ్రార్సా అసెంబ్లీ స్థానంనుంచి ఎన్నికైన రత్నేష్ సదా ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయన మాంఝిపై ధ్వజమెత్తారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రత్నేష్ ఎలుకలు పట్టే కులానికి చెందిన నాయకుడు. బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఆయనతో ప్రమాణంచేయించారు. మాంఝి కుమారుడు సంతోష్‌కుమార్ సుమన్ మాంఝి ఇటీవలే రాష్ట్ర కేబినెట్ పదవినుంచి రాజీనామాచేసారు. పార్టీ విలీనాన్ని వ్యతిరేకిస్తూ తాను రాజీనామాచేసినట్లు తెలిపారు. నితీష్‌కుమార్ మాట్లాడుతూ జెడియు మాంఝికి ఎంతోచేసిందని, ఆయన పార్టీకి జెడియు కోటాలోనే మంత్రిపదవిని కేటాయించామని ఇంతచేసినా కూడా ఆతను బిజెపి నాయకులతో టచ్‌లోకి వెళ్లాడని అందువల్లనే కూటమినుంచి వెళ్లిపోవాల్సిందేనని సూచించామన్నారు. ముందస్తు ఎన్నికలు కచ్చితంగా వస్తాయని, అన్ని విపక్ష పార్టీలు సిద్ధం కావాలని, బిజెపిని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓడించే లక్ష్యంతోనే ప్రతిపక్ష పార్టీలు సమైక్యతను ప్రదర్శించాల్సి ఉందని నితీష్‌కుమార్ అన్నారు. ఈనెల 23వ తేదీ సమావేశంలో ఈ వివరాలను చర్చిస్తామని తెలిపారు.



# లైంగిక వేధింపుల కేసులో మాజీ డిజిపికి సంకెళ్లు!

**చెన్నై,జూన్ 16:** పోలీస్ శాఖలో ఒక మహిళా అధికారిని లైంగిక వేధింపులకు గురిచేసినందుకుగాను తమిళనాడులోని పోలీస్‌శాఖ మాజీ డిజిపి రాజేష్ దాస్‌కు చెన్నై కోర్టు మూడేళ్ల కఠిన కారాగారశిక్ష విధించింది. విల్లుపురంలోని న్యాయస్థానం అప్పటికే సస్పెండ్ అయిన ఈ అధికారి ఒక మహిళా అధికారిని లైంగికవేధింపులకు గురిచేసారని నమోదుచేసిన అభియోగాలు రుజువయ్యాయి. పదివేల రూపాయల జరిమానా విధించింది. అయితే 30 రోజులవరకూ కోర్టు బెయిల్ మంజూరుచేసింది. అప్పీలకు అవకాశం కల్పించింది. మహిళా ఐపిఎస్ అధికారి సీనియర్ అధికారులవద్ద 2021 ఫిబ్రవరిలో ఫిర్యాదుచేసింది. ఐపిఎస్ రవిదాస్ తనపై లైంగికంగా అసభ్యంగా ప్రవర్తించారని, విధులపై ఇద్దరూ కలిసి ప్రయాణిస్తున్న సమయంలోను, పెట్రోల్ డ్యూటీలోను ఇదేవిధంగా వ్యవహరించారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి పళనిస్వామి సెక్యూరిటీ విధుల్లోకూడా తనపట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించింది. అప్పటి ఎఐఎడిఎంకె ప్రభుత్వం రవిదాస్‌ను సస్పెండ్‌చేసి ఆరుగురు సభ్యులున్న కమిటీని విచారణకు నియమించింది. ప్రాసిక్యూషన్ మొత్తం 68 మంది వ్యక్తుల వాంగ్మూలాలను నమోదుచేసింది. వారిలో పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు.

# ఒడిశా రైలు ప్రమాద బాధితులకు

## రూ.10 కోట్ల విరాళం

**జైలు నుంచి లేఖ పంపిన ఆర్థిక మోసగాడు సుకేశ్ చంద్రశేఖర్**



**న్యూఢిల్లీ, జూన్16:** రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఈ ఆర్థిక మోసగాడు సుకేశ్ చంద్రశేఖర్ రైల్వే శాఖకు ఓ లేఖ పంపాడు. ఇటీవల ఒడిశాలో చోటుచేసుకున్న ఘోర రైలు దుర్ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.10 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు సుకేశ్ ముందుకొచ్చాడు. ఆ విరాళాన్ని అంగీకరించాలని రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కోరాడు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న సుకేశ్ అక్కడి నుండే ఈ లేఖ పంపినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. చట్టబద్ధమైన మార్గాల్లో సంపాదించిన సొమ్ములో నుంచే ఈ డబ్బును పంపిస్తున్నట్లు అతడు ఈ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు తాను ఆదాయపు పన్ను కూడా చెల్లించినట్లు తెలిపాడు. ఈ విరాళాన్ని స్వీకరించాలని రైల్వే మంత్రిని సుకేశ్ అభ్యర్థించాడు. విరాళాన్ని పంపేందుకు సంబంధిత విభాగ వివరాలను పంపాలని కోరాడు. తక్షణమే డిమాండ్ డ్రాఫ్ట్‌ను తయారుచేసి రూ.10 కోట్ల విరాళాన్ని పంపిస్తానని తెలిపాడు. ఆ డబ్బుకు సంబంధించిన పత్రాలు, రిటర్నుల వివరాలను కూడా డిడితో పాటు అందచేస్తానని చెప్పాడు. ఒడిశా రైలు దుర్ఘటన దురదృష్టకరం. ఆ ఘటన నన్ను ఎంతగానో బాధించింది. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలుసు. కానీ ఓ బాధ్యతాయుతమైన, ఉత్తమ పౌరుడిగా బాధిత కుటుంబాలకు నా వంతుగా రూ.10కోట్ల సహకారం అందిస్తున్నా. ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల చదువులు, పెద్దదిక్కును పోగొట్టుకున్న కుటుంబాలను ఆదుకోవడానికి ఈ మొత్తం ఉపయోగపడుతుంది అని సుకేశ్ ఆ లేఖలో రాశాడు. తనకు చెందిన శారదా ఫౌండేషన్, చంద్రశేఖర్ కాన్సర్ ఫౌండేషన్, ఎల్ఎస్ ఎడ్యుకేషన్, దక్షిణాది రాష్ట్రాల్లో ఆ పన్నులకు అండగా ఉంటుందని అతడు పేర్కొన్నాడు. ఇటీవల ఒడిశాలోని బాలేశ్వర్‌లో మూడు రైళ్లు ఢీకొన్న దుర్ఘటనలో 288 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. రాన్‌బాక్స్ మాజీ ప్రమోటర్లు మల్వీందర్‌సింగ్, శివిందర్ సింగ్‌కు బెయిల్ ఇప్పిస్తానని నమ్మించి వారి భార్యల దగ్గర నుంచి ఏకంగా రూ.200 కోట్లు వసూలు చేసిన కేసులో సుకేశ్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల అతడు ఆప్ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్, ఆమ్ ఆద్మీ పార్టీపై సంచలన ఆరోపణలు చేశాడు. జైల్లో తనకు రక్షణ కల్పిస్తానంటూ మంత్రి సత్యేందర్‌జైన్ బలవంతంగా రూ.10 కోట్లు వసూలు చేశారని ఆరోపించాడు. అటు సుకేశ్ దోపిడీ కేసులో బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెస్‌ను దర్యాప్తు సంస్థలు విచారిస్తున్నాయి. జాక్వెలిన్ తన ప్రేయసి అని పేర్కొన్న సుకేశ్ ఆ మధ్య జైలు నుంచే ఆమెకు ప్రేమ లేఖలు కూడా పంపడం వైరల్‌గా మారింది.

# రచయిత్రి అరుంధతీరాయ్‌కి యూరోపియన్ పురస్కారం



**న్యూఢిల్లీ,జూన్ 16:** ప్రముఖ రచయిత్రి అరుంధతీరాయ్‌కు యూరోపియన్‌సంస్థ జీవనసాఫల్య పురస్కారం అందించింది. రాయ్ ఫ్రాన్స్ భాషలోని వ్యాసాలను తర్జుమాచేసినందుకుగాను 45వ యూరోపియన్ ఎస్సే ప్రైజ్ లభించింది. సంస్థ ఛార్లెస్ వీల్లాన్‌ఫౌండేషన్ అరుంధతీరాయ్‌కు అవార్డు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఆజాది 2021 పేరిట ఫ్రెంచ్ వ్యాసాలను తర్జుమాచేసారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆధిపత్యధోరణిపై ఆమె తన అభిప్రాయాలను కూడా ఇందులో వెల్లడించారు. భాషపరంగా ఆమెప్రాధాన్యతలను సంస్థ వివరించింది.

ఢిల్లీకేంద్రంగా పనిచేస్తునన రచయిత్రి దిగాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్, ది మినిస్ట్రీఆఫ్ అట్‌మోస్ట్ హ్యాపినెస్, మైసెడిషన్ హార్ట్ వంటివి అంతర్జాతీయ ప్రాధాన్యతలను సంతరించుకున్నాయి. అరుంధతీరాయ్‌కు ఈ అవార్డుతోపాటు 18 లక్షల రూపాయలు నగదు బహుమతి కూడా లభిస్తుంది. స్విస్‌నగరం లౌసాన్నెలో సెప్టెంబరు 12న జరిగే వేడుకలో ఈ పురస్కారాన్ని ప్రధానంచేస్తారు. 1975లో ప్రారంభం అయినప్పటినుంచి ఛార్లెస్ వీల్లాన్ ఫౌండేషన్ ప్రముఖ రచయితలను గౌరవిస్తూ వస్తోంది. ప్రస్తుత సమాజం స్థితిగతులు, వారి అనుభవాలు, సిద్ధాంతాలను విశ్లేషించే వాటికి ఫౌండేషన్ ఎక్కువప్రాధాన్యత ఇస్తున్నది. అంతకుముందు అలెగ్జాండర్ జినోవీవ్, ఎడ్గార్‌మోరిన్, ట్వేటన్ టోడోరోవ్, అమిన్ మాలౌఫ్, సిరి హెస్ట్‌వెట్, అలెస్సాండ్రో బ్యారికో, జీన్ స్టారోబిన్‌స్కీ, ఇసో కామార్టిన్, పీటర్ వాన్ మాట్‌లకు యూరోపియన్ ఎస్సే ప్రైజ్ లభించింది.

# ఆఫ్రికా నేతల పర్యటనవేళ కీవ్‌పై క్షిపణి దాడులు!

న్యూఢిల్లీ, జూన్16: ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి ప్రక్రియ కోసం చర్చలు జరిపేందుకు ఆఫ్రికా దేశాల నేతలు కీవ్‌కు వచ్చిన సమయంలో భారీగా దాడులు జరిగాయి. ఈ నేతల్లో కొందరు నగరంలో ఉన్న సమయంలో గగనతల రక్షణ వ్యవస్థ సైరన్లు నిరంతరాయంగా మోగాయి. అదే సమయంలో నల్ల సముద్రంపై నుంచి రష్యా పలు కల్బిర్ క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన పేర్కొంది. ఇవి ఉత్తర దిశ నుంచి కీవ్ వైపు దూసుకొచ్చినట్లు తెలిపింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఉక్రెయిన్ వాయుసేన పేర్కొంది. ఇవి ఉత్తర దిశ నుంచి కీవ్ వైపు దూసుకొచ్చినట్లు తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోను ఉక్రెయిన్ దౌత్యవేత్త ఒలెక్సాండర్ స్కెర్బా ట్వీట్ చేశారు. సైరన్లు మోగుతున్నాయి. పుతిన్ ఆఫ్రికా నాయకులకు కీవ్‌లో స్వాగతం పలుకుతున్నారు అని కాప్షన్ ఇచ్చారు. కీవ్‌లో పేలుళ్లు జరిగినట్లు నగర్ మేయర్ విటాలి పేర్కొన్నారు. తక్కువ ఎత్తులో క్షిపణులు, డ్రోన్లు దూసుకొచ్చాయన్నారు. మొత్తం ఆరు కల్బిర్, ఆరు కింజల్ క్షిపణులతో పాటు రెండు నిఘా డ్రోన్లను తాము ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ వాయుసేన పేర్కొంది. నేడు ఏడుగురు ఆఫ్రికా నాయకులు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యేందుకు కీవ్‌కు బయల్దేరారు. బ్రజ్జావిల్లె ఫౌండేషన్ అనే నాన్‌ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ఈ కార్యక్రమం చేపట్టింది. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా నగరానికి చేరుకొన్నారు. ఈ విషయాన్ని ఆయన అధికారిక ట్విటర్ హ్యాండిల్ ధృవీకరించింది. జాంబియా, ది కొమొరస్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈజిప్ట్, సెనెగల్, ఉగాండ నేతలు ఈ శాంతి ప్రక్రియలో భాగస్వాములుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం వారు రేపు రష్యాకు వెళ్లనున్నారు. అక్కడ సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ కానున్నారు. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల్లో మరో మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు మాస్కో వెల్లడించింది. ఇప్పటికే కీవ్ ఎదురు దాడులతో చాలా చోట్ల రష్యా సైనికులు వెనుకంజ వేస్తున్న పరిస్థితుల్లో ఈ ప్రకటన రావడం గమనార్హం. పరిస్థితి తమ అధీనంలో ఉందన్న సంకేతాలు ఇచ్చేందుకు రష్యా ఈ ప్రకటన చేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు వెనక్కి తగ్గేందుకు సిద్ధంగాలేమని ఉక్రెయిన్ కూడా చెబుతోంది. నిర్ణయాత్మక పోరాటాలు ముందున్నాయని కీవ్ వర్గాలు వెల్లడించారు. దాదాపు ఏడాది తర్వాత ఉక్రెయిన్ సేనలు మరోసారి ఎదురుదాడులకు సమర్థంగా నిర్వహిస్తున్నాయి. ఉక్రెయిన్ దళాలు ఆక్రమించిన ప్రాంతాల్లో ధ్వంసమైన రష్యా వాహనాలు రోడ్ల పక్కన కనిపిస్తున్నాయి. మా వీరోచిత సేనలు రష్యాను ఓడించడానికి సరిహద్దుల్లో తీవ్రంగా పోరాడుతున్నాయి. రష్యా ఓడిపోతోంది అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూల్లో పేర్కొన్నారు.



# రెచ్చిపోయిన ఇసుక మాఫియా

## అడ్డుకున్న కానిస్టేబుల్‌ను లారీతో తొక్కించి హత్య!



**బెంగళూరు, జూన్ 16:** కర్ణాటకలో ఇసుక మాఫియా రెచ్చిపోయింది. అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా వాహనాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన కానిస్టేబుల్‌ను లారీతో తొక్కించి చంపేశారు. ఈ ఘటన కలబురిగి జిల్లా జీవార్గిలోని నారాయణపుర గ్రామంలో చోటుచేసుకుంది. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా కానిస్టేబుల్ ఎంచౌహాన్ లారీని ఆపడానికి ప్రయత్నించారు. తనిఖీల కోసం వాహనాన్ని ఆపాలని కానిస్టేబుల్ చౌహాన్ సైగలు చేశారు. ఆ సమయంలో ట్రక్కు డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడుపుతూ ఆయనపై నుంచి పోనిచ్చాడు. దీంతో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు లారీ డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడిని సిద్ధన్నగా గుర్తించారు. కలబురిగి సీనియర్ పోలీస్ అధికారి ఇషా పంత్ మాట్లాడుతూ నారాయణపుర గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుకను వాహనంలో తరలిస్తుండగా కానిస్టేబుల్ చౌహాన్ లారీ ఆపడానికి ప్రయత్నించారని చెప్పారు. వాహనాన్ని ఆపాలని కానిస్టేబుల్ వాహనానికి ఎదురురాగా ట్రక్కు డ్రైవర్ అతివేగంగా లారీ నడుపుతూ ఆయనపై నుంచి పోనిచ్చాడు. దీంతో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని లారీని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అతడిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ మాఫియా సొమ్ము చేసుకుంటోంది. గుట్టు చప్పుడు కాకుండా ఇసుక తరలిస్తుండగా అడ్డుకున్నందుకు లారీ కింద నలిగి పోలీస్ ప్రాణాలో కోల్పోయాడు.

# లక్షరూపాయల చోరీతో రైల్వేకు సంబంధం లేదు

## 18 యేళ్లనాటి కేసులో సుప్రీం తీర్పు!

**న్యూఢిల్లీ, జూన్16:** రైలు ప్రయాణంలో వ్యక్తి పోగొట్టుకున్న డబ్బుతో రైల్వేకు ఎలాంటి సంబంధం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ కేసులోబాధిత ప్రయాణికుడికి పరిహారం చెల్లించాలన్న కన్స్యూమర్ కోర్టు ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం పక్కబెట్టింది. ఈ మేరకు 18 ఏళ్ల నాటి కేసులో కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. సురేంద్ర భోళా అనే వస్త్రాల వ్యాపారి 2005లో వెళుతుండగా ఆయన వద్ద ఉన్న రూ.లక్ష నగదు చోరీ అయింది. కన్ఫామ్డ్ టికెట్‌తో కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో సురేంద్ర ఢిల్లీలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ చోరీకి రైల్వే పరిహారం చెల్లించాలంటూ కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై గతంలో విచారణ జరిపిన వినియోగదారుల ఫోరమ్ బాధిత ప్రయాణికుడికి రూ.లక్ష పరిహారం చెల్లించాల్సిందేనని రైల్వేను ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ రైల్వేశాఖ 2015లో జిల్లా జాతీయ కన్స్యూమర్ కమిషన్‌లో అప్పీల్ చేసింది. ప్రయాణికుల వ్యక్తిగత వస్తువులకు తాము బాధ్యత వహించబోమని తెలిపింది. అయితే అక్కడ ఊరట లభించకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీంకోర్టులో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమనుల్లాతో కూడిన ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా రైల్వే తరఫున న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ సదరు ప్రయాణికుడు తన డబ్బును బెల్టులో దాచి నడుముకు కట్టుకున్నాడని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదోపవాదాలు విన్న ధర్మాసనం ఈ కేసులో కన్స్యూమర్ కమిషన్ ఇచ్చిన తీర్పును పక్కనబెట్టింది. ఇది రైల్వే లోపం కాదని తెలిపింది. ప్రయాణికుడు తన సొంత వస్తువులను కాపాడుకోకపోతే దానికి రైల్వే బాధ్యత వహించదు అని తేల్చి చెప్పింది.

# కెనడాలో రోడ్డు ప్రమాదం - 15 మంది దుర్మరణం

**కెనడా, జూన్ 16:** కెనడాలోని మనిటోబ ప్రావిన్స్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 1 5 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ట్రక్కు, మినీ బస్సును ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. బస్సులో మొత్తం వృద్ధులు ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల కెనడా చరిత్రలో జరిగిన అత్యంత ఘోర ప్రమాదం ఇదేనని పోలీసులు చెబుతున్నారు. నైరుతి మనిటోబలోని కార్‌బెర్రీ నగరంలోని రెండు ప్రధాన రోడ్లు కలిసే చోట ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్సులోని ప్రయాణికులు నగరంలోని ఓ క్యాసినోకు వెళుతుండగా ఈ ప్రమాదానికి గురయ్యారు. దీనిపై మనిటోబ రాయల్ కెనెడియన్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ రాబ్ హిల్ మాట్లాడుతూ 15 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 25మంది ప్రయాణిస్తున్నట్లు వెల్లడించారు. 10 మంది గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. మినీ బస్సును ట్రక్కు ఢీకొనడంతో అది పూర్తిగా కాలిపోయినట్లు ఘటనా స్థలంలో పరిస్థితులు వెల్లడిస్తున్నాయి.

# జపాన్‌లో శృంగారానికి సమ్మతి వయసు పెంపు

## ప్రస్తుతం ఉన్న 13 యేళ్లను 16 యేళ్లకు పెంచిన ప్రభుత్వం

## లైంగికనేరం రుజువయితే యేడాది జైలు, 3500 డాలర్ల జరిమానా

**టోక్యో,జూన్ 16:** జపాన్‌లో పెచ్చుమీరుతున్న లైంగిక హింసనను కట్టడిచేసేందుకుగాను చట్టాలను ప్రక్షాళనచేసింది జపాన్‌ప్రభుత్వం. కొత్తగా తెచ్చినసంస్కరణల్లో శృంగారానికి సమ్మతి వయసు ఇప్పటివరకూ ఉన్న 13 ఏళ్లను 16 ఏళ్లకు పెంచుతున్నట్లు నిర్ణయించింది. జపాన్ పార్లమెంటులో ఈసంస్కరణలను ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. లైంగిక హింస చట్టాలను సవరించి ఈరకమైన ఘోరాలను అరికట్టేందుకు ఈ సంస్కరణలు మేలుచేస్తాయని జపాన్‌లోని ఫుమియో కిషిడా ప్రభుత్వం భావిస్తోంది. లైంగిక హింస, ఇతరుల రతికేళిని వీక్షించడం, అసభ్యకర వైఖరులను చిత్రీకరించడం వంటివికూడా ఇపుడు నేరాలకిందకే వస్తున్నాయి. ప్రపంచదేశాల్లో అన్నింటికంటే అతితక్కువగా జపాన్‌లో మాత్రమే ఉంది. బ్రిటన్‌లో 16, ఫ్రాన్స్‌లో 15, జర్మనీ, చైనాల్లో 14 సంవత్సరాలుగా శృంగారానికి సమ్మతి వయసును నిర్ణయించారు. 1907నుంచి ఈచట్టం ఉన్నప్పటికీ ఈ 13 ఏళ్ల వయసును ఇప్పటికీ మార్చలేదు. అయితే చట్టాలు ఇలా ఉన్నప్పటికీ 18 ఏళ్లవరకూ శృంగారానికి సమ్మతి వయసుగా భావించిన సందర్భాలున్నాయి. ప్రస్తుత చట్టంప్రకారం 13 ఏళ్లకుపైబడి ఉన్నవారయితే శృంగారాన్ని అత్యాచారంగా పరిగణించలేమని చెపుతున్నాయి. లైంగిక హింస చట్టాలను 2017లో సవరణచేసింది. శతాబ్దానికిపైగా ఉన్న ఈ చట్టాన్ని మొదటిసారి అనేక ఆందోళనలు నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సమగ్ర ప్రక్షాళనచేసింది. 2019లో కొన్ని అత్యాచారకేసులు ఈ చట్టం లొసుగుల ఆధారంగానే కొట్టివేసారు. దీనితో దేశవ్యాప్తంగా నిరసనలు, ర్యాలీలకు దారితీసింది. బెదిరింపులు, హెచ్చరికలు భయభ్రాంతులనుచేసి వారిపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుంది. కొత్త బిల్లులో ఏఏ రకాల అశ్లీలతలు ఈచట్టంపరిధిలోకి వస్తాయో కూడా వివరించింది. మత్తు, మద్యం, డ్రగ్స్ సేవించి లైంగిక హింసకు ప్రేరేపించడం, బాధితురాలిని భయపెట్టి కుట్రపూరితంగా వారి సామాజిక హోదాను కించపరిచేందుకు అత్యాచారం చేయడం వంటివికూడా ఈ నేరం కిందకే వస్తాయి. ఇపుడు ఈచట్టంకింద కేసులునమోదయి కోర్టు విచారణలో రుజువు అయితే నిందితులకు 3500 డాలర్ల జరిమానా లేదా ఏడాదిజైలుశిక్ష విధిస్తారు. అలాగే అసభ్యపదజాలం ఉపయోగించడం, ఇతరులు రతిక్రీడలను దొంగచాటుగా వీక్షించడం వంటివి కూడా ఈ కొత్త చట్టంపరిధిలోనికే వస్తాయి. మహిళల ప్రైవేటు భాగాలను, నడుము కింది భాగాలను చిత్రీకరించడం, అసభ్య కర ప్రవర్తనలకు పాల్పడినట్లు రుజువయితే మూడు మిలియన్ యెన్‌ల జరిమానా లేదా మూడేళ్ల జైలుశిక్షను విధిస్తారు. ప్రస్తుతం లైంగిక హింస చట్టాల్లో తెచ్చిన సంస్కరణలను జపాన్ హక్కుల కమిటీలు, మేధావులు స్వాగతిస్తున్నారు. కనీసం ఇప్పటి నుంచయినా కట్టడి అవుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. మరికొందరు మాత్రం చట్టం సజావుగా అమలయినా నేరాలు ఆగుతాయన్న నమ్మకంలేదని సందేహాలు వ్యక్తంచేసారు.

# సరిహద్దుల్లో భీకర ఎన్‌కౌంటర్ - అయిదుగురు ఉగ్రవాదులు హతం



**జమ్మూ,కాశ్మీర్, జూన్16:** జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం తెల్లవారు ఝామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. నియంత్రణ రేఖ వెంబడి ముష్కరులు చొరబాటుకు సిద్ధంగా ఉన్నట్లు నిఘా వర్గాలు అప్రమత్తం చేయడంతో సైన్యం, జమ్మూకాశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకుని, ఎన్ కౌంటర్‌కు దారితీసింది. ఉత్తర కాశ్మీర్ లోని కుప్వారా జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలోని జుమగుండ్ బద్ద ఉగ్రవాదులు నక్కినట్లు సమాచారం రావడంతో సైన్యం అక్కడకు చేరుకుంది. ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం జమ్మూకశ్మీర్ పోలీసులు, సైన్యం నిర్బంధ తనిఖీలు చేపట్టాయి. ఈ సమయంలో ముష్కరులు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. సైన్యం ఎదురు కాల్పులు ప్రారంభించడంతో అయిదుగురు ఉగ్రవాదులు హతమైనట్లు కశ్మీర్‌జోన్ ఎడిజిపి విజయ్ కుమార్ ట్విటర్‌లో తెలిపారు. భద్రతా బలగాల కాల్పుల్లో అయిదుగురు విదేశీ ఉగ్రవాదులు హతమయ్యారని, ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదుల గురించి ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాలను సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. మూడు రోజుల కిందట కుప్వారా జిల్లా మచిల్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వద్ద ఉగ్రవాదులు చొరబాటు యత్నాన్ని సైన్యం భగ్నం చేసిన విషయం తెలిసిందే. చొరబాటుకు సిద్ధంగా ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో ఆర్మీ, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు.

ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడపట్టాయి. ఈ క్రమంలో ముష్కరులు కాల్పులు జరపడంతో సైన్యం అప్రమత్తమై ఎదురు కాల్పులు జరిపింది. సైన్యం కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు.

# ఫేస్‌బుక్ అకౌంట్ లాక్‌పై కోర్టుకు రూ.41 లక్షల పెనాల్టీ

**వాషింగ్టన్, జూన్ 16:** ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌పై ఓ వ్యక్తి న్యాయ పోరాటానికి దిగాడు. అకారణంగా తన అకౌంట్‌ను లాక్ చేయడమే కాకుండా, సమస్యేంటో కనుక్కొందామని ఫోన్ చేస్తే పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశాడు. దీంతో ఫేస్‌బుక్‌పై కోర్టులో దావా వేశాడు. ప్రతిగా రూ.41 లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ ఘటన అమెరికాలోని జార్జియాలో జరిగింది. జార్జియాకు చెందిన క్రాఫోర్డ్ ఓ సారి పొలిటికల్ కామెంట్ చేశాడన్న కారణంతో ఫేస్‌బుక్ అతడిని హెచ్చరించింది. కొన్ని రోజుల తర్వాత ఓ రోజు ఉదయం ఫేస్‌బుక్ తెరుద్దామని చూస్తే అకౌంట్ లాక్ చేసినట్లు చూపించింది. ఎందుకు లాక్ చేశారన్న దానిపై ఫేస్‌బుక్ అతడికి ఎలాంటి వివరణా ఇవ్వలేదు. సమస్యను పరిష్కరించుకుందామంటే ఎవరూ అందుబాటులోకి రాలేదు. తన అకౌంట్‌ను పునరుద్ధరించుకోవడానికి అప్పటివరకూ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అతడికి చిర్రెత్తుకొచ్చింది. ఇలాగైతే లాభం లేదని స్వతహాగా లాయర్ అయిన క్రాఫోర్డ్, ఫేస్‌బుక్ మాతృ సంస్థ అయిన మెటాపై న్యాయపోరాటానికి దిగాడు. అకౌంట్‌ను లాక్ చేయడంపై 2022 ఆగస్టులో కోర్టులో దావా వేశాడు. ఎలాంటి ఉల్లంఘనా లేకపోయినా తన అకౌంట్‌ను ఫేస్‌బుక్ లాక్ చేసిందని ఆరోపించాడు. తాను అప్‌లోడ్ చేసిన ఫోటోలు, వీడియోలను తిరిగి పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. దావా వేసినా, ఫేస్‌బుక్ లీగల్ టీమ్ స్పందించలేదు. ఈ చర్య న్యాయమూర్తికి కూడా కోపం తెప్పించింది. దీంతో 50వేల డాలర్లు చెల్లించాలని మెటాను ఆదేశించారు. న్యాయస్థానం ఆదేశాలపై స్పందించిన మెటా, వెంటనే క్రాఫోర్డ్ ఫేస్‌బుక్ అకౌంట్‌ను పునరుద్ధరించింది. పరిహారం కోసం తాను దావా వేయలేదని, వినియోగదారుల పట్ల నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించకూడదన్న ఉద్దేశంతోనే వేసినట్లు క్రాఫోర్డ్ పేర్కొన్నారు. అయితన ఈ వ్యవహారం అప్పుడు తేలిపోలేదు.

తన అకౌంట్‌ను పునరుద్ధరించినప్పటికీ, న్యాయస్థానం ఆదేశించిన పరిహారంలో ఒక్క డాలరు కూడా తనకు చెల్లించలేదని క్రాఫోర్డ్ పేర్కొన్నారు. న్యాయస్థానం ఆదేశాలను ఫేస్‌బుక్ పెడచెవిన పెట్టిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు.

# ఒకేరోజు రూ.3000 కోట్లు రైతులకు బదలీ

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఈ యాసంగిలో రైతాంగానికి సంపూర్ణంగా అండగా ఉంది, ప్రకృతి వైపరిత్యాలకు ఎదురెళ్లి ధాన్యం సేకరణ చేసామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒకనప్రకటన విడుదల చేశారు. మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ సైతం ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఒక్క రోజే రైతుల ఖాతాల్లోకి రూ.3000కోట్ల రూపాయల విడుదల చేశామన్నారు. మిగిలిన మొత్తాన్ని ఈనెల 20వ తేదిలోగా రైతులకు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ యాసంగిలో

**64.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**11 లక్షల మంది రైతుల నుంచి రూ.13,264 కోట్ల విలువైన పంట**

**యాసంగి ధాన్యం సేకరణలో దేశంలో నంబర్-1గా తెలంగాణ**

**ధాన్యం సేకరణ వివరాలను వెల్లడించిన మంత్రి గంగుల కమలాకర్**

గురువారం నాటికి 64.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11 లక్షల మంది రైతుల నుంచి సేకరించామని, వీటి విలువల 13,264 కోట్లు అన్నారు. ఇందులో ఓపిఎంఎస్లో నమోదు చేసిన 10,439 కోట్లలో 9168 కోట్లను రైతులకు అందించామన్నారు. అకాల వర్షాల వంటి విపత్కర పరిస్థితులను ముందుగా అంచనా వేసి పది రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే అధికంగా 7034 కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతుచెంతనే ధాన్యం సేకరణ చేస్తామని, ఇప్పటికే 90శాతానికి పైగాసేకరణ పూర్తయి 6143 కేంద్రాలను మూసివేస్తామన్నారు. ఎక్కడైనా ఆలస్యంగా కోతలు చేసిన ప్రాంతాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్లు చేసేందుకు వీలుగా కలెక్టర్‌లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. గత సీజన్ కంటే 15 లక్షల మెట్రిక్ టన్నులను అధికంగా సేకరించామన్నారు.

సిఎం కెసిఆర్ రైతు అనుకూల విధానాలు రైతుబంధు, 24గంటల ఉచిత కరెంటు, అందుబాటులోకి సమృద్ధిగా జలాలు, వారికి వద్దకు మద్దతు ధరతో కొనుగోళ్లు వంటి కారణాలతో కేవలం తొమ్మిది సంవత్సరాలలోనే దేశానికి అన్నపూర్ణగా మారి, యాసంగి ధాన్యం సేకరణలో దేశంలో నెంబర్‌వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. ఎర్రటి ఎండలోనూ యాసంగిలో రాష్ట్రంలో 56,845 లక్షల ఎకరాల్లో వరిపంట సాగైందని, ఓవైపు ఇంత పెద్ద ఎత్తున పంటను సేకరిస్తూనే మరోవైపు అకాల వర్షాల నుంచి అన్నదాతను కాపాడేందుకు పౌరసరఫరాల యాంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలోనే ఉండి రైతులకు అండగా నిలిచామన్నారు. అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు పెద్ద ఎత్తున తెరిచిన సేకరణ కేంద్రాలకు అవసరమైన మాయిశ్చర్ మిషన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడీక్లీనర్లు వంటి మౌలిక వసతులలను ప్రభుత్వం సమకూర్చిందన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం సేకరించామని, యాసంగి ధాన్యం సేకరణలో పాల్గొన్న హమాలీలకు, సహకార సంఘాలకు, మిల్లర్లకు అధికార యంత్రాంగానికి ప్రతి ఒక్కరికి మంత్రి గంగుల కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో 1,52,524 మంది పిల్లలకు పోషకాహార లోపం

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పోషకాహార లోపంతో 1,52,524 మంది పిల్లలు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 33 లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీరిలో తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలు 17,76,902 మంది ఉండగా, పోషకాహార లోపంతో 15.46 లక్షల మంది ఉన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న కేటగిరీలో మహారాష్ట్ర, బీహార్, గుజరాత్‌లు అగ్ర స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

మహారాష్ట్రలో అత్యధికంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల సంఖ్య 6,16,772 మంది ఉండగా, వీరిలో పోషకాహార లోపంతో 1,57,984 మంది, తీవ్ర పోషకాహార లోపంతో 4,58,788 మంది ఉన్నారు. అలాగే రెండో స్థానంలో ఉన్న బీహార్‌లో మొత్తం 4,75,824 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,52,083 మంది తీవ్ర పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. మూడో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 3,20,465 మందిలో తీవ్ర పోషకాహార లోపంతో 1,65,324 మంది, 1,55,101 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

ఇక తెలంగాణలో 1,52,524 మంది బాలలు పోషకాహార లోపంతో బాధ పడుతుండగా, వీరిలో 57,491 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 95,033 మంది పోషకాహార లోపంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2,67,228 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,97,954 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 69,274 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

# 8 జిల్లాల్లో మెడికల్ కాలేజీలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



శుక్రవారం సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు

● అధికారులను ఆదేశించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఏడాది 8 మెడికల్ కాలేజీల ఏర్పాటు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలనే సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 25 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నామని.. మరో 8 జిల్లాల్లో కూడా ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్షను నిర్వహించారు. 60 ఏళ్లల్లో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వచ్చిన తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్లల్లో 21 మెడికల్ కాలేజీలను ప్రారంభించి దేశంలోనే రికార్డు సృష్టించిందన్నారు.

రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల్లో 25 జిల్లాలకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు కాగా మిగిలిన 8 జిల్లాల్లోనూ ప్రారంభించేందుకు భూసేకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఎక్కడా ఇబ్బంది రాకుండా ఎన్ఎంసీ మార్గదర్శకాల ప్రకారం మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. అధికారులు, సిబ్బంది తమవంతు ప్రతి ఒక్కరూ బాగా పనిచేయాలని మంత్రి సూచించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అనేక గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనితీరు అద్భుతంగా ఉంది. దేశంలోనే తెలంగాణ వైద్యరంగంలో అగ్రస్థానంలో ఉంది. ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం మూలంగా అందరి కృషితో జరిగిందన్నారు.

ఆరోగ్య రంగంలో తెలంగాణ నంబర్ 1గా నిలవాలని సూచించారు. రేపటితో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి 100వ రోజుకు చేరుతుండటం పట్ల మంత్రి హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 99 రోజుల్లో 1.61 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి చేశారని తెలిపారు. 40.59 లక్షల మందికి దృష్టిలోపం ఉన్నట్టు గుర్తించామన్నారు. 22.51 లక్షల మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేసినట్టు చెప్పారు. మొత్తంగా ఇప్పటి వరకు 24 జిల్లాల్లో పరీక్షలు పూర్తయినట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

## ప్రొఫెసర్ హరగోపాల్ సహా ఇతరులపై ఉపా కేసును ఉపసంహరించుకోవాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వామపక్షాలు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు ఇతరులపై పెట్టిన ఉపా కేసును ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ప్రొఫెసర్ హరగోపాల్ ప్రజా సమస్యలపై నిరంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి సరైన సూచనలు చేస్తుంటారని వామపక్ష పార్టీల నేతలు తెలిపారు.

సమాజంలో గౌరవం ఉన్న వ్యక్తికి మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో రాష్ట్ర ప్రభుత్వం దేశద్రోహం కేసు బనాయించడాన్ని వామపక్ష పార్టీల తరపున సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. వెంటనే హరగోపాల్‌తోపాటు మరో 151 మందిపై పెట్టిన ఉపా కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

2022 ఆగస్టు 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ప్రసాద్‌తో 50 మంది మావోయిస్టులు సమావేశమయ్యారని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. సమావేశంలో పాల్గొన్న వారిలో 44వ వ్యక్తిగా ప్రొఫెసర్ హరగోపాల్ పేరును చేర్చారని తెలిపారు. హరగోపాల్‌తో మొత్తం 152 మందిపై పెట్టిన ఉపా కేసును ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రొఫెసర్ హరగోపాల్‌పై ప్రభుత్వం నమోదు చేసిన ఉపా కేసును సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తీవ్రంగా ఖండించారు. వెంటనే ప్రభుత్వం ఉపా కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆత్మహత్యల నిలయాలుగా మారుతున్న విద్యాలయాలు

ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యాలయాలు ఆత్మహత్యల నిలయాలుగా మారుతున్నాయని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) చింతకాలయ ఝాన్సీ ఆందోళన వ్యక్తం చేశారు. ఐఐఐటీ బాసరలో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. త్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ.. త్రిపుల్ ఐటీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 20 మందికిపైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్టు సమాచారం ఉందన్నారు. ఇంతా జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేకుండా పట్టించుకోకుండా ఉండటం చాలా బాధాకరమన్నారు. గురువారం జరిగిన సంఘటనలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉదయం వరకు కేవలం ప్రభుత్వ మార్చురీలో అమ్మాయి మృతదేహాన్ని ఉంచడం యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెడుతుందన్నారు. ఎందుకు ఇలా చేశారంటే అధికారులు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని ఝాన్సీ మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం వీటిపై స్పందించి యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

# దోస్త్ మొదటి విడతలో 73,220 మందికి సీట్ల కేటాయింపు

**63 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు**

**18 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి**

**రూ. 400తో 27 వరకు**

**రెండో విడత దరఖాస్తుల స్వీకరణ**

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 మొదటి విడతలో 73,220 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేపట్టారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రాష్ట్రంలోని 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 91 శాతం మంది ఇంగ్లీష్ మీడియంలో చేరగా.. తెలుగు మీడియంలో 7 శాతం మంది మాత్రమే చేరారు. దోస్త్-2022లో రెండో విడతలో రూ. 400తో శుక్రవారం నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియను తిరిగి ప్రారంభించనున్నారు. దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపును శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస రావు, దోస్త్ అధికారులు విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లింబాద్రి, నవీన్ మిట్టల్ మాట్లాడారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 1,05,935 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 78,212 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 73,220 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 4,992 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీటు కూడా కేటాయించలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 53,032 మంది (72శాతం)కి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 19,909 మందికి మొదటి విడతలోనే సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 45.41 శాతం మందికి కేటాయించారు. తరువాత స్థానంలో లైఫ్ సైన్సెస్ 22.44శాతం ఫిజిక్స్‌లో 18.30 శాతం మంది ఉన్నారు. రాష్ట్రంలో 889 కాలేజీల్లో 3,56,258 సీట్లు ఉన్నాయి. ఈ యేడాదిలో కోర్సుల కాంబినేషన్స్ 512 వరకు ఉన్నాయి.

మొదటి విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 25లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. రెండో విడతలో రిజిస్ట్రేషన్లు 27 వరకు కొనసాగనున్నాయి. మొదటి విడతలో ఇంగ్లీష్ మీడియంలో 68,494 మందికి(91శాతం), తెలుగు మీడియంలో 4226(సుమారు 7 శాతం) హిందీ మీడియంలో 9 మంది, ఉర్దూ మీడియంలో 484 మందికి సీట్ల కేటాయింపు చేశారు. బాలురు 29,107 మంది(39.75 శాతం).. బాలికలు 44,113(60.25 శాతం) మందికి సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడత రిజిస్ట్రేషన్లను ఈ నెల 16నుంచి(శుక్రవారం) నుంచి 27 వరకు దరఖాస్తుతోపాటు, వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసి వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేయనున్నట్టు ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం.. పోలీసుల కస్టడీలో మరో నేరగాడు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నా పత్రాల లీకేజి స్కాంలో మరో నేరగాడిని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇటీవల అరెస్టు చేసిన మహమ్మద్ ఖాలీద్ అనే నేరగాడిని మరింతగా విచారించేందుకు మూడు రోజుల కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌కు నాంపల్లి కోర్టు అనుమతించింది. దీంతో ఇతన్ని సిట్ అధికారులు శుక్రవారం నాడు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్ప టికే అరెస్టు చేసిన పూల రమేష్‌కు ఖాలీద్ సహకరించినట్లు తేలడంతో వీరి మధ్య సాగిన గోల్‌మాల్ బంధాన్ని రట్టు చేసేందుకు సిట్ అధికారులు నిర్ణయించి కస్టడీలోకి తీసుకున్నారు. ఖాలీద్ టోలిచౌకి లోని ఓ కాలేజిలో ప్రిన్సిపాల్ కాగా రమేష్ విద్యుత్ విభాగంలో డిఈగా పనిచేస్తుండడం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకు 51 మంది అరెస్టవగా ఇందులో 23 మందికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## మెడికల్ ఎంట్రెన్స్‌లో ఎస్ఆర్‌నగర్ నారాయణకు సాటిలేరు



శ్రేయాస్

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నీట్-2023 ఫలితాల్లో ఎస్ఆర్ నగర్ ఏరియానందు మరి ఏ ఇతర విద్యాసంస్థలు సాధించని విధముగా నారాయణ మెడికల్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఎస్ఆర్ నగర్ నారాయణ విద్యార్థి శ్రేయాస్ నీట్-2023లో ఆలిండియా 311వ ర్యాంక్ సాధించాడు. మరియు గత సంవత్సరం కంటే ఎక్కువగా ఈ సంవత్సరం తమ విద్యా సంస్థ నుంచి సుమారు 40 శాతం మంది విద్యార్థులు వివిధ కాలేజీల నందు మెడికల్ సీట్లు సాధించుటకు అర్హత పొందారని కోర్ డీన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రాజు, ఏజీఎం బాలాజీ కుమార్, ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రొ.హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలి

ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్) జూన్ 16, ప్రభాతవార్త:** ప్రజల కోసం, హక్కుల కోసం దీర్ఘకాలికంగా పనిచేసే మేధావులపై తాడ్వాయి పోలీసులు పెట్టిన అక్రమ ఉపా' కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పౌర హక్కుల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడుతున్న ప్రొఫెసర్ వి.హర గోపాల్, పివోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య తదితర 150 మందిపై తాడ్వాయి పోలీసులు ఉపా చట్టం కింద కేసు నమోదు చేయడం దారుణమన్నారు. మావోయిస్టు పార్టీ సాహిత్యంలో వారి పేర్లు ఉన్నాయనే ఆరోపణలతో ఇలా దేశద్రోహం కేసు మోపడం ఎంతవరకు సమంజసమని సుధాకర్ ప్రశ్నించారు. అనేక దశాబ్దాలుగా హరగోపాల్, సంధ్య లాంటి వారు సామాన్య ప్రజల కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని అలాంటివారిపైన కేసులు మోపడమంటే సామాన్యుడి తరుపున ఎవరూ నోరు మెదపకుండా భయపెట్టే వ్యూహంలో భాగమే ఈ కేసు అని వీరంతా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలోనే ఈ కేసు భయటకు రావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు రాష్ట్రంలోని బిఆర్ఎస్ బిజెపికి అనుబంధంకు నిదర్శనంగా చూడవచ్చునని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి హోం శాఖ మంత్రి చిదంబరం ఈ ఉపా చట్టాన్ని తీసుకువచ్చారని, ఈ చట్టానికి మరింతగా పదును పెట్టి ప్రజలకు అనుకూలంగా ఉన్న మేధావులను విచారణ లేకుండా జైళ్ళలో ఉంచడానికి మార్పు చేసిందని ఆరోపించారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, మేధావులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

**హరగోపాల్‌పై ఉపా కేసు ఎత్తివేయాలి: ఝాన్సీ డిమాండ్**

రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీసే ప్రొఫెసర్లను, ప్రజా, పౌర హక్కుల సంఘాల నాయకులను ఉపా చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని ప్రగతి శీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండించింది.

గత ఏడాది ఆగస్టు 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 141 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని, విచిత్రమైన విషయం ఏమిటంటే 2020లో చనిపోయిన ముంబాయి హైకోర్టు జడ్జి జస్టిస్ సురేష్‌పైన కూడా కేసు నమోదు చేయడం జరిగిందని, ఎఫ్ఐఆర్‌లో మావోయిస్టు దళ సభ్యులతో సమావేశమైనట్లు కూడా పేర్కొనడం జరిగిందని, చనిపోయిన జస్టిస్ ఈ సమావేశంలో ఏలా పాల్గొన్నారో, జైలులో ఉన్నవారు కూడా ఈ సమావేశంలో ఏలా పాల్గొన్నారో అనే విషయాన్ని ఆలోచిస్తే ఇదంతా ప్రభుత్వ కుట్ర అని అర్థమవుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ ఆరోపించారు. తక్షణమే ప్రొఫెసర్లు, ప్రజా పౌర హక్కుల సంఘాల నాయకులపైన పెట్టిన ఈ అక్రమ ఉపా కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ అక్రమ కేసును అందరూ ఖండించాలని, ప్రజాస్వామిక హక్కుల రక్షణకు ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు.



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి రాజేష్‌చంద్ర

## మహిళపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడు అరెస్ట్, రిమాండ్

**భువనగిరి, ప్రభాతవార్త:** మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారానికి పాల్పడి దారుణంగా హత్య చేసిన నిందితుడిని 48 గంటల్లో పోలీసుల అరెస్ట్ చేశారు. విలేకరుల సమావేశంలో డిసిపి రాజేష్ చంద్ర వెల్లడించిన వివరాల ప్రకారం భూదాన్ పోచంపల్లి మండలం చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన యాదమ్మ(55) అనే మహిళ మతిస్థిమితం కోల్పోయి బిక్షాటన చేస్తూ కొన్ని రోజులుగా రోడ్లమీద తిరుగుతుంది. బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ అన్వర్(34) అనే యువకుడు గత నాలుగు సంవత్సరాలుగా పోచంపల్లి మండలంలో చిన్న చిన్న పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో తాగుతూ జులాయిగా తిరుగుతుండేవాడు. 14వ తేదీన మతిస్థిమితం లేని యాదమ్మ వద్దకు వెళ్లి కామవాంఛకు సహకరించాలని కోరగా అందుకు ఆమె అంగీకరించకపోవడంతో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బతుకుంటే ఈ విషయం ఎక్కడ బయట పెడుతుందో అనే భయంతో ఆమె తలపై గ్రానైట్ రాయితో బాది హత్య చేసి పరారయ్యాడు. హత్య జరిగినట్లుగా సమాచారం అందుకున్న చౌటుప్పల్ ఏసీపీ పోచంపల్లి సీఐలు డాగ్స్ స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి అన్ని కోణాల్లో విచారణ జరిపి 48 గంటల్లో నిందితుడు మహమ్మద్ అన్వర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు డిసిపి తెలిపారు. టీం వర్క్‌తో నిందితున్ని అరెస్ట్ చేసి కేసును చేధించిన చౌటుప్పల్ ఏసీపీ పోచంపల్లి సిఐ ఎస్ఐలను డిసిపి అభినందించారు.

ఐటీ దాడులకు నిరసనగా, ఎమ్మెల్యే పైళ్లకు మద్దతుగా

# బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా, రాస్తారోకో

**కార్యకర్తలు అరెస్టు**

**తుర్కపల్లి పోలీసు స్టేషన్‌కు తరలింపు**




**భువనగిరి, ప్రభాతవార్త:** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిపై గత మూడు రోజులుగా జరుగుతున్న ఐటీ దాడుల పట్ల బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు భగ్గుమన్నారు. బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గంలోని వందల మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భువనగిరి పట్టణానికి చేరుకుని జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి ఐటీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికార పార్టీ నాయకుల ధర్నాతో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలిగింది.

పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను అరెస్టు చేసి తుర్కపల్లి, బీబీనగర్ పోలీసు స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతున్న పైళ్ళ శేఖర్‌రెడ్డిని అనగదొక్కేందుకు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, రాజకీయ కక్షతో అణిచివేయాలని, చూస్తుందని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఆరోపించారు. తక్షణమే ఎమ్మెల్యే ఇంటిపై జరుగుతున్న ఐటీ దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తన నాయకుడి జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, రైతు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వీ.కిరన్‌కుఆమర్, శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్దుర్తి రఘునాథ్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, నీలంఒం ప్రకాష్‌గౌడ్, జడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, కంచి ఐలయ్య, కేతావత్ మహేందర్‌నాయక్, జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రేకల శ్రీనివాస్, సురేష్‌యాదవ్, పుట్ట వీరేశం, గాదె శ్రీనివాస్, సుభాష్, పాండు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని వేధించిన పిఇటికి దేహశుద్ధి



గ్రామస్థులు చితకబాదిన పిఇటి

**సిర్గాపూర్, జూన్ 16, ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడు విద్యార్థినులను వేధిస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. కొంతకాలంగా జరుగుతున్న లైంగిక వేధింపులు భరించలేక ఓ బాలిక తల్లిదండ్రు లకు విషయం తెలపడంతో వేధించిన పిఇటితో పాటు అడ్డొచ్చిన హెచ్ఎంకు సైతం గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో శుక్రవారం జరిగింది. సిర్గాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పిఇటి సంగ్రామ్ అనే వ్యక్తి కొన్ని నెలలుగా ఓ బాలికను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో బాధిత బాలిక వేధింపులను తట్టుకోలేక వారి తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో ఆగ్రహించిన కుటుంబీకులు స్థానికులు పాఠశాలకు వెళ్లి పిఇటి సంగ్రామ్‌పై దాడికి దిగారు. అడ్డువచ్చిన హెచ్ఎం గురునాథ్‌పై సైతం దాడి చేసి కొట్టారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పిఇటి, హెచ్ఎంలను స్టేషన్‌కు తరలించారు. అయినా శాంతించని గ్రామస్థులు పోలీసుస్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. లైంగికంగా వేధించిన పిఇటిని అప్పగించాలని ధర్నా చేశారు. ఈ క్రమంలో గ్రామస్థులతో వాగ్వాదానికి దిగిన హోంగార్డు ప్రతాప్‌పై కూడా గ్రామస్థులు దాడి చేశారు. పిఇటి సంగ్రామ్‌పై కఠినచర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలిక తండ్రి సాయిలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కంగ్టి సీఐ రాజశేఖర్, ఎస్.ఐ. నారాయణ విచారణ జరిపి జిల్లా విద్యాధికారికి సమాచారం అందించారు. విద్యాధికారి పాఠశాలను సందర్శించి అక్కడి గ్రామస్థులు, అధికారులతో విచారించి జరిగిన సంఘటన విషయాలను జిల్లా కలెక్టరుకు పంపించారు. దీంతో కలెక్టరు పాఠశాల ప్రధానాచార్యులు, పిఇటిని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు.



శుక్రవారం రాజ్‌భవన్ వద్ద రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

# మేమంతా కలిసిపోయాం.. విభేదాలు లేవని మేడంకు చెప్పాను

## జూలై 7 తరువాత తెలంగాణలో ప్రియాంక పర్యటన

## సోనియా, ప్రియాంకలను కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, ఎఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీలను కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఇటీవల పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించినట్లు వెల్లడించారు. తెలంగాణ పరిస్థితులను సోనియాగాంధీ సానుకూలంగా విన్నారని తెలిపారు. ఖమ్మం సభకు రావాలని ఆమెను కోరానని, వీలుంటే వస్తానని చెప్పారని కోమటిరెడ్డి వివరించారు. అంతేకాదు, తెలంగాణలో కాంగ్రెస్ నేతలందరం కలిసిపోయామని ఇప్పుడు తమ మధ్య విభేదాలు లేవని కూడా మేడంకు చెప్పానని వెల్లడించారు. ఒకరి పాదయాత్రకు మరొకరు సహకరించుకుంటున్నామని ఆమె దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. కర్ణాటక పద్ధతిలోనే తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను ముందే ప్రకటించాలని కోరగా, జూలై 7 తర్వాత దీనిపై సమాచారం ఇస్తామని తెలిపారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత, ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ పర్యటన దాదాపు ఖరారు అయింది. జూలై 7 తేది తరువాత పర్యటించనున్నట్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ప్రియాంకగాంధీలతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటి అయ్యారు. ప్రియాంకతో దాదాపు 20 నిమిషాల పాటు వారు సమావేశం అయ్యారు. అనంతరం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాలో ప్రతి 15 రోజులకు ఒకసారి పర్యటించాలని ప్రియాంకగాంధీని కోరామన్నారు. జూలై 7వ తేది తరువాత పర్యటించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకురెండు, మూడు నెలల ముందే సీట్ల ప్రకటన ఉంటుందన్నారు. తెలంగాణలో ఎక్కువ ఎంపి స్థానాలు గెలవడంతో పాటు ప్రభుత్వం ఏర్పడేలా పనిచేయాలని ప్రియాంకగాంధీ సూచించారని తెలిపారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో కలిసికట్టుగా పనిచేయాలన్నారు. తన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తారా? అంటూ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అందరూ కాంగ్రెస్‌లోకి వస్తారని సమాధానం ఇచ్చారు.

# ఆరుగురు సభ్యుల నియామకాన్ని పునఃపరిశీలించాలి

## టిఎస్‌పిఎస్సీ సభ్యుల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆరుగురు టిఎస్‌పీఎస్సీ సభ్యుల నియామకాన్ని పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. టిఎస్‌పిఎస్సీ సభ్యుల నియామకాన్ని సవాల్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫసర్ ఎ.వినాయక్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. టిఎస్‌పిఎస్సీ సభ్యులను నియమిస్తూ 2021 మే 19న రాష్ట్ర ప్రభుత్వం జీవో 18 జారీ చేసిందని,నిబంధనల మేరుకు అరుగురు సభ్యుల అర్హతలు,విశిష్టతలు లేవని పిటీషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలు విన్న ధర్మాసనం...బండి లింగారెడ్డి ,కారం రవీందర్‌రెడ్డి,ఆర్. సత్యనారాయణ, రమావత్ ధన్‌సింగ్, సుమిత్ర ఆనంద్ తనోబా, ఆరవెల్లి చంద్రశేఖర్ నియమాకం పరిశీలించాలని ఆదేశించింది. ఆరుగురు సభ్యుల అర్హతలు,విశిష్టతలు పరిశీలించాలని,3 నెలల్లో కసరత్తు పూర్తి చేయాలని సూచించింది. ఆరుగురి నియామకం ప్రభుత్వ తాజా కసరత్తుకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. టిఎస్‌పిఎస్సీ చైర్మన్, సభ్యుల శక్తి సామర్థ్యాలు ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే ఆరుగురి నియమకాన్ని రద్దు చేయాలన్న ప్రశ్న ప్రస్తుతం అవసరం లేదన్న ధర్మాసనం ఆరుగురి నియామకం ప్రభుత్వం తాజా కసరత్తుకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది.

# సరికొత్త పాలనలో గ్రేటర్

## దేశంలో మొదటిసారిగా అందుబాటులోకి వచ్చిన వార్డు కార్యాలయాలు




**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో సరికొత్త పరిపాలన ప్రారంభమైంది. శుక్రవారం నగర వ్యాప్తంగా వార్డు కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ఈ వార్డు కార్యాలయాలను ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా వార్డు కార్యాలయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చారు.

జిహెచ్‌ఎంసి పరిధిలో సమస్యల పరిష్కారంలో నగర వాసులకు మరింత చేరువ అయ్యేందుకు వీటిని తీసుకుని వచ్చారు. దీని ద్వారా పాలన వికేంద్రరణ జరగడంతో పాటుప్రజలకు సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా పాలన వికేంద్రీకరణలో భాగంగానే ఈ వార్డు కార్యాలయాలకు శ్రీకారం చుట్టారు. వార్డు పాలన చేయాలనే వినూత్న ఆలోచనతో వీటికి ప్రారంభించారు. వార్డు పరిపాలన అధికారంతో పాటు మొత్తంగా వార్డులో 10 మంది అధికారులు అందుబాటులో ఉండనున్నారు.

ఇంజనీరింగ్, ఎంటమాలజీ, యుబిడి, యుసిడి, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, విద్యుత్, జలమండలి అధికారులు, రిసెప్షన్ ఉండనూన్నరు. 150 వార్డులలో అధికారులు ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. దీంతో ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతాయన్న ఆలోచనతో వార్డు కార్యాలయాలకు శ్రీకారం చుట్టారు. సమస్యలు ఎంత సమయంతో, ఎన్ని రోజులలో పరిష్కారం చేయాలనే సిటిజన్ చార్టన్ కూడా ఏర్పాటు చేశారు. ఈ సరికొత్త ఒరవడితో ప్రజలకు పాలన మరింత అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ప్రధాన ఉద్దేశం.

# భారత్‌కు రెండో రాజధాని హైదరాబాద్

## మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు

**కరీంనగర్, ప్రభాతవార్త :** భారత్‌కు రెండో రాజధానిగా హైదరాబాద్‌ను చేయాలని ఎప్పుడో భావించారని, దానిని సాధించటానికి పార్టీలు అన్ని కలిసి కట్టుగా రావాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని డా: బిఆర్ అంబేడ్కర్ ఎప్పుడో రాశాడని, తన వ్యక్తిగత అభిప్రాయం కూడా అదే అన్నారు. బంగారు తెలంగాణ ఆకాంక్ష కూడా హైదరాబాద్ రెండో రాజధానిగా ఉపయోగపడుతుందన్నారు. దేశంలో బీజేపీకి మంచి స్కోప్ ఉందని, ఫిక్స్‌డ్ డిపాజిట్ల లాగా దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ పేరిట ఉన్నాయని, మిగిలిన పార్టీల ఓట్లు జాయింట్ అకౌంట్లలో ఉంటాయని వాటిని విడిపించుకోవాల్సిన సత్తా తమ నాయకులపై ఉందన్నారు. తాను ఎంపీగా ఎన్నికై 25 సంవత్సరాలు పూర్తి అయిందన్న విద్యాసాగర్ రావు తాను గతంలో ఇచ్చిన పిలుపులన్నీ కూడా ఆచరణలోకి వచ్చాయన్నారు. కరీంనగర్ పోరాటాలు బీజేపికి ఎంతో మేలు చేస్తాయన్నారు. కరీంనగర్ జిల్లా కల్లోల జిల్లా కాదు అని కూడా తాను ఆరోజే చెప్పానని, జిల్లా అభ్యున్నతి వెనుక అన్ని పార్టీల కృషి ఉందని సాగర్ జీ అన్నారు. కరీంనగర్ తనకు జన్మభూమితో బాటు కర్మభూమి అని కూడా ఆయన అన్నారు.

# దిగ్విజయంగా కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాలు

## మరో వారం కొనసాగనున్న సంబురాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు కన్నులపండువగా సాగుతున్నాయి. సబ్బండ వర్ణాల సంపూర్ణ మద్దతుతో దిగ్విజయంగా రెండు వారాలు పూర్తి చేసుకున్నాయి. ఈ మేరకు దశాబ్ది ఉత్సవ ప్రగతి నివేదికను ముఖ్యమంత్రి కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది. ప్రతి రోజు ఓ రంగంలో చేపడుతున్న వేడుకకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. ఉమ్మడి పాలనలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులు, పడ్డ అవమానాలను తలచుకొటున్నారు. స్వరాష్ట్రంలో నేడు సగర్వంగా బతుకుతున్న తీరు,అందుకు కారకుడైన ముఖ్యమంత్రి కెసిఆర్ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 2వ తేదీన తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరవీరులకు ఘన నివాళి అర్పించడంతో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు మొదలయ్యాయి.

గన్‌పార్క్‌లో సిఎం కెసిఆర్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. తర్వాత సచివాలయంలో దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం రెండో రోజు(3వ తేదీన) రైతు దినోత్సవం నిర్వహించింది. రైతుబంధు,రైతుభీమా, 24గంటల నిరంత విద్యుత్ అందజేత,ధాన్యం కొనుగోలు తదితరమైన విషయాలపై ప్రజల్లోకి తీసుకెళ్లారు. తమ కష్టాలను తీర్చిన రైతుబిడ్డ కెసిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. 4వ తేదీన సురక్ష దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పోలీసులు,కార్లు,బైక్ ర్యాలీలు నిర్వహించారు. 5వ తేదీన అన్ని నియోజకవర్గాల్లో విద్యుత్ విజయోత్సవాలు నిర్వహించారు. రాష్ట్రంలో విద్యుత్‌ఉత్పత్తి,సరఫరా,పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రభుత్వం గడిచిన 9 ఏళ్లలో రూ.97,321 కోట్లను ఖర్చు చేసింది. 6వ వ తేదీన పరిశ్రమలు,ఐటీ దినోత్సవం నిర్వహించారు. వేల సంఖ్యలో పరిశ్రమలు, లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల సంఖ్యలో ఉద్యోగాల కల్పన ప్రపంచ దిగ్గజ సంస్థల పెట్టుబడిదారులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా తెలంగాణ మారింది. ఐటీ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటుతున్నది. 7వ తేదీన సాగునీటికి స్వర్ణయుగంపై ఉత్సవాలు జరిగాయి.

సాగునీటి దినోత్సవం రోజు గోదావరి జలాల నుంచి 90 టిఎంసీల నీటిని వాడుకోలేని దుస్థితి నుంచి కాళేశ్వరం పూర్తి చేసుకుని 400 టిఎంసీల నీటిని వాడుకునే స్థాయికి ఎదిగిన తీరుపై ప్రస్తావించారు. 8వ తేదీన చెరువుల పండుగను నిర్వహించారు. 9వ తేదీన సంక్షేమ ఉత్సవాలను నిర్వహించారు. సబ్బండ వర్ణాల సంక్షేమానికి పథకాల రూపకల్పన వాటి అమలులోనూ తెలంగాణ దేశానికే రోల్‌మాడల్‌గా నిలుస్తున్నది. 10వ రోజు రాష్ట్ర సుపరిపాలనపై ఉత్సవాలు జరిగాయి. 11వ రోజు (జూన్ 11న) రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య దినోత్సవం జరిగింది.

రాష్ట్రంలోని కవులు,కళాకారులు,రచయితలను ఘనంగా సన్మానించారు. 12వ తేదీన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ చేపట్టారు. 13న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవంలో పెద్ద ఎత్తున మహిళలు,మహిళా ఉద్యోగులు, అధికారులు,మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 14న వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ రోజు నిమ్స్‌లో దశాబ్ది ఉత్సవాలకు గుర్తుగా 2000 పడకలతో కూడిన ఆసుపత్రి భవన నిర్మానానికి సిఎం కెసిఆర్ శంఖుస్థాపన చేశారు. 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంలో ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులు,ఉత్తమ మండలాల ఎంపీపీలకు సన్మానం చేశారు. 16వ తేదీన నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా ఉత్తమ మున్సిపాలిటీలు,కార్పొరేషన్ల వార్డు కౌన్సిలర్లకు,చైర్మన్లకు,మేయర్లకు ఉద్యోగులకు సన్మానం చేశారు. ఇదే రోజు నుంచి వార్డు పాలనను ప్రారంభించారు.

# భార్యను నాటుతుపాకీతో కాల్చిన భర్త

## పరిస్థితి విషమం

**జూలూరుపాడు, ప్రభాతవార్త:** కట్టుకున్న భార్యను భర్త నాటు తుపాకీతో కాల్చిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని భోజ్యాతండా పంచాయతీ పుల్లుడు తండాలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. తండాకు చెందిన లావుడియా శంకర్ అలియాస్ సామ క్షణికావేశానికి గురై తన భార్య శాంతిని ఇంట్లో ఉన్న నాటు తుపాకీతో కాల్చాడు. వీపు భాగంలో కాల్చడంతో వెన్నుపూస దెబ్బతినడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు ఆమెను కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

విషయం తెలుసుకున్న కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ హుటాహుటిన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. భర్త శంకర్‌తో పాడు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్వారా నాటు తుపాకీ వచ్చినట్లు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. అర్ధరాత్రి పోకలగూడెం గ్రామస్తుడు, మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతనే నాటు తుపాకీని తయారు చేశాడా.. లేక మరెవరైనా నాటు తుపాకీ తయారు చేస్తున్నారా? ఇంకా పాపకొల్లు చుట్టు పక్కల గ్రామాల్లో ఎంత మంది దగ్గర నాటు తుపాకీలు ఉన్నాయి అనే కోణంలో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు.

**అడవి జంతువుల వేటపై**

**విచారణ చేపట్టిన ఫారెస్టు అధికారులు..**

పుల్లుతండా గ్రామంలో నాటు తుపాకీతో కాల్పులు జరిపిన వ్యక్తి నిత్యం అడవి జంవుతుల వేట కోసం అడవులకు వేటకు వెళ్లే వాడని గ్రామస్తులు తెలపడంతో అప్రమత్తమైన ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. ఇంకా ఎంతమంది దగ్గర నాటు తుపాకులు ఉన్నాయి.. ఎవరెవరు అడవుల్లో వేటకు వెళ్తున్నారు అనే కోణంలో ఫారెస్టు సిబ్బంది విచారణ ముమ్మరం చేశారు.

# నన్ను ఎపి ముఖ్యమంత్రిని చేయండి

# 'సురక్షాంధ్ర' చేసి చూపిస్తా

## ధర్మపరిరక్షణ, ప్రజాభివృద్ధి జనసేన లక్ష్యం: పవన్

**కాకినాడ బ్యూరో/ సిటీ, జూన్ 16, ప్రభాతవార్త:** దుర్మార్గపు వైసిపి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో నేరమయంగా మారిపోయిందని, ఆంధ్రప్రదేశ్‌ను సురక్షాంధ్ర ప్రదేశ్ చేయటమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని, జనసేన పార్టీ అధ్య క్షులు పవన్ కళ్యాణ్ ఉపోద్ఘాటించారు. ఈనెల 14 నుండి కాకినాడజిల్లా నుండి ప్రారంభమైన వారాహి యాత్రలో భాగంగా శుక్రవారం పిఠా పురం ఉప్పాడ బస్టాండ్ నందు వారాహి వాహ నం నుండి పవన్‌కళ్యాణ్ ప్రసంగించారు. ఆద్యాం తం వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రౌడీ లు గుండాలతో రాష్ట్రం నిండిపోయిం దన్నారు. మహిళలకు రక్షణలేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 219 దేవాల యాలపై దాడులు చేస్తే ఒక్కర్ని కూడా అరెస్టు చేయకపోవడం చూస్తుంటే మనస్సు తరుక్కు పోతుందన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించే తాను ఇతర మతాలను గౌరవిస్తానన్నారు. కాని రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం మతాల మధ్య గొడవలు పెడుతూ ఓట్లు పొందాలని చూస్తు న్నారన్నారు. గూండాలు, రౌడీలు మనల్ని పాలిస్తుంటే మనం ఎందుకు పడాలన్నారు. ఈ గుండాలనీ, రౌడీలను గద్దే దించి గుడ్డలూడదీసి కొట్టాలన్నారు. సాక్షాత్తు దత్తాత్రే యుడు కలియుగంలో శ్రీపాద వల్లభునిగా జన్మిం చిన పిఠాపురం రావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తానన్నారు. బటన్ నొక్కుడు అంటూ ప్రజల ప్రాణాలను నొక్కేస్తున్న వైసిపి పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెప్పాలన్నారు. పిఠాపురం నియోజకవర్గం నుండి రోజుకు రెండు కోట్ల రూపాయలు విలువ చేసే మట్టి కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మనిషి భీమాస్ రెడ్డి పట్టుకుపోతూ అడ్డు వచ్చిన వార్ని బెదిరిస్తూ బ్రతుకుతున్నాడని ఇలాంటి వారి కాళ్ళు, కీళ్ళు ఇరగొట్టి జైలుకు పంపాలన్నారు. ఉపాధి లేక ప్రజలు చాలా దారుణమైన జీవితం గడుపుతున్నారన్నారు. ఉపాధి పెంచే విధంగా జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. సొంత బాబాయ్‌ను చంపేసి అమాయకుడిలా మాట్లాడటం వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ముఖ్యంగా చేనేత, మత్స్యకార వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని జనసేన పార్టీ న్యాయం చేసిందని అన్నారు. పది సంవత్సరాల కాలం నుండి కష్టపడుతున్నానని తనకు ముఖ్యమంత్రి అవకాశం కల్పిస్తే రాష్ట్రం రూపు రేఖలు మార్చి తీరతానన్నారు. వైసిపి పార్టీ వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే గుడ్డలూడదీసి కొడతానన్నారు. శ్రీపాద, శ్రీ వల్లభ సాక్షిగా అడుగుతున్నాను.. నాకు ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వండన్నారు. ట్యాక్సులు పెంచి సంక్షేమం పథకాలు ఇవ్వడం ప్రజలను మోసం చేయటమే కదా.. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు.

విద్యుత్ సరిగా ఇవ్వకుండా బిల్లులు పెంచేసే పాశవిక ప్రభుత్వం వైసిపి అని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే రాష్ట్రంలో సరికొత్త ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తానన్నారు.



శుక్రవారం పిఠాపురంలో స్థానికులతో మాట్లాడుతున్న జనసేనాని పవన్ కల్యాణ్

# తెలంగాణ జనసమితి ఏ పార్టీలో విలీనం కాదు

## జూపల్లి కృష్ణారావుతో సంపత్, కోదండరాం భేటీ

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ జనసమితిని వేరే ఇతర పార్టీల్లో విలీనం చేయబోతున్నామని వస్తున్న వార్తలు సత్యదూరమని వాస్తవం కాదని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం స్పష్టం చేశారు. తమ అస్థిత్వాన్ని కాపాడుకుంటూనే ఒక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాలనే ఆలోచన మాత్రమే తమకు ఉందని పేర్కొన్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ భేటి అయ్యారు. శుక్రవారం ఉదయం జూపల్లి ఇంటికి బ్రేక్ ఫాస్ట్‌కు వెళ్లిన సంపత్‌కుమార్ వెంట తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం సైతం ఉన్నారు. జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సంపత్ భేటి ప్రాధాన్యత సంతరించుకుంది.



# వెంకన్న అభిషేకసేవలో ఎపి హైకోర్టు తాత్కాలిక సిజె జస్టిస్ శేషసాయి

**తిరుమల, జూన్ 16ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి కుటుంబంతో కలసి ఏడుకొండల వెంకన్న అభిషేకసేవలో పాల్గొన్నారు. వేకువజామున ఆలయం వద్దకు విచ్చేసిన న్యాయమూర్తులకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆనందనిలయంలో కొలువైన దివ్యమంగళరూపానికి (మూలవిరాట్టుకు జరిగిన)అభిషేకసేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. కానుకలు సమర్పించారు .రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టు, హైకోర్టు తాత్కాలిక సిజె న్యాయమూర్తులు జస్టిస్ మిశ్ర, జస్టిస్ శేషసాయి కుటుం బసభ్యు లకు తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోబాటు తిరుపతి జిల్లా ఫోర్టు పోలియో న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ కిలారి, జిల్లాజడ్జి జస్టిస్ బీమారావు, జస్టిస్ గురు నాథ్, కోర్టు ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనంజయనాయుడు ఉన్నారు.

# నెహ్రూ పేరు తొలగించి ప్రధానమంత్రుల మ్యూజియంగా మార్పు



**న్యూఢిల్లీ, జూన్ 16:** భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఏర్పాటైన ది నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్‌ఎంఎంఎల్) పేరును ప్రైమ్‌మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్చారు. చారిత్రక తీన్‌మూర్తి కాంప్లెక్స్‌లో ప్రధానమంత్రి మ్యూజియం (ప్రధానమం త్రి సంగ్రహాలయ)ను ప్రారంభించి యేడాది కాలం దాటిన తర్వాత ఎన్‌ఎంఎంఎల్ పేరు మార్చారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన సమావేశమైన నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ ప్రత్యేక సమావేశంలో పేరు మార్పుపై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని శుక్రవారం కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఎన్‌ఎంఎంఎల్ సొసైటీకి రాజ్‌నాథ్ సింగ్ ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.

సంస్థ ప్రస్తుత కార్యకలాపాలను ప్రతిబింబించేలా గ్రంథాలయం పేరు ఉండాలని ఎన్‌ఎంఎంఎల్ కార్యనిర్వాహక మండలి అభిప్రాయపడి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారని మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొన్నది. మ్యూజియానికి సంగ్రహాలయ అనే పదాన్ని చేర్చడం ద్వారా స్వతంత్ర భారత ప్రజాస్వామ్య సామూహిక ప్రస్థానాన్ని, దేశ నిర్మాణంలో, పురోభివృద్ధిలో ప్రతీ ప్రధానమంత్రి అందించిన సేవలను వెలుగులోకి తెస్తున్నట్లుగా ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఈ మ్యూజియంను ప్రధానమంత్రులందరికీ అంకితం చేయాలన్న యోచనను ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2016లో ప్రతిపాదించారు. కాగా, ఆ క్రమంలోనే 2016 నవంబరులోనే నిర్వహించిన ఎన్‌ఎంఎంఎల్ కార్యనిర్వాహక మండలి 162వ సమావేశంలో ఆమేరకు ఆమోదం తెలిపి తీన్‌మూర్తి ఎస్టేట్‌లో ప్రధానమంత్రులందరి కోసం ఓ మ్యూజియం నిర్మాణం చేపట్టారు. కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయిన తర్వాత 2022 ఏప్రిల్ 21న 'ప్రధానమంత్రి సంగ్రహాలయ'ను ప్రజలు సందర్శించేందుకు అందుబాటులోకి తెచ్చారు. కాగా, గురువారం నిర్వహించిన సొసైటీ సమావేశంలో ఎన్‌ఎంఎంఎల్ కార్యనిర్వాహక మండలి ఛైర్మన్ నృపేంద్ర మి శ్రా.. ప్రధానమంత్రుల మ్యూజియం పేరు మార్పు ఆవశ్యకతను వివరించారు. ప్రజాస్వామ్యం విషయంలో దేశం అకుంఠిత నిబద్ధతను వ్యక్తీకరించేలా సంస్థ పేరు ప్రతిబింబించేల ఉండాలని, అందులో భాగంగానే ఎన్‌ఎంఎంఎల్ పేరు మార్చారని మిశ్రా వివరించారు. సంస్థ పేరు మార్పు ప్రతిపాదనను రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతించారు. పేరు మార్చుకున్న ఈ మ్యూజియంలో జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నరేంద్రమోడీ వరకు ప్రధానమంత్రులందరు ప్రజాస్వామ్య దేశానికి అందించిన అందిస్తున్న సేవలను, ఎదుర్కొన్న సవాళ్లను ప్రదర్శిస్తారు.

ఓ సంస్థగా దేశ ప్రధానులు వారివారి హాయాంలలో చేపట్టిన అభివృద్ధిని, దేశానికి చేసిన సేవలను ఇంద్రధనుస్సులోని విభిన్న రంగులతో రాజ్‌నాథ్‌సింగ్ పోల్చారు. 1929-30 కాలంలో తీన్‌మూర్తి భవనాన్ని నిర్మించారు. ఆ భవనాన్ని అప్పటి దేశ కమాండర్ - ఇన్ - చీఫ్ అధికార నివాసంగా వినియోగించారు. ఆ తర్వాత.. 1948 ఆగస్టు నుంచి తీన్‌మూర్తి భవనం దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అధికార నివాసంగా వినియోగించారు.

1964 మే వరకు అంటే తాను మరణించే వరకు.. నెహ్రూ 16 యేళ్లపాటు ఆ భవనంలో నివసించారు. అదే యేడాది నవంబరు 14న నెహ్రూ 75వ జయంతి సందర్భంగా తీన్‌మూర్తి భవనాన్ని అప్పతి అధ్యక్షుడు ఎస్.రాధాకృష్ణన్ దేశానికి అంకితం చేస్తూ అందులో నెహ్రూ మెమోరియల్ మ్యూజియంను ప్రారంభించారు. అయితే రెండేళ్ల తర్వాత.. ఎన్‌ఎంఎంఎల్ సొసైటీని ఏర్పాటు చేసి దాన్ని నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి అలాగే కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా.. 2022 ఏప్రిల్ నుంచి తీన్‌మూర్తి క్యాంపస్ ప్రధానమంత్రుల సంగ్రహాలయగా వినియోగిస్తున్నారు.

# కలెక్షన్ల చరిత్ర సృష్టిస్తున్న 'ఆదిపురుష్': నిర్మాతలు వెల్లడి

ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం విడుదలైన 'ఆదిపురుష్' బాలీవుడ్ డైరెక్టర్ ఓంరౌత్ దర్శకత్వంలో రామాయణ మహాగ్రంథం ఆధారంగా నిర్మితమైంది.. రెబల్‌స్టార్ ప్రభాస్ రాముడిగా, కృతిసనన్ సీతగా నటించారు.. ఈచిత్రం విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్ ద్వారా అనేక రికార్డులను బద్దలు కొట్టింది.. తాజాగా విడుదలైన రోజు నుంచి సూపర్ కలెక్షన్లు సొంతం చేసుకుంది.. రూ.550 కోట్ల భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈసినిమాకు మార్నింగ్‌షో నుంచే మంచి స్పందన దన్నారు. కచ్చితంగా ఫస్ట్‌వీక్ ఆల్ టైం రికార్డు ఈసినిమా సాధిస్తుందని మేం భావిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. పీపుల్స్ మీడియా కృతి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు ఇచ్చిన సపోర్ట్‌కు ధన్యవాదాలు అన్నారు.. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్‌లో సినిమాను ఎంజాయ్ చేయాలని కోరారు. వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ, ఈసినిమా మాకు రావ టానికి కారణమైన వంశీ, విక్కీ, ప్రమోద్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు




వచ్చింది.. దీంతో యూనిట్ సక్సెస్‌మీట్‌ను శుక్రవారం సాయంత్రం నిర్వహించింది.. యువి క్రియేషన్స్ వంశీకృష్ణరెడ్డి హాజరయ్యారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి మాట్లాడుతూ, మేం మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, ఎల్ఎల్‌పి వైజాగ్‌లో పెట్టి ఇంచుమించు ఇది ఆరో నెల అన్నారు. మేం ఆదిపురుష్ సినిమా మా ప్రయత్నం చేస్తే వచ్చింది అనేదానికన్నా. ఆ రాముడు భక్తుడిగా మా మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌ను ఎంచుకున్నారనేది మా నమ్మకం అన్నారు. ఈ జనరేషన్‌లో ప్రతి ఒక్కరికీ , ప్రతి ఒక్క ప్రేక్షకుడికి ఇలాంటి గొప్పసినిమా తీసుకెళ్లటానికి మాకు గొప్ప అవకాశాన్ని ఆ శ్రీరాముడు ఇచ్చాడని భావిస్తున్నామని అన్నారు. ఈచిత్రానికి ఫ్యామి లీస్ కూడ ఎక్కువగా వస్తున్నారని తెలిపారు. నైజాంలో మల్టీప్లెక్స్ పరంగా చూస్తే 1000 స్క్రీన్స్‌కు పైగా ప్రదర్శించిన సినిమా ఇదే అన్నారు. ఇంతకుముందు ఏ సినిమాకు కూడా ఇలా జరగలే అని అన్నారు. తొలుత ప్రభాస్‌గారికి కలవటం జరిగిందని, త్రీడీలో చాలా బాగుంటుందని చెప్పారని అన్నారు. ఇవాళ ప్రేక్షకులు కూడ అదే చెబుతున్నారని అన్నారు.. త్రీడీలో చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నామని అంటున్నారని పేర్కొన్నారు. ఫ్యామిలీస్‌కూడ ఫస్ట్‌డే నాడే వచ్చారని అన్నారు. హాలీవుడ్ సినిమా ఎలా ఉంటుందో అంత గొప్పగా గ్రాఫిక్స్‌తో ఈసినిమాను దర్శకుడు మలిచారన్నారు. మన రామాయణ కథ తర్వాతి తరాల వారికి అలాగే ఇప్పటి జనరేషన్‌కు చాలా సులభంగా అర్థమయ్యేరీతిలో తీసి దర్శకుడు గొప్ప ప్రయత్నం చేశార న్నారు. ఆయన చేసిన ప్రయత్నానికి అద్భుతమైన స్పందన వస్తోం దన్నారు. అందరూ రూ.3వేల కోట్లు పెట్టే హాలీవుడ్ సినిమాలతో మన ఆదిపురుష్‌ను పోలస్తున్నారని, ఇది మనం సాధించిన అచీవ్‌మెంట్ అని అన్నారు.

# ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ 'ఎల్‌జిఎం'

ఇండియన్ క్రికెట్ హిస్టరీలో సక్సెస్‌ఫుల్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై 'ఎల్‌జిఎం' సినిమాను రూపొంది స్తున్నారు. తమిళంలో రూపొందుతున్న ఈచిత్రాన్ని తెలుగు లోనూ విడుదల చేస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కు తున్న ఈచిత్రాన్ని రమేష్ తమిళ్‌మణి దర్శకత్వంలో ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాక్షి ధోని నిర్మిస్తున్నారు. సినిమా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ మూవీ పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుంటోంది..







త్వరలోనే ట్రైలర్, ఆడియో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్రసింగ్ ధోనీ, సాక్షి ధోనీ పాల్గొననున్నారు. ఈసందర్భంగా దర్శకుడు రమేష్ తమిళ్ మణి మాట్లాడారు. కుటుంబం అంతా కలిసి చూసే ఫ్యామిలీ డ్రామాగా ఎల్‌జిఎం సినిమాను రూపొంది స్తున్నామని అన్నారు. సినిమా నవ్విస్తూనే ప్రేక్షకుల గుండెలను తాకు తుందన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆశీర్వదిస్తారని భావిస్తున్నా మన్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో 7 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సాధించింది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఎల్‌జిఎం చిత్రానికి రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహించటంతోపాటు మ్యూజిక్‌ను కూడ అందించారు. యోగిబాబు, మిర్చి విజయ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.

న్యూ ఫొటోలుక్: ఈషారెబ్బా




# విశ్వక్‌సేన్ 'విఎస్11'లో రత్నమాలగా అంజలి

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే అత్యంత వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తోంది. నిర్మా తలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య గొప్ప అభిరుచితో నిర్మిస్తున్న చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్న సంగతి తెలిసిందే.. ఇపుడు ఈప్రముఖ నిర్మాణ సంస్థ నుంచి ఆసక్తికరమైన చిత్రం 'విఎస్ 11' వస్తోంది.. ఈసినిమాలో బహుముఖ ప్రతిభావంతుడు యంగ్ అండ్ డైనమిక్ హీరో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్నారు. ఈ యాక్షన్ డ్రామా చిత్రాలో యువ నటుడు విశ్వక్‌సేన్ క్రూరమైన పాత్రను పోషిస్తున్నారు. భారీస్థాయిలో



రూపొందుతున్న ఈచిత్రానికి కృష్ణచైతన్య రచయితగా, దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విలక్షణ నటి అంజలి పుట్టినరోజు (జూన్16) సందర్భంగా ఈసినిమా నుంచి ఆమె ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసి శుభాకాంక్షలు తెలిపింది.. ఈసినిమాలో ఆమె రత్నమాలగా కన్పించనున్నారు.. అంజలి ఉత్తమమైన పాత్రలను, స్క్రిప్టులను ఎంచుకుంటారు. ఆమెకు ప్రేక్షకుల్లో మంచి ఫాలోయింగ్ ఉంది. రత్నమాల క్యారెక్టర్‌తో ఆమె మాస్ ప్రేక్షకులను అలరించనున్నారు. లిటిల్ మేస్ట్రో యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన విశ్వక్ సేన్ గంగానమ్మ జాతర, రాగ్స్‌టు రిచ్స్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. క్రూరమైన వ్యక్తి కథను చూసేందుకు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# విజయ్ దేవరకొండ చిత్రం రెగ్యులర్ షూటింగ్



విజయ్ దేవరకొండ 12వ సినిమా మొదటి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. గౌతమ్ తిన్ననూరి దర్శ కత్వంలో ఈ చిత్రం రాబోతోంది.. ఈ పీరి యాడికల్ డ్రామాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. సితా ర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూ న్‌ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈసిని మా శుక్రవారం సారథి స్టూడి యోస్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. అవార్డు విన్నింగ్ స్పోర్ట్స్ డ్రామా జెర్సీతో మంచి దర్శకుగా పేరు తెచ్చుకున్న దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, రౌడీబాయ్ ది విజయ్ దేవర కొండతో చేస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై అంచ నాలు పెరిగాయి.. తెలుగు చిత్రసీమలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్లలో ఒకరైన శ్రీలీల హీరోయిన్‌గా ప్రకటించటంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.. భారత దేశంలోని అగ్రశ్రేణి సంగీత దర్శకుల్లో ఒకరైన అనిరుధ్ రవిచందన్ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి విజయ్ దేవరకొండ కొత్త పోస్టర్‌ను యూనిట్ విడుద లచేసింది.. ఈ పోస్టర్‌లో పోలీసు గెటప్‌లో గన్ పట్టుకుని విజయ్ చాలా ఇంటెన్స్‌గా కన్పిస్తున్నారు.

# ఓటిటిలో అలరించనున్న 'ఇంటింటి రామాయణం'



ఒక అద్భుతమైన సినీ ఉత్సవం.. అదే 'ఇంటింటి రామాయణం'.. ప్రేమ. హాస్యం, ఉత్కంఠ సహా అన్ని అంశాలు కలయికగా రూపొందిన చిత్రమిది.. ప్రముఖ తెలుగు ఓటిటి ఆహా సమర్పణలోన ఆహా స్టూడియోస్, సితార ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించాయి.. జూన్ 23 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే చిత్రమిది.. నరేష్ వికె, రాహుల్ రామకృష్ణ, నవ్యాస్వామి, గంగవ్వ, బిత్తిరి సత్తి తమదైన నటనతో అలరించారు. మంచి కథ కథనాలతోపాటు నటీనటుల అద్భుతమైన పెర్ఫామెన్స్‌లు, ఆకట్టుకునే విజువల్స్ ప్రేక్షకులను అలరించనున్నాయి..

# స్మార్ట్ ఫోన్ థ్రిల్లర్ 'మాయా పేటిక'



విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్‌కౌర్, రజత్ రామన్ ప్రధానపాత్రల్లో నటించిన స్మార్ట్ ఫోన్ థ్రిల్లర్ మూవీ 'మాయా పేటిక'.. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్ మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈ చిత్రాన్ని జూన్ 30న విడుదల చేస్తున్నారు. మొబైల్ ఫోన్ ప్రధానంగా సాగే సినిమా ఇది.. అలాగే మొబైల్ మన జీవితాల్లో ఎంత కీలకంగా మారిందనే విషయాలను కూడ ఇందులో చూపిస్తున్నారు. ఈసినిమా నుంచి వచ్చిన ఫస్ట్ గ్లింప్స్, లిరికల్ వీడియోలకు మంచి స్పందన వచ్చింది.. తాజా గా ఈచిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఈ ప్రపంచ మంతా సెల్‌ఫోన్‌కి ఎలా దాసోహమైందనే విషయాన్ని ట్రైలర్‌లో చూపించారు.. అలాగే ఈ సినిమాలో స్మార్ట్‌ఫోన్ హీరో.. తనే ఈ కథను అందరికీ చెబుతుంది.. అందరి జీవితాల్లో తనొక భాగంగా ఎలా మారిపోయాననే విషయాన్ని వివరిస్తుంది. అధి కారం, ప్రేమ, డబ్బుతో పాటు స్మార్ట్ ఫోన్స్ అనేవి ఎంత ఇంపార్టెంటో ఈసినిమాలో చూపించనున్నారు. ఈట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. పృధ్వీరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, నటించారు.

# 'నాతో నేను' టీజర్ రిలీజ్

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజ్‌పుత్, ఐశ్వర్య, రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'... ఈచిత్రం టీజర్‌ను నిర్మాత రాజ్ కందుకూరి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీజర్‌గా సినిమా పాయింట్ నచ్చిందన్నారు. కొత్తగా అన్పించిందన్నారు. ఈ మధ్య కాలంలో కొత్తలైన్, కొత్త టీమ్ చేసే ప్రతి సినిమా సక్సెస్ అవుతోందన్నారు. కథలో



కొత్తదనం ఉందన్నారు. చక్కటి కథనం, సస్పెన్స్ క్యారీచేస్తే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారని అన్నారు. టీమ్‌కు అభినందనలు అని అన్నారు. చిత్ర దర్శకుడు శాంతికుమార్ తూర్లపాటి మాట్లాడుతూ, జబర్దస్త్ కమెడియన్‌గా ప్రేక్షకులు నన్ను ఆదరించారని, ఇపుడు ఇంకో అడుగు ముందుకేసి దర్శకుడిగా తొలిప్రయత్నం చేశానని అన్నారు. కథ, మాటలు, పాటలు నేను రాసుకుని చక్కని నిర్మాతల సహకారంతో ఈసినిమాను పూర్తిచేయటం జరిగిందన్నారు. త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

# ఫన్‌టాస్టిక్ ఎంటర్‌టైనర్‌గా 'జిలేబి'



సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ, ఎస్ఆర్‌కే ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు.. విజయ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతు న్నారు.. ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరోయి న్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన జిలేబి ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా విడుదల చేసిన ఈ చిత్రం టీజర్ ఫన్‌టాస్టిక్ ట్రీట్‌ను ఇచ్చింది.. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది.. టీజర్ మిడిల్‌లో వచ్చిన హారర్ ఎలిమెంట్ హిలేరియస్‌గా అన్పించింది.. దర్శకుడు విజయభాస్కర్ ఫన్‌ఫుల్ యూత్ ఎంటర్‌టైనర్‌ను అందించ బోతున్నారని టీజర్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. టీజర్‌లో శ్రీకమల్, శివాజి రాజశేఖర్ ప్రజెన్స్ ఆకట్టుకుంది.. మణిశర్మ నేపథ్య సంగీతం ఫన్‌ని మరింత ఎలివేట్ చేసింది.

# 'కుట్ర' రిలీజ్‌కు రెడీ

సిరి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సిరిపురం రాజేష్ డిటెక్టివ్ పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'కుట్ర'.. ప్రీతి, గీతిక రతన్, ప్రియ దేశ్‌పాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 23న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, టిఎస్ టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషపన్ ఎక్స్ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ గుప్తా, టిఎస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎక్స్ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ, సినీ ప్రముఖులు తుమ్మలపల్లి




రామసత్యనారాయణ, లయన్ సాయివెంకట్, చిత్ర దర్శకుడు, నిర్మాత, నటుడు సిరిపురం రాజేష్, హీరోయిన్లు ప్రియ, గీతిక, ప్రీతి పాల్గొన్నారు. సిరిపురం రాజేష్ మాట్లాడుతూ, మంచిర్యాలలో 1985 నుంచి నేను జర్నలిస్టుగా పనిచేస్తున్నానని, కుట్ర నా తొలి చిత్రమన్నారు. ఇద్దరు మిత్రుల మధ్య నడిచే సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ అన్నారు. ఈనెల 23న దాదాపు 100 థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు. కార్యక్రమంలో ఏ .వెంకటేష్, మంచాల రఘువీర్, కాటెం సత్య నారాయణ, సిరిపురం సత్యనారాయణ, ముక్త శ్రీనివాస్, ఎం.సురేంద్రనాధ్‌రెడ్డి, మాదంశెట్టి సత్యనారాయణ, కొండా చంద్రశేఖర్ తదితరులు పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# అనిల్ రావిపూడిచే 'సిద్ధార్థ్‌రాయ్' సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లో దాదాపు అందరూస్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ దీప్ సరోజ్ ఇపు డు 'సిద్ధార్థ్ రాయ్' చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యేశస్వి ఈచిత్రా నికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహన్, విహిన్ క్రియేషన్స్



పతాకాలపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్‌రాణి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ఈచిత్రం నుంచి 'చెలియా చాలు. ' అనే పాటను లాంచ్ చేసి టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.. రధన్ ఈపాటన సోల్‌ఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు.. వి. యశస్వి అందించిన సాహిత్యం పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.. సంజిత్ హెగ్డే వాయిస్ మెస్మరైజింగ్‌గా ఉంది.. ఈ పాటలో హీరోని ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేయటం క్యూరియాసిటీని పెంచేసింది.


# దేవాస్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెం4 ప్రారంభం

దేవాస్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెం.4గా శ్రవణ్‌రెడ్డి, రియా కపూర్ ప్రధానపాత్రల్లో వాసుదేవ్ పిన్నమరాజు దర్శకత్వంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా భారతదేశపు మొట్టమొదటి సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ డ్రామాను రూపొందిస్తున్నారు. శ్యామ్ దేవభక్తుని నిర్మిస్తున్నారు. ఈచిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి



అజయ్ ఘోష్ క్లాప్ ఇచ్చారు. సుహాస్ దేవభక్తుని కెమెరా స్విచ్చాన్ చేశారు.. జెమినీ కిరణ్ స్క్రిప్టును అందించారు. తొలిసన్నివేశానికి వాసుదేవ్ పిన్నమరాజు దర్శకత్వం వహించారు. సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో ప్రధాన సన్నివేశాలను వర్చువల్ ప్రొడక్షన్ టెక్నాలజీలోచిత్రీకరించనున్నారు.

# ఇటు మోడలింగ్.. అటు సినిమా ఎడిటింగ్



చిత్రపరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదు. తెలిసిన వాళ్లూ పెద్దగా లేరు. సినిమాలు చూడటం ఇష్టమన్న ఒక్కకారణంతో ఈ రంగంలోకి వచ్చింది సృజన అడుసుమిల్లి. విదేశీ చదువూ పక్కనపెట్టి మేమ్ ఫేమస్‌తో తొలి తెలుగు మహిళా ఎడిటర్‌గా పరిచయమైంది.
ఆమె ప్రయాణాన్ని తెలుసుకుందాం..

అమ్మాయిలు ఇంట్లోనే ఉండాలి. ఈ పనులే చేయాలన్న నియమాలు పెట్టకుండా ఉంటే చాలు.. ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని నమ్ముతా. ఆడవాళ్లు పెద్దగాలేని రంగంలో అడుగుపెట్టానంటే నిలదొక్కుకోగలనన్న నమ్మకం, ఆసక్తే కారణం. మాది గుంటూరు. అమ్మ ఆంధ్రాకుమారి, వైద్యురాలు, నాన్న జగన్నాథరావు, నాగార్జున విశ్వవిద్యాయలయంలో విశ్రాంత జాయింట్ రిజిస్ట్రార్ బిటెక్ చదివాక ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ చేయడానికి అమెరికా వెళ్లా, చిన్నప్పట్నుంచీ సినిమాలు బాగా చూసేదాన్ని. రెండున్నర గంటలు ఓ కొత్త ప్రపంచంలో విహరిస్తున్న అనుభూతి. అయిపోయాక మాత్రం తెలియని వెలితి ఆవరించేది. అలాగని ఈ రంగంలోకి రావాలనేమీ అనుకోలేదు.

**ఎప్పుడూ సినిమానే ! ....**
అమెరికాలో యువత చదువుతోపాటు పెయింటింగ్, క్లే, మోడలింగ్ ఇలా వివిధ అంశాల్లో ప్రతిభ కనబడరచడం చేశా. ఉన్నది ఒక్కటే జీవితం. నేనూ నచ్చిందే ఎందుకు చేయకూడదు అనుకున్నా. అప్పుడు నాకు గుర్తొచ్చింది సినిమానే! దీనిలోనే ఏదైనా సాధించాలనుకున్నా. అదే అమ్మానాన్నలకు చెబితే కంగుతిన్నారు. 'నీకేం తెలుసని వెళతా'వని వారించారు. వాళ్లకి దర్శకులు శేఖర్ కమ్ముల, నగేశ్ కుకునూరు, అడవిశేషు, సదీప్ వంగలప్రయాణాన్ని వివరించాను. నా మొండి పట్టుదల చూసి కాదనలేక పోయారు. వెంటనే చదువు పక్కనపెట్టి భారత్‌కి తిరిగొచ్చేశా. ఏం చేయాలి? అన్నదే తట్టలేదు. అప్పుడే 'ద కటింగ్ ఎడ్జ్' అనే డాక్యుమెంటరీ నా కంట పడింది. అది చూశాక సినిమా చూసేప్పుడు కలిగే అనుభూతి. ఎడిటింగ్ ద్వారా అందరికంటే ముందే పొందొచ్చు కదా అనిపించింది. దీంతో ఎడిటర్ అవ్వాలనుకున్నా. మార్గాలను వెదుకుతోంటే పుణె ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ కనిపించింది. కానీ దేశీయంగా 10 సీట్లే. పోటీ ఎక్కువ. అప్పటికి అడ్మిషన్లు పూర్తయ్యాయి. ఏడాదంతా ఊరికే ఉండటం ఇష్టం లేక ముంబయిలో ఓ ప్రొడక్షన్ సంస్థలో పనిచేస్తూ 2016లో సీటూ సాధించా.

**ఆ స్పందన చూసి...** కోర్సు పూర్తయ్యాక సీనియర్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ గారి దగ్గర చేరా. రెండు సినిమాలకు సహాయకురాలిగా పనిచేశా. ఆ సమయంలో 'కలర్ ఫొటో' సినిమా చేశా. దానికి పనిచేసింది 'ఛాయ్ బిస్కెట్ ఛానెల్ వాళ్లే. నా రెజ్యూమె పంపితే ఆ సంస్థ నిర్మాతల్లో ఒకరైన అనురాగ్ ఫోన్ చేసి 'సినిమాకి ఎడిటర్‌గా చేస్తారా' అనడిగారు. అదే పూర్తిస్థాయిలో నేను పనిచేసిన తొలిచిత్రం 'మేమ్ ఫేమస్'. ఎన్నో గంటల కష్టమది. టీజర్, ట్రైలర్‌లకు వచ్చిన స్పందన చూసి ఆనందం పట్టలేకపోయా. సినిమా.. ఒత్తిడి ఉండే రంగమే! ఇష్టం వల్లే పెద్ద కష్టగా తోచలేదు. మావారు చైతన్య సాగర్. బిటెక్‌లో నా సహాధ్యాయి. 2019లో మాకు వివాహమైంది. తన ప్రోత్సాహం వల్లే రాణించగలుగుతున్నా. అమ్మాయిలకు సినిమా, ఎడిటింగ్ తగదు అన్నమాటల్ని అంగీకరించను. ప్రతిభ ఉన్న ఎవరైనా నిరూపించుకోవచ్చు. ఆసక్తి ఉందా.. శిక్షణ, అనుభవం సంపాదించుకోండి. నా వరకూ మంచి ఎడిటర్ అనిపించుకోవాలని కోరిక. ❑

# ఈ మేడప్ వేసవికి ప్రత్యేకం



మండుతున్న ఈ ఎండల్లోనూ తప్పనిసరిగా హాజరుకావాల్సిన ముఖ్యమైన వివాహాది శుభ కార్యాలు, పార్టీలుంటాయి. ఈ వేడికి ముఖానికి వేసిన మేకప్ క్షణాల్లో కరిగిపోతుంటుంది. ఇలాకాకుండా ఉండాలంటేన కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

పార్టీకెళ్లాల్సిన ముందు రోజు రాత్రి చెంచా తేనెలో పావుచెంచా చక్కెర వేసికలిపి ముఖాన్ని స్క్రబ్ చేసి శుభ్రపరచాలి. ఆ తర్వాత రెండు చెంచాల కలబంద గుజ్జులో పావుచెంచా బాదంనూనె, రెండు ఈ విటమిన్ క్యాప్స్యూల్స్ కలిపిన మిశ్రమాన్ని ముఖానికి పట్టించి అరనిచ్చి నిద్రపోవాలి. తెల్లారాక చల్లటి నీళ్లతో కడిగితే ముఖం తేమగా, మృదువుగా మారి, మేకప్‌కు సిద్ధమవుతుంది. అప్పుడు ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని సున్నితంగా రుద్ది ఆరనివ్వాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ రాసి అరనివ్వాలి. సూర్యరశ్మి ప్రభావం పడకుండా ఎస్పీఎఫ్ 30 సన్‌స్క్రీన్ ఆపై ప్రైమర్ రావాలి. ఆ తర్వాతే మేకప్ ప్రారంభించాలి.

**ఎంపిక :** వేసవిలో ఆయిల్ ఫ్రీ, వాటర్ ప్రూఫ్ మస్కారా, ఐలైనర్, లిప్‌స్టిక్ వంటివి ఎంచుకుంటే ఎండవేడికి కరగవు. అలాగే చర్మవర్ణానికి సరిపడే లేతరంగుల మాయిశ్చరైజర్, వాటర్ బేస్ట్ లైట్ వెయిట్ ఫౌండేషన్ ఈ సీజన్‌కు సరైనవి. మెరుపులమయంగా ఉండాలని షిమ్మర్ లేదా షిమ్మరీ ఉత్పత్తులను మాత్రం వినియోగించకూడదు. ఇవి చెమట పట్టినట్లుగా, జిడ్డుగా కనిపించేలా చేస్తాయి. కంటి కింద, పెదాల చివర్లలో ఇచ్చే షీర్ షేడ్స్ మాత్రం వేసవి ప్రత్యేకం. ఇవి తాజా లుక్‌నిస్తాయి. హెవీ క్రీమ్స్, పౌడర్స్ వంటివి త్వరగా కరిగిపోయి మేకప్ చెదిరినట్లు చేస్తాయి. అలాగే చర్మరంధ్రాల్లోకి ఇవన్నీ చేరి మూసుకు పోయే ప్రమాదం ఉంది. దీంతో మొటిమలు, మచ్చలు, అలర్జీలు వస్తాయి. కాబట్టి తక్కువ మేకప్ మంచిది.

**కనురెప్పలను :** నలుపు కన్నా, నియాన్ వర్ణం ఐలైనర్‌తో ముఖాన్ని మరింత ఆకర్షణీయంగా చేయొచ్చు. సమ్మర్ మేకప్‌లుక్‌కు ఈ వర్ణభరితమైన గ్రాఫిక్ ఐ అదనపు అందాన్ని ఇస్తుంది. పుదీనా ఆకుపచ్చ, నీలి ఆకాశ వర్ణం నియాన్ ఐలైనర్ ముఖారవిందాన్ని తక్కువ మేకప్‌తోనే ఎక్కువ ఎలివేట్ చేయడమే కాదు. కనురెప్పల సోయగాన్ని మరింత అందంగా చేస్తుంది. మేకప్ పూర్తయ్యాక మ్యాట్ సెట్టింగ్ మిస్ట్ స్ప్రే మరవద్దు. ఇది ఏడెనిమిది గంటల పాటు మేకప్‌ను తాజాగా ఉంచి, ముఖం మెరిసేలా కనికట్టు చేస్తుంది. ❑

# ర్యాప్ డ్రేప్ డ్రెస్సులు

ర్యాప్.. డ్రేప్.. టాప్ టు బాటమ్ ఒకే రంగుతో ఆకట్టుకోవడం ఈ డ్రెస్ ప్రత్యేకత ఇండియన్ శారీ లుక్‌ను తలపిస్తూనే వెస్ట్రన్ గౌన్‌లా అనిపించే స్టైలిస్‌డ్రెస్. వేడుకలలో వెరైటీ మార్కులు కొట్టేస్తుంది. క్యాజువల్ వేర్‌గా కంఫర్ట్‌ని సొంతం చేస్తుంది. సింగిల్‌పీస్ అయినప్పటికీ ఇంద్రధనస్సును మరిపిచే హంగులు ఉన్న డ్రెస్‌గా నవతరం మనసులను దోచేస్తుంది ఈ ర్యాప్ డ్రేప్‌డ్రెస్.









**చెలి చిట్కా**
గ్రే వీల తయారీకి ఇంట్లో ఉల్లి పాయలు లేకపోతే క్యాబేజీ తురుమును ప్రత్యామ్నాయంగా వాడి చూడండి. కూరలు అదే రుచితో నోరూరించడం ఖాయం.

**ఆరోగ్య భాగ్యం**

# ల్యూకేమియా



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

పిల్లల్లో 25-30% కేన్సర్‌లు వస్తుంటాయి. అందులో సాధారణంగా కన్పించే కేన్సర్ ల్యూకేమియా. దీన్నే బ్లడ్ కేన్సర్, తెల్ల రక్త కణాల కేన్సర్ అని అంటారు. యు.ఎస్‌లో ప్రతి సంవత్సరం 3,000 మంది పిల్లలు ల్యూకేమియాతో బాధపడుతున్నారు. ఇది 2-6 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా మగపిల్లల్లో ఎక్కువనే చెప్పాలి. ఎముకల లోపలి గుజ్జులో రక్తం తయారవుతుంది. కొన్ని సార్లు రక్తంలోని తెల్లరక్త కణాలు అసహజంగా, పూర్తిగా డెవలప్ కాకుండా పెరిగిపోతూ ఇన్ఫెక్షన్స్, వ్యాధులు రాకుండా ఎదుర్కొనే తెల్ల, ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి.

**1. రకాలు:** వ్యాధి తీవ్రతను బట్టి ల్యూకేమియా 2 రకాలు.
**ఆక్యూట్ ల్యూకేమియా :** హఠాత్తుగా కన్పించి రోజులు, వారాల్లో త్వరగా పెరిగిపోతుంది. ఇది మళ్ళీ 3 రకాలుగా ఉంటుంది.
ఎ. అక్యూటర్ లింఫొసైటిక్ /లింఫాయిడ్, ల్యూకేమియా: ఇది 75%-80% మందిలో అంటే ప్రతి నల్లురిలో ముగ్గురికి కన్పిస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది తెల్ల జాతి పిల్లలో 2-8 సంవత్సరాల మధ్య పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. మాటికి 30-40 కేసులు ఇవే.
**అక్యూట్ మయోలోసైటిక్/ మయ లాయిడ్ ల్యూకేమియా :** ఇది 20% మందిలో కన్పిస్తుంది. నూటికి 8 కేసులు ఇవే. ఇది రక్తలోని బ్లాస్ట్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది 2 సంవత్సరాలు, యుక్త వయస్సు పిల్లల్లో ఎక్కువ.
సి. అక్యూట్ లింఫోమయోలో **బ్లాస్టిక్ ల్యూకేమియా:** ఇది మిక్స్‌డ్ టైప్ ఇది అరుదుగా కొంతమంది పిల్లల్లో కన్పిస్తుంది.



2.క్రానిక్ ల్యూకేమియా : మెల్ల మెల్లగా వ్యాధి నెలలు, కొన్ని సంవత్సరాల్లో మాదిరిపోయి, మొదట్లో ఏ లక్షణాలు కన్పించనట్లే వున్నా, చివరికి ఎక్యూట్ ల్యూకేమియాగా మారి కొన్ని నెలల్లోనే మరణించడం జరుగుతుంది.
**ఇది మళ్లీ 3 రకాలుగా ఉంటుంది.**
ఎ. క్రానిక్ మయలోజెనస్ : ల్యూకేమియా : ఇది 2% మందిలో, యుక్తవయస్కు పిల్లల్లో కన్పిస్తుంది. వీరిలో పూర్తిగా డెవలప్‌కాని తెల్లరక్త కణాలుంటాయి.
బి. క్రానిక్ లింఫోసైటిక్ ల్యూకేమియా: ఇది టీనేజర్స్‌లో కన్పిస్తుంది.
సి. జువైనల్ మయలోమోనోసైటిక్ ల్యూకేమియా : ఇది 1% చంటి పిల్లలు, 4 సంవత్సరాలలపు పిల్లల్లో పెద్దవారిలో కన్పిస్తుంది.

**కారణాలు :** సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెఓన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయనాలు, డ్రగ్స్, క్లైయిన్ ఫెల్టర్ సింద్రోమ్, న్యూరోఫైబ్రోమాటోసిస్, బ్లూమ్ సింద్రోమ్ డౌన్స్, సింద్రోమ్ వంటి జన్యు పరమైన వ్యాధులున్న పిల్లలు, వారసత్వం, మంగోల్ జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు. ❑

# యాగం.. హోమం.. యజ్ఞం


ఓం మూడు ఒకే రకమైన ప్రక్రియకు సంబంధించినవే. అయితే వీటిని అనుసరించి చేసే విధానాలు వేరు. ఇందులో ముందుగా హోమంను తీసుకుంటే గృహాలలోనూ, కొన్ని అధ్యాత్మిక ప్రదేశాలలోనూ నూతన దంపతులు, పెద్ద వారు చెస్తారు తరచుగా భార్య, భర్త ఇద్దరూ శుచిగా, పట్టు వస్త్రాలు ధరించి కూర్చొని బ్రాహ్మణుడు చెప్పినట్లు చేస్తారు. నిత్యం చేసేటువంటిదే హోమం. హోమానికి ఏవైనా అహుతి చేయడం చేస్తువుంటారు. ఇక యజ్ఞం ఇవి పలు రకాలుగా ఉంటాయి. పారాయణ యజ్ఞం, జ్ఞాన యజ్ఞం, తపోయజ్ఞం. మొదలగునవి. వాస్తవంగా చెప్పాలంటే విష్ణుమూర్తి అనే వాడే యజ్ఞం. అలా అయనకు సంబంధించినవన్నీ యజ్ఞాలే. ఇక యాగం అనేది కొన్ని ప్రత్యేకమైన పేర్లతో ఉండేవి వీటికి ప్రత్యేకమైన పేర్లు ఉంటాయి. అలాగే కొన్ని విధి విధానాలు ఉంటాయి. ఉదాహారణకు సోమయాగం. ఇలా ఉంటాయి. ఇవన్నీ లోక కళ్యాణానికి సంబంధించినవే. దుష్ఫలితాలు ఇచ్చేవి యాగాలు కాదు. హూమలు కాదు, యజ్ఞలు కాదు. కొందరు మాంత్రికులు చేసేవి వీటి కిందకు రావు. వారు చెడుకు సంబంధించి, ఒకే ప్రయోజనం ఆశించి ఇటువంటివి చేస్తువుంటారు. వీరి జోలికి పోకపోవడమే ఉత్తమం. ఏవైనా మంచిని ప్రొది చేస్తూ ఉత్తమ ఫలితాలు ఇచ్చేవి ఈ మూడు. ఎవరు ఏమి చేసినా (తాంత్రికులు కాదు) నీతిగానే వీటిని చేయాలి. ఈ మూడింటిలో ఏ ప్రక్రియకు ఎంచుకున్న అవి మంచి ఫలితాలు ఇస్తాయని హిదువులు విశ్వాసం, నమ్మకం.



- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# ప్రశాంతతకు ఆహారమూ పరిష్కారమే..



ఇంటి పని, ఆఫీసు పని ఒత్తిడికి సెలవులతో పిల్లల అల్లరి కూడా తోడైంది. అధిక ఒత్తిడికి లోనై ఇబ్బంది పడకుండా ఉండేందుకు చాలా ప్రయత్నాలే చేస్తాం. యోగా, వ్యాయామంతో పాటు కొన్ని రకాల ఆహార పదార్థాలు కూడా మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. అవేంటో చదివేయండి మరి.

**అరటిపండు ..** దీంట్లో ఉండే విటమిన్ బి6 మనసును ప్రశాంతంగా ఉంచేందుకు డొపమైన్, సెరటోనిన్‌ని విడుదల చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉన్నా చిరాకు కలుగుతుందని ఒక కారణమని అధ్యయనాలు చబుతున్నాయి. అరటి పండులో ఉండే చక్కెర స్థాయిలు రక్తంలో ఉండాల్సిన చక్కెర స్థాయుల్ని సమన్వయం చేస్తాయి. జీర్ణవ్యవస్థలో కూడా గట్ బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. ఇది మూడ్ డిజార్డర్స్‌ని అదుపులో ఉంచుతుంది.

**గుడ్లు..** భావోద్వేగాల్ని బ్యాలెన్స్ చేసేందుకు గుడ్డు చక్కటి ఆయుధంలా పనిచేస్తుంది. దీంట్లో అధికంగా ఉండే ప్రొటీన్లు, విటమిన్ ఎ,డి, బి12లు నరాల వ్యవస్థ పనీతీరును ఆధీనంలో ఉంచుతాయి. తక్షణ శక్తినందిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు రోజంతా ఉంచుతాయి.

**చియా సీడ్స్...** ఇవి సబ్జా గింజలు ఒకేలా ఉండటం వల్ల చియా సీడ్స్ అంటే సబ్జా అని చాలా మంది అపోహపడుతుంటారు. కానీ చియా గింజలు వేరు. వీటిలో ఒమెగా 3 యాసిడ్స్, ప్రొటీన్లు, ఫైబర్, క్యాల్షియం ఉంటాయి. ఉత్సాహాన్నిచ్చి, ఒత్తిడి తగ్గించేందుకు, భావోద్వేగాలను అదుపులో ఉంచేందుకు, ఇందులో మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ❑

# భుజాల బరువును తగ్గిద్దాం ..

మన ఏ పని చేయాలన్నా భుజాలు బలంగా ఉండాలి. బలహీనంగా ఉంటే వంటగదిలో చిన్న చిన్న బరువులు ఎత్తేందుకు కూడా సహకరించవు. ఆహారపు అలవాట్లలో తేగా వచ్చినా భుజాల కండరాల్లో కొవ్వు పేరుకుంటుంది. కాబట్టి ప్రతి రోజూ వాటికి తగిన వ్యాయామం ఇవ్వాలి. అదెలాగో చదివేయండి మరి..

- రోజూ బరువులెత్తే వ్యాయామం చేయటం ల్ల కండరాలు దృఢంగా మారుతాయి. నిటారుగా నిలబడి రెండు చేతుల్లో డంబుల్స్ పట్టుకొని దీర్ఘంగా శ్వాస తీసుకుంటూ, వదులుతూ వాటిని పైకి ఎత్తుతూ దించాలి. ఒక చేతి తర్వాత ఇంకో చేత్తో ఇలాగే చేయాలి. మొదట్లో తేలికపాటి బరువుల్ని మాత్రమే ఎంచుకోవాలి.
- ఆర్మ్స్ సర్కిల్ రోజూ చేసే వ్యాయామంలో భాగం చేసుకోవాలి. చేతులను ముందు చాచి తర్వాత భుజానికి సమాంతరంగా తీసుకురావాలి. వాటికి అలాగే పైకి తీసుకెళ్లాలి. నెమ్మదిగా కిందకి దించాలి. ఇలా రోజూ పది సార్లు చేయాలి. అలవాటయ్యాక ఎక్కువ సార్లు చేసుకోవచ్చు కూడా. వీటి ద్వారా చేతులు కింద, భుజాల దగ్గరన్న కొవ్వు కరిగి చేతికండరాలు బలంగా మారతాయి.
- భుజాల బలానికి పుషప్‌లు చక్కటి వ్యాయామ మార్గం ఇవి కేవలం భుజాల దగ్గరే కాకుండా శరీరంలో అదనంగా పేరుకున్న కొవ్వు మొత్తాన్ని కరిగిస్తాయి. ముందుగా నేలపై అరచేతులను అనించి బోర్లా పడుకోవాలి. నిదానంగా బరువు మొత్తాన్ని చేతులపై కాళ్ల మునివేళ్లపై వేస్తూ వీలైనంత పైకి లేవాలి. ఇలా సాధ్యమైనన్ని సార్లు చేస్తూ రోజూ కొన్నింటిని పెంచుకుంటూ పోతే శరీరం బలంగా తయారవుతుంది. మెదడుకీ, శరీరానికి మధ్య సమన్వయం కూడా కుదురుతుంది. ❑



# ఆముగ్గురికీ ముంబయి ఇండియన్స్ గుడ్‌బై?



**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో టైటిల్ గెలవలేకపోయిన మాజీ ఛాంపియన్‌ముంబయి ఇండియనన్స ఇక రానున్న సీజన్‌పై ఫోకస్ పెట్టింది. ఐపిఎల్ 2024 సీజన్‌కోసం ఇప్పటినుంచే తమ ప్రణాళికలను సిద్ధంచేసుకుంటోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది డిసెంబరులోజరిగే ఐపిఎల్ మినీ వేలం కోసం వ్యూహరచన చేస్తోంది. అవసరమైన ఆటగాళ్లతోపాటు పనికిరాని ఆటగాళ్ల జాబితాలను కూడా సిద్ధంచేస్తోంది. స్టార్‌పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీ, జోఫ్రా ఆర్చర్ పేలవమైన ఆటతీరుతో జట్టు కొంప మునిగింది. ఈక్రమంలోనే టీమ్‌కు పనికిరాని ఆటగాళ్లను సిద్ధం చేసుకుంది. ఈ జాబితాలో ఓముగ్గురు భారత ఆటగాళ్లకు ముంబై ఉద్వాసన పలికే అవకాశం ఉంది. పియూష్‌చావ్లా మంచి ప్రతిభ చూపించినా ఫిట్‌నెస్‌పైముంబయి ఇండియన్స్ ఫోకస్‌పెట్టింది. 36 ఏళ్ల పియూస్ వచ్చే ఏడాదివరకూ ఫిట్‌నెస్ కాపాడుకుంటాడా అన్నది తెలియాల్సి ఉంది. ఇక హ్రుతిక్‌షోకీన్ దారుణంగా విఫలం అయ్యాడు. 8 మ్యాచ్‌ల్లో మూడు వికెట్లుమాత్రమే తీసాడు. బ్యాటింగ్‌లోమూడు ఇన్నింగ్స్‌లో 23 పరుగులేచేసాడు. అందువల్ల ఆతడికి ఉద్వాసన తప్పదు.

అర్షద్‌ఖాన్ పరంగాచూస్తే ఆరుమ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు మాత్రమే తీసాడు. ఓవర్‌కు 13.41 పరుగులచొప్పున అందుకన్నాడు. మరోవైపు ఆకాశ్‌మధ్వాల్ అద్భుతప్రదర్శన చూపించడంబుమ్రాతో పాటు జోఫ్రా ఆర్చర్‌లు అందుబాటులో ఉంటుండటంతో అర్షద్ ఖాన్ వదులుకోవచ్చు. అయితే ఐపిఎల్ 2024 వేలానికిముందు దేశవాళీ క్రికెట్‌లో వీరి ఆటతీరు ఆధారంగా మాత్రమే ముంబయి ఇండియన్స్ తుదినిర్ణయం ఉంటుందని అంచనా.

## లియాన్‌కు సవాల్ విసిరి
# బుక్ అయిన బ్రూక్



**ఎడ్జ్‌బాస్టన్:** ఇంగ్లండ్‌లోజరుగుతున్న యాషెస్‌సిరీస్‌లో టాస్ గెలిచిన బెన్‌స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకోగా మొదటి బాల్‌కే బౌండరీ కొట్టిన క్రాలీ బేస్‌బాల్ ఆట ప్రారంభించాడు. 36 ఓవర్లుముగిసేసమయానికి మూడు వికెట్లనష్టానికి 174 పరుగులతో పటిష్టంగా కనిపించిన ఇంగ్లీస్ జట్టు స్వల్ప వ్యవధిలోనే 32 పరుగులుచేసిన హ్యారీబ్రూక్, ఒకే ఒక్కపరుగుచేసిన బెన్‌స్టోక్స్‌ను పెవిలియన్‌కు పంపించింది ఆస్ట్రేలియా. యాషెస్ సిరీస్‌ప్రారంభానికి ముందు ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్‌కు వార్నింగ్ ఇచ్చిన హ్యారీబ్రూక్ ఆతడి బౌలింగ్‌లోనే ఎవరూ ఊహించని రీతిలో ఔట్ అయ్యాడు. లియాన్‌మంచి బంతులేస్తే వికెట్‌కాపాడుకుంటా. చెత్తబంతులేస్తే బౌండరీలు బాదేస్తానంటూ మ్యాచ్‌కుముందు చెప్పిన బ్రూక్ ఆసీస్ స్పిన్నర్ బౌలింగ్‌లో ఒక బౌండరీమాత్రమేచేసాడు. 37.2వ ఓవర్‌లో డిఫెన్స్ ఆడబోయి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లియాన్ వేసిన బంతి కాస్త ఎక్కువ ఎత్తులో వచ్చి బ్రూక్ తొడప్యాడ్‌కు తగిలి అమాంతం గాల్లోకి లేచింది. బంతి ఎక్కడుందోనని వికెట్‌కీపర్, షార్ట్‌లెగ్‌లో ఉన్న పీల్డర్ వెతుక్కున్నారు. కానీ బ్యాట్స్‌మెన్‌పైనే ఎత్తులో లేచిన బంతి సరిగ్గా బ్యాటర్‌కు వికెట్లకు మధ్యలోపడి స్టంప్స్‌నుతాకింది. బెయిల్స్ కిందపడటంతో బ్రూక్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఊహించనిరీతిలో వికెట్ దక్కడంతో ఆసీస్ ఆటగాళ్లు సంబరాలుచేసు కున్నారు. ఎన్నో రకాలుగా ఔట్‌కావడంచూసాను కానీ ఇలా ఔట్ కావడంమాత్రం చూడలేదని వ్యాఖ్యాత రికీపాంటింగ్ పేర్కొన్నాడు. ఈమ్యాచ్‌లో 22 పరుగులవద్ద ఇంగ్లండ్‌ఓపెనర్ బెన్‌డకెట్ 12 పరుగులవద్ద ఔట్ కాగా మరో ఓపెనర్ జాక్‌క్రాలీ 61 పరుగులవద్ద ఔట్ అయ్యాడు.

## రాంచీలో ఫ్రెండ్స్‌తో ధోనీ ఎంజాయ్!




**చెన్నై:** టీమిండియా లెజెండరీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీకి ఉన్న ఫ్యాన్‌ఫాలోయింగ్ మామూలుగా ఉండదు. సిఎస్కె ఆడిన ప్రనతిమ్యాచ్‌కు ఎంతమంది హాజరయ్యారో చూస్తేనే ధోనీ ఫాలోయింగ్ అర్థం అవుతుంది. ఐపిఎల్‌ట్రోఫీ సాధించిన ఈ కెప్టెన్ ఇటీవలే మోకాలికి సర్జరీచేయించుకని ఇంటికి చేరాడు. భారతజట్టుకూడా డబ్ల్యుటిసిలో ఓటమితో కొంత గ్యాప్ లభించి అందరూ విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఈ సమయంలో ధోనీకి సంబంధించిన పాత విడియో ఒకటి నెట్‌లో వైరల్ అవుతోంది. ధోనీ తన బైక్‌పై చెన్నైలో షికారుచేస్తూ కనిపించాడు. ఆతని వెనుక అప్పటి యంగ్‌పేసర్ శ్రీశాంత్ కూర్చున్నాడు. ఇదిషేర్‌చేస్తున్న ఫ్యాన్స్ అప్పటి జ్ఞాపకాలు నెట్‌లో వైరల్‌చేసారు. ధోనీకి బైక్స్ అంటే ఎంతో పిచ్చి. రాంచీలో ధోనీ ఇంగ్లో ఎన్నోరకాల బైక్స్ ఉంటాయి. వీలుచిక్కి నపుడల్లా బైక్స్‌పై షికార్లకువెళ్లడం ధోనీకి అలవాటు. అదే ఇంకా యంగ్‌లో ఉన్నప్పుడైతే మంచి జోష్ మరో రేంజ్‌లో ఉండేది. కాగా ప్రస్తుతం రాంచీలో టైమ్ ఎంజాయ్‌చేస్తున్న ధోనీ తన ఫ్రెండ్స్‌తో సేద తీరుతు న్నాడు. ఫ్రెండ్స్‌తో ధోనీ కొత్తలుక్‌లో కనిపిస్తున్న ఫోటోలు కూడా నెట్టింట తెగవైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది ఐపిఎల్‌ట్రోఫీ గెలిచిన ధోనీ ఫ్యాన్స్‌కోసం వచ్చే ఏడాదికూడా ఐపిఎల్ ఆడతానని చెప్పాడు.

## ఒకే ఓవర్‌లో ఆరువికెట్లు డౌన్!
### 12 యేళ్లకుర్రాడి అరుదైన రికార్డు

**లండన్:** క్రికెట్‌లో ఒక బౌలర్ ఒక హ్యాట్రిక్‌సాధించడంఅత్యంత అరుదుగాచూస్తుంటాం. అటువంటిది ఇంగ్లండ్‌కు చెందిన ఒక జూనియర్‌క్రికెటర్ ఒకే ఓవర్‌లో డబుల్ హ్యాట్రిక్‌సాధించి చరిత్రసృష్టించాడు. ఒలివర్ వైట్‌హౌస్ అనే 12 ఏళ్లకుర్రాడు ఒకే ఓవర్‌లో ఆరువికెట్లు తీసి సంచలనం నమోదు చేసాడు. ఒక క్రికెట్ టోర్నీలో బ్రోమ్స్ గ్రోవ్‌క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వైట్ హౌజ్ కుక్ హిల్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈరికార్డుసాధించాడు. ఈమ్యాచ్‌లో వైట్‌హౌస్ ఒకే ఓవర్‌లో ఆరువికెట్లు తీయడంతోపాటు రెండు ఓవర్లలో మొత్తం ఎనిమిది వికెట్లు తీసి ఒక్కపరుగు కూడా ఇవ్వలేదు. ప్రపంచ క్రికెట్‌చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. ఈ సమాచారాన్ని బ్రోమ్స్‌గ్రోవ్‌క్రికెట్ క్లబ్ తన ట్విట్టర్‌లో షేర్‌చేసింది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. కాగా వైట్‌హౌస్ అమ్మమ్మ యాన్‌జోన్స్ 1969లో వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్ అని క్రికెట్‌క్లబ్ వెల్లడించింది.





## స్థానిక లీగ్‌లో చెలరేగుతున్న రుతురాజ్

**ముంబయి:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఓటమి పాలయిన తర్వాత టీమిండియాకు నెలరోజులు విశ్రాంతి దొరడంతో ఆటకు దూరం కాకూడదని సీనియర్లు జూనియర్లు అందరూ కూడా స్థానిక లీగ్‌ల్లో ఆడుతున్నారు. తమిళనాడు ప్రీమియర్‌లీగ్‌లో రవిచంద్రన్ అశ్విన్ మంచి ఫామ్‌లో ఆడుతున్నాడు. ఇదే తీరులో రుతురాజ్‌గైక్వాడ్‌కూడా మహారాష్ట్ర ప్రీమియర్‌లీగ్‌ల్లో సత్తా చాటుతున్నాడు. ఇటీవలే ఇంటివాడైన ఆతడు ఈలీగ్‌లో పుణేరి బప్పా టీమ్‌కు ఆడుతున్నాడు. కొల్హాపూర్ టస్కర్స్‌తో జరిగిన ఈమ్యాచ్‌లో పుణేరి టీమ్‌ముందు 145 పరుగుల టార్గెట్ నిలిచింది. చోపెనర్‌గా బరిలో దిగిన రుతురాజ్ ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. ఐదు సిక్సర్లు, ఐదుఫోర్లతోరాణించిన ఆతడు 27 బంతుల్లోనే 64 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆతడు చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో పుణేరి సులువుగా విక్టరీసాధించింది. 29 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్లతో విజయం సాధించింది. రుతురాజ్ సూపర్‌ఫామ్‌లో ఉండటంతో కొన్నిరోజుల్లో మొదలయ్యే వెస్టిండీస్‌టూర్‌లో ఆతడిని కూడా ఎంపిక చేయాలని కొందరు మాజీలు డిమాండ్‌చేస్తున్నారు. అయితే ఇంకా ఆ సిరీస్‌కు సంబంధించి టీమ్ ఎంపిక పరంగా బిసిసిఐ సెలక్టర్లు ఒక నిర్ణయానికి రాలేదు. జట్టులో రోహిత్‌కు రెస్ట్ ఇస్తే ఓపెనర్‌ప్లేస్ ఖాళీ అవుతుంది. ఇందుకోసం రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్‌లు పోటీలో ఉంటారు. ఒకస్థానంలో శుభ్‌మన్‌గిల్ పేరు ఖరారవుతుందని, రెండోప్లేస్‌కోసమే ఇద్దరిలో పోటీ ఉంటుందని చెపుతున్నారు.

## బ్యాటర్ అయితే బాగుండేది!
### డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఛాన్స్‌రాకపోవడంపై అశ్విన్



**ముంబయి:** డబ్ల్యు టిసి ఫైనల్‌లో సీనియర్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌ను ఆడించకపోవడంపై పలువురు మాజీలు టీమ్ హెడ్‌కోచ్‌తోపాటు టీమ్ కెప్టెన్‌ను కూడా దుమ్మెత్తిపోసిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఆడిన జట్టులో అశ్విన్‌కు ఛాన్స్‌రాలేదు. దీనితో అశ్విన్ నిరాశకు లోనయ్యాడు. తాను బౌలర్ కాకుండా బ్యాటర్ అయితే బాగుండేదని ఆవేదన వ్యక్తంచేసాడు. అలాగే క్రికెట్‌లో వచ్చిన మార్పులపైనా అశ్విన్ నిష్కర్షగా చెప్పాడు. ఒకప్పుడు జట్టులో అంతా స్నేహితుల్లా మెలిగేవారని, ఇపుడు టైమ్ మారిందని, జట్టులో కొలీగ్స్ మాత్రమే ఉన్నారంటూ ఆటగాళ్ల తీరులో వచ్చిన మార్పును వెల్లడించాడు. ఇదో పెద్ద అంశం గతంలో క్రికెట్ ఆడే రోజుల్లో జట్టులోని ఆటగాళ్లంతా స్నేహితుల్లా ఉండేవారు. ఇపుడైతే కొలీగ్స్ మాత్రమే. ఇపుడు అందరిధ్యాస ముందుకెళ్లడంమీదే ఉంది. పక్కనున్నవారిగురించి ఎవరూ పట్టించుకోరు. ఏంటి సంగతులు, ఏంచేస్తున్నారని అడిగే తీరిక కూడా ఎవరికీ లేదని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఫైనల్‌లో అశ్విన్‌ను ఆడించకపోవడంపై సచిన్ టెండూల్కర్; సునీల్ గవాస్కర్ తదితర మాజీ క్రికెటర్లు ఘాటుగా స్పందించారు. వరల్డ్‌నంబర్‌వన్ బౌలర్ అయిన అశ్విన్‌ను కీలకమ్యాచ్‌లో ఆడించకపోవడానికి కారణం ఏమిటో అంతుబట్టడంలేదని రోహిత్‌నిర్ణయంపై సచిన్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసాడు.

# 80% భారత్, చైనాకే రష్యా ఆయిల్!

**న్యూఢిల్లీ, జూన్ 16:** రష్యా నుంచి చౌకగా లభిస్తున్న క్రూడాయిల్ కొనుగోలు విషయంలో భారత్, చైనా పోటీపడుతున్నాయి. అత్యధికంగా ముడి చమురును దిగుమతి చేసుకునే ఈ రెండు దేశాలు, రోజురోజుకూ రష్యా నుంచి చమురుదిగుమతుల్ని పెంచుకుంటున్నాయి. మే నెలలో ఇది మరింత పెరిగిందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ తాజాగా వెల్లడించింది. మాస్కో ఎగుమతి చేస్తున్న ముడిచమురులో 80శాతం ఈ రెండు దేశాలే దిగుమతి చేసుకుంటున్నాయని తెలిపింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు రష్యా చమురుఎగుమతులు ప్రధానంగా యూరోపియన్ దేశాలకే ఉండేది. ఆసియా దేశాలకు కేవలం 34శాతం మాత్రమే ఎగుమతి అయ్యేది. ఉక్రెయిన్‌పైయుద్ధం ప్రకటించడం, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో ఇప్పుడు రష్యా చమురు ఎగుమతుల్లో సుమారు 90 శాతం ఆసియా



దేశాలకే ఎగుమతి అవుతోంది. ఆసియాలో మరికొన్ని దేశాలు కూడా ఈ చౌక చమురు కొనుగోలుకు మొగ్గు చూపుతున్నాయి. మే నెలలో రష్యా రోజుకు సగటున 3.87మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసింది. ఇందులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లను భారత్ దిగుమతిచేసుకుంది. అదే చైనా అయితే ఏకంగా 2.2మిలియన్ బ్యారెళ్లను దిగుమతి చేసుకుంది. మే నెలలో భారత్ చమురు అవసరాలను 45శాతం మేర రష్యానే తీర్చడం విశేషం. ఏప్రిల్ నెలతో పోలిస్తే చమురు దిగుమతి 14శాతం పెరిగింది.

## ఒరాకిల్‌లో మరోసారి ఉద్యోగాల కోత!

**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రపంచ వ్యాప్తంగా టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతోంది. సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఒరాకిల్ మరో విడత ఉద్యోగాల్లో కోత విధించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీని ప్రకారం ఈ సారి ఆ సంస్థ హెల్త్ విభాగంలో లేఆఫ్‌లు ఉండనున్నాయి. ఇప్పటికే కొన్ని జాబ్ ఆఫర్లను కూడా వెనక్కి తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఓపెనింగ్ పొజిషన్లను తగ్గించుకొంది. ఇటీవలే ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్స్ సంస్థ సెర్నర్‌ను ఒరాకిల్ 28.3 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసింది. అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ వెటరన్స్ అఫైర్స్ ఆఫీస్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్‌లో పేషెంట్ల సమాచారం నిర్వహణ కాంట్రాక్టును సెర్నర్ పొందింది. కానీ సెర్నర్ సాఫ్ట్‌వేర్‌లో పలు సమస్యలు తలెత్తడంతో ఈ ఆఫీస్ భాగస్వామ్యాన్ని నిలిపివేసింది. దీంతో ఒరాకిల్ ఆరోగ్య విభాగంలోని సెర్నర్‌లో లేఆఫ్‌లు అమలు చేయవచ్చని తెలుస్తోంది. దీంతో సదరు లేఆఫ్ జాబితాలోని ఉద్యోగులకు, మిగిలిన సర్వీసుకు సంబంధించి యేడాది నాలుగు వారాల వేతనానికి మరో వారం అదనంగా చెల్లించడంతోపాటు, సెలవులకు సొమ్ము ఇవ్వనున్నారు. అమెరికా, ఐరోపాలోని కార్యాలయాల్లో ఈ కోతలు ఉండొచ్చని తెలుస్తోంది. భారత్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం వెల్లడికాలేదు. సెర్నర్ మాజీ ఉద్యోగులు లింక్డిన్‌లో పోస్టులు చేసి సహచరులకు మద్దతు తెలిపారు.




## ఈవీల తయారీలోకి ఫాక్స్‌కాన్!

**తైవాన్, జూన్ 16:** దేశంలో ఐఫోన్లను తయారు చేసే కంపెనీగా సుపరిచితమైన తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ సంస్థ విద్యుత్ వాహనాల తయారీలోకి ప్రవేశించబోతోంది. ఇందు కోసం దేశంలో ఈ యేడాదే ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఇందుకోసం నాలుగు రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్లాంట్ ఏర్పాటు కోసం ఫాక్స్‌కాన్ చర్చలు జరుపుతున్న రాష్ట్రాల్లో ఎపి, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలో ప్లాంట్ నెలకొల్పేందుకు అవకాశం ఉన్నా, కొన్ని సవాళ్ల కారణంగా తమిళనాడువైపు మొగ్గు చూపే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే తమిళనాడులో ఆ కంపెనీ ఐఫోన్ తయారీ హబ్‌ను ఏర్పాటు చేసింది. మరోవైపు ప్రోత్సాహకాలు, సంప్రదింపుల విషయంలో యాక్టివ్‌గా ఉంటున్న తెలంగాణను కూడా పరిశీలించే అవకాశం లేకపోలేదని తెలిపాయి.





అయితే ఫాక్స్‌కాన్ ఏర్పాటు చేయబోయే తయారీ ప్లాంట్‌లో జాయింట్ వెంచర్ ద్వారా సింగిల్ బ్రాండ్ వాహనాలను తయారుచేస్తారా? లేదంటే కాంట్రాక్ట్ పద్ధతితో వివిధ బ్రాండ్ల వాహనాలను తయారు చేస్తారా? అనే దానిపై స్పష్టత రాలేదు. దీనిపై ఫాక్స్‌కాన్ ఇండియా ప్రతినిధులు త్వరలోనే తైవాన్‌లో పర్యటించనున్నారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరపనున్నారు.

# వాణిజ్యం

## టిసిఎస్‌కు కోట్ల కాంట్రాక్ట్ రద్దు..


**ముంబై, జూన్ 16:** దేశంలోని అతిపెద్ద టెక్ సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వ్యాపార పరంగా పెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కొంది. బిలియన్ డాలర్ల డీల్ చేజారిపోయింది. కంపెనీ 2017లో ట్రాన్సామెరికా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీతో 10 యేళ్ల కాలానికి సేవలు అందించేందుకు డీల్ కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు. అయితే ప్రస్తుత స్థూల ఆర్థిక వాతావరణం కారణంగా గడువు పూర్తయ్యేలోపు దీనిని ముగించుకున్నట్లు వెల్లడించింది. ట్రాన్సామెరికా లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు ఇతర ఉత్పత్తులను విక్రయిస్తుంది. ఈ క్రమంలో సేవలను ముగించాలని రెండు సంస్థలు పరస్పరం అంగీకరించాయని ప్రకటనలో టిసిఎస్ తెలిపింది. టెక్ దిగ్గజం వెల్లడించిన వివరాల ప్రకారం టిసిఎస్, ట్రాన్సామెరికా మధ్య ఒప్పందం జనవరి 2018లో సంతకం చేయబడింది. ఈ ఒప్పందం వల్ల టిసిఎస్ యేడాదికి కనీసం 200 మిలియన్ డాలర్లను కనీస ఆదాయంగా పొందేది. దీని కింద టిసిఎస్ 10 మిలియన్లకుపైగా పాలసీల సేవలను ఒకే ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ ప్లాట్‌ఫారమ్‌గా సులభతరం చేసేందుకు పనిచేసింది. ఇంతపెద్ద ఆదాయవనరుగా ఉన్న డీల్ అకస్మాత్తుగా




ఎన్ఎస్ఇలో ఈ స్టాక్ 1.19శాతం క్షీణించి రూ.3,177.95 వద్ద ట్రేడవుతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి టిసిఎస్ ఏకీకృత నికర లాభం 14.8శాతం పెరిగింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.11.392 కోట్లుగా నమోదైంది. కార్యకలాపాల ద్వారా ఏకీకృత ఆదాయం రూ.50,591 కోట్ల నుంచి 16.9 శాతం పెరిగి రూ.59,162 కోట్లకు చేరింది. స్థిరమైన కరెన్సీ పరంగా ఆదాయం సంవత్సరానికి 10.7శాతం పెరిగింది. ఇదే సమయంలో నికర మార్జిన్ రేటు 19.3శాతంగా ఉంది.

## కల్యాణ్ జ్యుయెల్లర్స్ షేర్ల ర్యాలీ

**ముంబై, జూన్ 16:** కల్యాణ్ జ్యుయెల్లర్స్ ఇండియా షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్లలో 13శాతానికిపైగా లాభపడ్డాయి. ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో షేర్లు గరిష్టంగా రూ.129.65 రేటుకు చేరాయి. ప్రస్తుతం స్టాక్ యేడాది గరిష్టానికి చేరువలో ట్రేడింగ్ కొనసాగిస్తోంది. ఈ క్రమంలో 4.4 కోట్ల కంటే ఎక్కువ షేర్లు చేతులు మారాయి. ప్రీ ట్రేడింగ్ సెషన్లో శుక్రవారం బ్లాక్ డీల్ ద్వారా 64లక్షల షేర్లు చేతులు మారటంతో ఇన్వెస్టర్లు కంపెనీ షేర్లపై దృష్టిసారించారు. కంపెనీ మొత్తం షేర్లలో ఇవి 6.2శాతం వాటాకు సమానమైన షేర్లు. మొత్తం డీల్ విలువ రూ.725 కోట్లుగా తెలుస్తోంది. ఈ వార్త బయటకు రావడంతో కల్యాణ్ జ్యుయెల్లర్స్ షేర్లలో ర్యాలీ మొదలైంది. గత నెలలో జ్యుయెల్లర్స్ షేర్లు ఏకంగా 17శాతం మేర లాభపడ్డాయి. యేడాది కిందట కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్ చేసి ఇప్పటి వరకు కొనసాగించిన వారు దాదాపు 117 శాతం రాబడిని పొందారు. అంటే వారి డబ్బు డబుల్ అయ్యిందన్నమాట. కల్యాణ్‌జ్యుయెల్లరీ రిటైలర్‌లలో ఒకటి. దీనికి మధ్యప్రాచ్యంలో కూడా వ్యాపారం ఉంది. పసిడి ప్రియుల విభిన్న అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా గోల్డ్, డైమండ్ నగలతో పాటు విలువైన రాళ్లతో కూడిన సాంప్రదాయ, సమకాలీన ఆభరణాల శ్రేణిని అందిస్తోంది.




## ఐకియా లైటింగ్స్ ఐపిఒ జోష్

**ముంబై, జూన్ 16:** ఐకియా లైటింగ్ ఐపిఒ మార్కెట్లోకి అడుగుపెట్టింది. స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కోసం వచ్చిన కంపెనీ షేరు రూ.391 ధర వద్ద లిస్టింగ్ జరిగింది. ఈ క్రమంలో ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుపై రూ.106 కంటే ఎక్కువ లాభాన్ని పొందారు. ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో స్టాక్ గరిష్టంగా రూ.427.50గా ఉంది. ప్రీ లిస్టింగ్ సమయంలో షేరు రూ.395 రేటు వద్ద ట్రేడయింది. మార్కెట్లో ఐపిఒ ఇష్యూ ధర కంటే షేరు 38.60 శాతం లాభాలతో లిస్టింగ్ జరిగింది. దీంతో షేర్లను పొందిన రిటైల్ ఇన్వెస్టర్లు లిస్టింగ్ గెయిన్స్ కోసం షేర్లను విక్రయించారు. అయితే కంపెనీ ఐపిఒ కోసం ఒక్కో షేరు ధరను రూ.270-285గా నిర్ణయించింది. ఇన్వెస్టర్ల కోసం జూన్ 6న తెరవబడిన ఐపిఒ జూన్ 8న సబ్‌స్క్రిప్షన్ ముగించింది. మూడురోజుల గడువులో ఇన్వెస్టర్ల నుంచి విపరీతమైన స్పందన కనిపించింది. అపూర్వ స్పందన లభించిన ఐపిఒ 75 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ చివరి రోజున ఏకంగా 67.75 రెట్లు అత్యధిక బిడ్ అందుకుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.350 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో లాట్‌లో 52 షేర్లను ఐపిఒలో కంపెనీ విక్రయించింది. ఇందుకోసం ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.181.95 కోట్లను సమీకరించింది. శుక్రవారం స్టాక్ ధర 44శాతానికిపైగా పెరిగి 413 రూపాయల వద్ద ఎన్ఎస్ఇలో ట్రేడవుతోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచీ జోరును కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 467 పాయింట్లు పెరిగి 63,385 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 138 పాయింట్లు పెరిగి 18,826 పాయింట్ల వద్ద నిలిచింది. కన్స్యూమర్ గూడ్స్, బ్యాంకింగ్ షేర్ల కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్ 2.24శాతం, టైటాన్ కంపెనీ 1.87శాతం, ఐటిసి 1.34శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 1.33శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.33 శాతం చొప్పున లాభపడ్డాయి. విప్రో 2.15శాతం, టిసిఎస్ 1.25శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 0.32శాతం, టెక్ మహీంద్రా 0.24శాతం, అల్ట్రాటెక్ సిమెంట్స్ 0.13శాతం చొప్పున నష్టపోయాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.